# డోలో 650

డోసు పెరిగితే విపరీత పరిణామాలు



డోలో 650.. ఈ పేరు మన దేశంలో చాలా మందికి పరిచయం ఉన్నది. ముఖ్యంగా కోవిడ్ సమయంలో డోలో ట్యాబ్లెట్లను ప్రజలు భారీ ఎత్తున కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకునేవారు. చిన్నపాటి జ్వరం వచ్చినా కోవిడ్ వచ్చిందేమోనని అనుమానించి వెంటనే డోలో ట్యాబ్లెట్లను వాడేవారు. అలా డోలో ట్యాబ్లెట్ చాలా పాపులర్ అయింది. నోరు తిరగని వారు లేదా చదువు రాని వారు కూడా ఈ ట్యాబ్లెట్లను చాలా సులభంగా పలకగలుగుతారు. ఈ ట్యాబ్లెట్ పాపులర్ అవ్వడం వెనుక ఉన్న కారణాల్లో ఇది కూడా ఒకటి.

TV3 CHANNEL


వివరాలు 10లో..


WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

సోమవారం మే 19, 2025 | సంపుటి - 21 | సంచిక 242 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## లష్కరే టాప్ కమాండర్ పాక్‌లో హతం

ఇండియాలో పలు ఉగ్రదాడుల్లో అతని ప్రమేయం



**ఇస్లామాబాద్:** పాక్ కేంద్రస్థానంగా పనిచేసే లష్కరే తొయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన టాప్ కమాండర్ అబు సైపుల్లా ఆదివారం నాడు హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అతన్ని కాల్చి చంపినట్లు భద్రతా వర్గాలు తెలిపాయి.

2

## జేఎన్‌యూ, జామియా బాటలో ఐఐటీ బాంబే

టర్కీ యూనివర్సిటీతో ఒప్పందాలు నిలిపివేత



**ముంబై, (నినాదం):** దేశ రాజధాని ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ), జామియా మిలియా ఇస్లామియా బాట ను ఐఐటీ బాంబే అనుసరించింది. టర్కీ యూనివర్సిటీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను నిలిపివేసింది. శనివారం ఈ మేరకు ప్రకటించింది.

2

## తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు..!



**హైదరాబాద్, (నినాదం):** మందుబాబులకు రేవంత్ సర్కారు షాక్ ఇచ్చింది. ఇటీవల బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం తాజాగా మద్యం ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. విస్కీ, బ్రాందీ క్వార్టర్ పై రూ.10, ఆఫ్ బాటిల్ పై రూ.20, ఫుల్ బాటిల్ పై రూ.40 చొప్పున పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యులర్ జారీ చేసింది.

2

# అగ్నికి ఆహుతి

## మీర్‌చౌక్‌లోని గుల్జార్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం

## 17 మంది మృతి... 8 మంది చిన్నారులే



**మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సాయం**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ఉస్మానియా వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

2లో..

*చార్మినార్ సమీపంలోని మీర్‌చౌక్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 17కు పెరిగింది. ఆదివారం తెల్లవారుజామున మీర్‌చౌక్‌లోని గుల్జార్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో 17 మంది మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపు చేశారు. గాయపడినవారిని మలక్‌పేట యశోద, హైదర్‌గూడ అపోలో, డీఆర్‌డీఎల్ అపోలో, ఉస్మానియా, నాంపల్లి కేర్ హాస్పిటళ్లకు తరలించారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు మరణించగా, మిగిలినవారు దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు.*

*హైదరాబాద్, (నినాదం):*

**ముఖ్యమంత్రి ఆరా..**

గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతన్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే హాస్పిటల్స్‌కు తరలించి మెరుగైన వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనపై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆరా తీశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని సూచించారు.

### హైదరాబాద్ ఘోర ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి



హైదరాబాద్ పాతబస్తీ పరిధిలో చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీతీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

### 17 మంది మృత్యువాత పడడం విచారకరం:కేసీఆర్



పాతబస్తీ లోని చార్మినార్ సమీపంలోగల గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### అగ్నిమాపక సిబ్బందికి సరైన శిక్షణ అందించాలి: కిషన్‌రెడ్డి



గుల్జార్‌హౌస్ వద్ద ఘటనాస్థలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగిందని చెప్పారు. సహాయక చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. చిన్న ప్రమాదమే అయినా.. ప్రాణ నష్టం ఎక్కువగా ఉందన్నారు.



2

కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన

## అందాల భామలు

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, మహిళలు పిల్లలపై వేధింపుల నివారణ, డ్రగ్స్ కట్టడికి చేప ట్టిన చర్యలు, నేరాల నియంత్రణ, నేర నివారణలో ఉప యోగిస్తున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులు తదితర అంశా లపై తెలంగాణా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన చర్యలపట్ల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకై తెలంగాణా పోలీస్ చేపట్టిన చర్యలకు తమ సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ పోస్టర్లపై సంతకాలు చేసి పలు మెసేజ్ లను కూడా రాసారు. 107 దేశాల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు ఆదివారం బంజా రా హిల్స్ లోని తెలంగాణా ఇంటిగ్రేటెడ్ కమండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి, రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం

బార్లను నమ్ముకొని పాలన

## కొనసాగిస్తారా?

- మద్యం అమ్మకాలు పెంచి ఖజానా నింపుకుంటారా?
- ఇంకెన్ని సార్లు మద్యం ధరలు పెంచుతారు?
- సంక్షేమ పథకాలను అటకెక్కించిన ప్రభుత్వం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, (నినాదం):** బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా? మద్యం అమ్మకాలు పెంచి ఖజానా నింపుకుంటారా? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎక్సైజ్ ఆదాయంలో తెలంగాణ రైసింగ్.. ఇదేనా మీరు చెప్పిన ▸▸తరువాయి2లో

## శరవేగంగా టీడీపీ మహానాడు ఏర్పాట్లు

ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్షా సమావేశం



**హైదరాబాద్, (నినాదం):** కడప నగరంలోని పబ్బాపురం దగ్గర నిర్వహించనున్న తెలుగు దేశం పార్టీ మహానాడు ఏర్పాట్లపై మంత్రుల బృందం సమీక్షా సమావేశం నిర్వహించింది. మహానాడు నిర్వహణ కమిటీలతో మంత్రుల బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. సభా ప్రాంగణాన్ని ఎలా ఏర్పాటు చేయాలి...? వీఐపీల భద్రత,

## వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధం

ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ



**న్యూఢిల్లీ, (నినాదం):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అభివర్ణించారు. వక్ఫ్ ఆస్తులను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించారని విమర్శించారు. ఆదివారం ఆయన ఓ ఇంటర్వ్యూలో భాగంగా మాట్లా డారు. వక్ఫ్ విషయంలో సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వక్ఫ్ చట్టాన్ని ప్రశంసించే ▸▸తరువాయి2లో

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- అగ్నిమాపక శాఖతో సమీక్ష నిర్వహించాలి: హరీశ్‌రావు



**హైదరాబాద్, (నినాదం):** పాతబస్తీలోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటనలో 17 మంది మృతిచెందారు. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఈ విషాద ఘటన వివరాలు తెలిసి అత్యంత షాక్‌కు, బాధకు గురయ్యానని తెలిపారు. ఈ విషాద ఘటన చాలా హృదయవిదారకంగా ఉందని చెప్పారు.

2



టెన్త్ టాపర్లకు


## అరుదైన కానుక

ఫ్రీగా ఫ్లైట్‌లో ఎక్కించిన హెడ్ మాస్టర్!

**హైదరాబాద్, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి, ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒక వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చి ఇద్దరు ఎస్ఎస్‌సి టాపర్లను విశాఖపట్నం పర్యటనకు తీసుకెళ్లారు. బేగంపేట ఉన్నత పాఠశాలలో చదివిన పాగల రసిత, శ్రీమంతుల

2

## ఉపాధి సారు.. అతనే సర్కారు



- డమ్మీ పేర్లు వాడి సగం వేతనం స్వాహా
- బయోమెట్రిక్ దందాకోసం కూలీలపై ఆంక్షలు
- ప్రశ్నిస్తే తొలగింపులు, పనుల్లో వేదింపులు
- మహిళల్ని మూత్రవిసర్జనకూ పోనివ్వని వైనం

2

### సొంతభూముల్లో ఉపాధి హామీ పనులు

*అది రాష్ట్రంలో సియం తర్వాత సియం అనిపించుకునే ఓ ముఖ్య ప్రజాప్రతినిధి సొంత గ్రామం. అక్కడ పనిచేసే ఓ చిన్న ఉద్యోగి ప్రభుత్వ పథకాన్నే ఇంటిదుకాణంగా మార్చుకోగలడా, సొంత దందాకోసం సర్కారు సంకల్పాన్నే నీరుగార్చగలడా అంటే అక్కడి పరిస్థితులు అవుననే చెబుతున్నాయి. సదరు ఉద్యోగి లీలలు అంతాఇంతాకాదు. కూలీలను సొంతానికి వాడుకుంటూ, వినని వారిని తీవ్ర వేదింపులకు గురిచేస్తున్నాడు. పై మొత్తం తతంగంలోని పాత్రదారుడు ఓ ఫిల్డు అసిస్టెంటే అంటే నమ్మలేని నిజమే. సుమారు ఇరవైఏళ్లుగా ఇతను సాగిస్తున్న వేదింపుల పర్వంపై*

*నినాదం పరిశోదనాత్మక కథనం...*

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

మున్నేరు-పాలేరుకు లింక్ కెనాల్‌కు

## రూ.162.54 కోట్లు విడుదల

- వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు
- రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం,మే 18(నినాదం):** వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ▸▸తరువాయి 2లో



## అమరావతికి మరో మణిహారం

సెమీ హై స్పీడ్ సబర్బన్ సర్క్యులర్ రైలు



**అమరావతి (నినాదం):** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. అందులోభాగంగా అమరావతి పరిసర ప్రాంతాల్లో సెమీ హై స్పీడ్ సబర్బన్ సర్క్యులర్ రైలు కోసం కసరత్తు ప్రారంభమైంది. విజయవాడ–నంబూరు–అమరావతి–గుంటూరు– తెనాలి – విజయవాడ మధ్య ఈ సెమీ హై స్పీడ్ సర్క్యు లర్ సబర్బన్ రైల్వే సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని

2

## మరో నాలుగు రోజుల పాటు వర్షాలు

తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరికలు!

2

## ద్వారపూడిలో కారు డోర్ లాక్

ఊపిరాడక నలుగురు పిల్లలు మృతి

వివరాలు 2లో..

## తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు..!

పెరిగిన ధరలు ఈ నెల 19 నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, చీప్ లిక్కర్ ధరలు ఎలాంటి మార్పులుండవని పేర్కొంది. మద్యం ధరల పెంపుపై మందుబాబులో మండిపడుతున్నారు. అయితే, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం మద్యం ధరలను సవరించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. వేసవికి ముందు ఫిబ్రవరిలో బీర్ల ధరలు ఒకేసారి 15శాతం పెంచారు. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఎక్సైజ్‌శాఖ ధరల పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ప్రభుత్వం బీర్ల ధరలను సవరించింది. ఇదిలా ఉండగా.. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది బీర్ల అమ్మకాలు భారీగా పెరిగాయని ఎక్సైజ్‌శాఖ పేర్కొంది. గత నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల వరకు ఆదాయం వచ్చింది.

## జేఎన్‌యూ, జామియా బాటలో ఐఐటీ బాంబే

'టర్కీకి సంబంధించిన ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితి కారణంగా, తదుపరి నోటీసు వచ్చే వరకు టర్కిష్ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలను ఐఐటీ బాంబే నిలిపివేస్తోంది' అని ఎక్స్‌లో పేర్కొంది. పంజాబ్‌లోని చండీగఢ్ యూనివర్సిటీ కూడా ఇలాంటి నిర్ణయం తీసుకున్నది. కాగా, జమ్మూకశ్మీర్ లో ని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకి స్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్యలను టర్కీ వ్యతిరేకించింది. పైగా పాకి స్థా న్‌కు బహిరంగంగా మద్దతు ఇచ్చింది. అంతేగాక టర్కీ అందజేసిన డ్రోన్లను భారత్‌పైకి పాకిస్థాన్ ప్రయోగించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు మద్దతిచ్చి న టర్కీపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. బాయ్‌కాట్ టర్కీ పేరుతో ఆ దేశ వస్తువులను వ్యాపారులు బహిష్కరించారు. అలాగే ట్రా వెల్ ఏజెన్సీలు కూడా టర్కీతోపాటు అజర్‌బైజాన్‌కు టూర్ ప్యాకేజీలు నిలిపివేశాయి.

## అమరావతికి మరో మణిహారం

తద్వారా ఈ ప్రాంతంలో కనెక్టివిటీతోపాటు ట్రాఫిక్ సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ముఖ్యమైన ప్రాంతాలను కలుపుతూ ఒక మార్గాన్ని ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ "అర్బన్ మాస్ ట్రాన్సిట్ కంపెనీ లిమిటెడ్" ని ఈ సబర్బన్ రైలు సేవల కోసం సాధ్యాసాధ్యాలపై పూర్తి ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదివారం ఆదేశించింది. విజయవాడ, గుంటూరు ప్రధాన నగరాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో.. అలాగే అమరావతి చుట్టూ అభివృద్ధి కేంద్రాలైన కృష్ణా కాలువ, దుగ్గిరాల, తెనాలి, వెజెండ్ల, మంగళగిరి, సతెనపల్లి, నూజివిడి, గుడివాడ, గన్నవరం ఉన్నాయి. ప్రస్తుతం గుంటూరు నుంచి విజయవాడ వరకు 32.17 కిమీ దూరాన్ని ప్రయాణించే ఒక ప్యాసింజర్ రైలు 1. 20 గంటలు పడుతుందనీ రైల్వే శాఖ అంచనా వేస్తు న్నారు. ఇక ఇదే దూరానికి ఎక్స్‌ప్రెస్ రైలు గంట సమయం పడుతుందని భావిస్తున్నారు. హౌరా – చెన్నై ఈస్ట్ కోస్ట్ కారిడార్ పూర్తి స్థాయిలో బిజీగా ఉంది. బ్రాంచ్ లైన్లలో కొన్ని ట్రైన్లు మాత్రమే ఉన్నాయి. అవి మిక్స్‌డ్ ట్రాఫిక్‌తో నెమ్మదిగా నడుస్తున్నాయని గుర్తించారు. అయితే అమరావతి చుట్టు పక్కల ప్రాంత ప్రయాణికుల కోసం వేగవంతమైన ప్యాసింజర్ రైలు సేవలను నడిపించడం సాధ్యం కాదనీ ఇప్పటికే రైల్వే శాఖ తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతీయ హబ్ అభివృద్ధికి వేగవంతమైన సెమీ హై స్పీడ్ సబర్బన్ రైలు వ్యవస్థ అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది. అటు భారత ప్రభుత్వం (రైల్వే మంత్రిత్వ శాఖ) ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే సూత్రప్రాయంగా అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్ మోడల్‌లో సబర్బన్ రైల్వే పాలసీ– 2017 కింద చేపట్టాలని నిర్ణయించింది.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఇవాళ(ఆదివారం) కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని క్షతగాత్రులకు మెరుగైన ఉచిత చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సంక్షోభ సమయంలో అవసరమైన ఏ సహాయానికైనా అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ ఘటనలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పనిచేస్తారని అన్నారు. స్థానిక బీఆర్ఎస్ నేతలకు ప్రమాద స్థలం వద్ద సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కేటీఆర్ సూచించారు. ప్రభుత్వం ఈ అగ్నిప్రమాదానికి కారణాలను లోతుగా విచారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓల్డ్ సిటీతో పాటు హైదరాబాద్ నగరంలో అగ్ని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, అగ్నిమాపక శాఖ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ విషాద సమయంలో హైదరాబాద్ ప్రజలందరూ ఐక్యంగా నిలిచి, బాధితులకు అండగా ఉండాలని మాజీ మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. గుల్జార్‌హౌస్ ప్రమాదంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో 17 మంది మరణం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇవాళ(ఆదివారం) హరీశ్‌రావు ఓ ప్రకటన విడుదల చేశారు. వరుస అగ్నిప్రమాదాలు జరుగుతున్నా ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు వ్యూహం లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ అలసత్వానికి సామాన్యులు చనిపోతున్నారని అన్నారు. అగ్నిమాపక శాఖ సన్నద్ధతపై ఇప్పటికైనా సమీక్ష నిర్వహించాలని కోరారు. బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం ప్రకటించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## టెన్త్ టాపర్లకు అరుదైన కానుక

రోహిత సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రసిత 558, రోహిత 557 మార్కులు సాధించారు. విద్యార్థుల ప్రదర్శనకు ముగ్ధుడైన పెద్దపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా రామ్‌కిషన్ రావు ఆదివారం వారిని విమానంలో విశాఖపట్నం పర్యాటక ప్రదేశాలను చూడటానికి తీసుకెళ్లారు. ఆయన తన సొంత ఖర్చులతో విద్యార్థులను పర్యాటక ప్రదేశాల సందర్శనకు తీసుకెళ్లారు. అయితే కష్టపడి చదివి పరీక్షలో మంచి ఫలితాలు సాధించినందుకు గాను.. వారి అత్యుత్తమ ప్రదర్శనను పర్యాటక ప్రదేశాల పర్యటనతో అభినందించారు రామ్‌కిషన్ రావు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినందుకు బేగంపేట నివాసితులు రామ్‌కిషన్ రావును అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఎస్ఎస్‌సిలో వంద శాతం ఫలితాలు సాధించడానికి ప్రధానోపాధ్యాయుడు కూడా కృషి చేయడం గర్వకారనం అన్నారు.

## వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధం

వారు చట్టంలోని ఏ సెక్షన్ మంచిని చూపుతుందో చెప్పాలని సవాల్ విసిరారు. వక్ఫ్ ఆదాయం పెరగడానికి, దాని ఆక్రమణ దారులను పట్టుకోవడానికి ఏ నిబంధన ఉందో చెప్పాలన్నారు. వక్ఫ్‌ను నాశనం చేయడానికే కొత్త చట్టాన్ని రూపొందించారని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధంగా వక్ఫ్ చట్టం ఉంది కాబట్టే అత్యున్నత న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం ఇటీవల వక్ఫ్ చట్టాన్ని రూపొందించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ఆమోదంతో ఈ చట్టం దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. అయితే ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ పలువురు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ క్రమంలోనే అసదుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా?

మార్పు రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు నిలదీశారు. పాలన గాలికి వదిలి, సంక్షేమ పథకాలను అటకెక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువగా ఎక్సర్ సైజ్ చేస్తున్న డిపార్ట్‌మెంట్ ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ ఒక్కటే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మద్యంపై రాద్ధాంతం చేసిన వాళ్లే, మద్యం ధరలు పెంచి వేల కోట్ల రాబడిని సమకూర్చుకోవాలనుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచి, పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నది. ఒకవైపు మద్యం ధరలు పెంచడం, మరోవైపు విక్రయాలను రెండింతలు చేయాలని అధికారులను ఆదేశించడంలోనే ప్రభుత్వం అంతర్యం స్పష్టమవుతున్నది. ఎన్నికల ముందు సుద్ద పూస మాటలు, అధికారంలోకి రాగానే అడ్డగోలుగా మద్యం ధరల పెంపు అని హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. దివాలా దివాలా అని దిక్కుమాలిన ప్రచారం చేసి రాష్ట్ర పరపతిని దిగజార్చారు. అనాలోచిత నిర్ణయాలు, దుందుడుకు చర్యల వల్ల రాష్ట్ర ఆర్థిక ప్రగతి రోజు రోజుకి క్షీణిస్తుండగా, ఆ లోటును భర్తీ చేసుకునేందుకు మద్యం ధరలు పెంచడం మీకే చెల్లింది అని ధ్వజమెత్తారు. మద్యం నియంత్రణ విషయంలో మేనిఫెస్టో లో చెప్పిన ఒక్క హామీ అయినా ఇప్పటి వరకు అమలు చేశారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎక్సైజ్ విధానాన్ని పరిశీలించి, సవరణలు చేయడం అంటే ధరలు అడ్డగోలుగా పెంచడమేనా ముఖ్యమంత్రి గారూ.. ఇష్టారీతిన మద్యం ధరలు పెంచి, తాగుబోతుల ద్వారా ఖజానా నిలుపుకోవాలని చూస్తారా? రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నెంబర్ 1 చేస్తారా? మీరు చెబుతున్న తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా? అని నిలదీశారు. బెల్ట్ షాపులు మూస్తామని హామీ ఇచ్చి, గల్లి గల్లీలో బెల్ట్ షాపు తెరిచి తాగుబోతుల తెలంగాణగా మార్చే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నది.

ఒకవైపు ఎక్సైజ్ ద్వారా ప్రజల నుంచి డబ్బును ముక్కు పిండి వసూలు చేస్తూ, మరోవైపు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయలేదు. ఇచ్చేది ఎగబెడుతున్నరు. ఉల్టా ప్రజల నుంచి డబ్బులు లాక్కుంటున్నరు. ఇదేనా మీరు చెప్పిన మార్పు అంటే? ఇంకెన్ని సార్లు మద్యం ధరలు పెంచుతారు? ఇంకెన్ని కోట్లు ప్రజల నుండి దండుకుంటారు? ఇది చాలదన్నట్లు సర్కారు గల్లా పెట్టె ఫుల్లుగా నింపుకోవాటానికి గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలో మీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటు చేస్తున్నరట. ఇంతకంటే దిగజారుడు, దిక్కుమాలిన పాలన ఎక్కడైనా ఉంటుందా? రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, భార్యా పిల్లలను రోడ్ల మీద పడేస్తారా? యువత బతుకులను ఆగం చేస్తారా? అసలు ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నది? అని హరీశ్‌రావు నిలదీశారు.

# అగ్నికి ఆహుతి

మృతులు.. అగ్నిప్రమాదంలో మరణించినవారిని ఆరుషి జైన్ (17), శీతల్ జైన్ (37), సుమిత్ర (65), మున్ని బాయి (72), ప్రథమ్ (13), అభిషేక్ మోడీ (30), రాజేంద్ర కుమార్ (67), ఇరాజ్ (2), ప్రియాన్షి (6), హర్షలి గుప్తా (7), ఇదిక్కి (4), అన్య (3), పంకజ్ (36), వర్ష (35), రజని అగర్వాల్ (32), రిషభ్ (4), ప్రీతం అగర్వాల్ (1)గా గుర్తించారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం....**

దీంతో అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రమాద కారణాలపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మిశ్రా నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉదయం 6.16 గంటల సమయంలో ఫైర్ సిబ్బందికి సమాచారం అందిందని చెప్పారు. వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారని మంటలను ఆర్పేశారు. అగ్నిప్రమాదంలో 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వెల్లడించారు. వారిలో ఎక్కువ మంది మరణించారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. అగ్ని ప్రమాదంలో కుట్ర కోణం లేదని, ప్రమాద వశాత్తు జరిగిందని చెప్పారు. ఏ అధికారి నిర్లక్ష్యం చేయకుండా ప్రమాద తీవ్రతను తగ్గించారు. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. చనిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సంతాపం తెలుపుతున్నది. ఘటనలో 17 మంది ఉన్నారని, ఎంతమంది చనిపోయారనేది అధికారికంగా తెలియాల్సి ఉందని చెప్పారు.

**17 మంది మృత్యువాత పడడం విచారకరం**

ఈ ప్రమాదంలో ఏకంగా 17 మంది మృత్యువాత పడడం విచారకరమని పేర్కొన్నారు. ఆ మరణాలపట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు తగిన ఆర్థికసాయం ప్రకటించి అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**అగ్నిమాపక సిబ్బందికి సరైన శిక్షణ అందించాలి: కిషన్‌రెడ్డి**

అగ్నిమాపక సిబ్బందికి ప్రభుత్వం సరైన పరికరాలు, శిక్షణ అందించాల్సి ఉందని చెప్పారు. అగ్నిమాపక శాఖ సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు కేంద్రం తరఫున సాయం అందిస్తామని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఉపాధి సారు... అతనే సర్కారు

**అంతా సగం..సగం**

జయశంకర్ భూపాలపల్లి,కాటారం మండలంలోని ఓ ప్రముఖ గ్రామంలో ఉపాదిహామీ పథకం పక్కదారిపడుతోంది. ఆ గ్రామ ఫీల్డు అసిస్టెంటు కూలీలను నానా వేదింపులకు గురిచేస్తున్నాడు.ప్రతీ ఏటా జూన్ నెల నుండి ఫిబ్రవరి, మార్చి వరకు సుమారు 200 ల కూలీల్లో సగం మందిని సొంత చేల్లోనే పనులు చేయిస్తడు.విషయం స్థానిక కార్యదర్శికి తెలిసినా పట్టించుకోడనే ఆరోపణలు ఉన్నాయి.



**బయోమెట్రిక్ బాగోతం...అతనివద్దే ఎనీ జీతం**

మరో ఆసక్తికర అంశమేంటంటే సదరు ఫీల్డు అసిస్టెంటు సారు సొంతంగా బయోమెట్రిక్ దందా పెట్టుకున్నాడు.ఆ గ్రామంలో ఉపాదిహామీ పని దొరకాలంటే కూలీలు వేతనమైనా,ఆకుటుంబానికి చెందిన వారు పెన్షన్ అయినా ఈ సారు మిషను వద్దే తీసుకోవాలి. లేదంటే ఉపాది హామీ పథకంలో కొత్తవారికి అవకాశమివ్వడు,పాతవారైతే లిస్టులో పేరు ఉండదు.

**మహిళల బాధ వర్ణనాతీతం....**

ఇక చెరువు పనుల్లోకి వెళ్లే మహిళలకైతే మూత్రవిసర్జనకు కూడా అవకాశమివ్వడు.ఏమాత్రం విచక్షణా సంస్కారం లేకుండా ప్రవర్తిస్తాడని పలువురు నినాదంతో తమ ఆవేదన పంచుకున్నారు.కాగా అత్యంత అమాయక ముసుగులో ఇంతటి విధ్వంసాన్ని సాగిస్తున్న సదరు ఉద్యోగిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# మరో నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణకు వాతావరణ శాఖ మరోసారి హెచ్చరికు జారీ చేసింది. రానున్న ఆరు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని..అలాగే రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణకు వాతావరణ శాఖ మరోసారి హెచ్చరికు జారీ చేసింది. రానున్న ఆరు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని..అలాగే రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణ శాఖ ప్రకారం ఆదివారం నల్గొండ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణ శాఖ ప్రకారం ఆదివారం నల్గొండ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఇక సోమవారం విషయానికొస్తే రాష్ట్రంలోని 20 జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని.. మిగతా జిల్లాలో తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపే, గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. ఇక సోమవారం విషయానికొస్తే రాష్ట్రంలోని 20 జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని.. మిగతా జిల్లాలో తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపే, గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. అయితే రాబోయే నాలుగు రోజులు పాటు అంటే మే 21 వరకు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఐఎండీ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పాటు హైదరాబాద్‌లోను వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. అయితే రాబోయే నాలుగు రోజులు పాటు అంటే మే 21 వరకు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఐఎండీ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పాటు హైదరాబాద్‌లోను వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. రాష్ట్రంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురువనుండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. రాష్ట్రంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురువనుండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## ప్రజల తరపున ప్రభుత్వాన్ని వెంటాడుతాం.. వేటాడుతాం : దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఈ రాష్ట్ర ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం.. వేటాడుతామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వచ్చినా ఖబడ్దార్ అని హెచ్చరించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 29వ డివిజన్ రామన్నపేటలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ కార్యాలయాన్ని ఆయన ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా రామన్నపేటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 100 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి దాస్యం వినయ్ భాస్కర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించినా.. తమ కార్యకర్తలను బెదిరింపులకు గురిచేసే స్థానిక కాంగ్రెస్ నాయకులకు ఒకటే చెబుతున్నాను. రానున్న రోజుల్లో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. 29వ డివిజన్ ప్రజల ఓట్లతో గెలిచి... ఇక్కడి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వారికి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుదాం... 2 సార్లు వారికి రాజకీయ భిక్ష పెట్టింది ఇక్కడి ప్రజలే. రానున్న రోజుల్లో ఇక్కడి ప్రజల అభీష్టం మేరకు పని చేసే వారికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తుంది. 29వ డివిజన్‌లో గత ప్రభుత్వ హయాంలో 27 కోట్ల నిధులతో 344 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 1200 పైగా పెన్షన్లు అందించడం జరిగింది. 500 మంది ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి ద్వారా రూ.1, 00, 016 చొప్పున అందించడం జరిగింది. దాదాపు 50 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగింది అని వినయ్ భాస్కర్ గుర్తు చేశారు.

## ద్వారపూడిలో కారు డోర్ లాక్

విజయనగరం: విజయనగరం మండల పరిధిలోని ద్వారపూడిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కారులో డోర్ వేసుకుని ఉన్న నలుగురు పిల్లలు ఊపిరాడక మృతి చెందారు. చిన్నారుల మృతదేహాలను మహారాజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారులు ఆడుకుంటూ కారులోకి ఎక్కి కూర్చొన్నారు. తర్వాత కారు డోర్ తీసేందుకు చిన్నారులు ప్రయత్నించినా వాళ్లకి వీలు కాలేదు. డోర్ ఆటోమెటిక్ లాక్ పడ్డంతో చిన్నారులు ఊపిరాడక తుదిశ్వాసలు వదిలారు. ఈ ఘోరమైన ఘటనతో గ్రామమంతా విషాదం నెలకొంది. పిల్లల తల్లిదండ్రులతోపాటు, వాళ్ల బంధువులు, ఊర్లోని వాళ్లు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆ క్లిష్ట సమయంలో కారులోని చిన్నారులు ఊపిరందక పడుతున్న నరకయాతనను ఎవరూ గుర్తించకపోవడంతో చివరికి ముక్కుపచ్చలారని పసివాళ్లు విగతజీవుల్లా మారిపోయారు. ఇలా ఉండగా, ఏపీలోనే జరిగిన మరో రెండు ఘోర ఘటనల్లోన పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారు. చిత్తూరు జిల్లా దేవరాజపురంలో ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తూ కుంటలో పడి గౌతమి(7), షాలిని(6), అశ్విన్(7) ప్రాణాలు కోల్పోయారు. ఇక, ఏలూరు జిల్లాలో జల్లేరు జలాశయం చూసేందుకు వెళ్లిన షేక్ సిద్ధిఖ్(10), అబ్దుల్(7)నీట మునిగి ప్రాణాలొదిలారు. ఇలా ఈ ఒక్కరోజులో మొత్తం తొమ్మిది మంది చిన్నారులు దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు.

## లష్కరే టాప్ కమాండర్ పాక్‌లో హతం

సైఫుల్లాకు వినోద్ కమార్, మొహమ్మద్ సలీమ్, ఖలీద్, వనియాల్, వాజిద్, సలీమ్ భాయ్ అనే మారుపేర్లు కూడా ఉన్నాయి. లష్కరే ఆపరేషన్లు, రిక్రూట్‌మెంట్ల నిర్వహణ, నిధుల సమీకరణ, సరిహద్దు చొరబాట్లలో సైఫుల్ కీలకంగా వ్యవహించే వాడు. భారత్‌లో జరిగిన పలు కీలక ఉగ్రదాడుల్లో కూడా సైఫుల్లా కీలకంగా వ్యహరించాడు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్)పై 2001లో జరిగిన దాడికి సైఫుల్లా వ్యూహరచన చేశారు. 2008లో నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంపై దాడి ఘటనకు ప్లాన్ చేసినది ఇతనే. 2005లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సీ) వద్ద జరిగిన బాంబు పేలుడుతో కూడా సైఫుల్లాకు సంబంధం ఉంది. కాగా, నేపాల్‌లో లష్కరే కీలక మాడ్యూల్‌గా సైఫుల్లా వ్యవహరించే వాడు. పోరస్ ఇండో–నేపాల్ సరిహద్దు గుండా టెర్రరిస్టులను భారత భూభాగంలోకి పంపేందుకు మార్గం సుగమం చేసేవాడు. లష్కరే తొయిగా, దాని పొలిటికల్ ఫ్రండ్ జమాత్ ఉద్ దవా (జేయూడీ)కి ఫండ్‌రైజర్‌గా వ్యవహరించేవాడు. పాక్‌లోని సింధ్ ప్రావిన్స్ బదిన్ జిల్లా మాట్లి తాలూకాలో సైఫుల్లా ఆదివారంనాడు గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో సైఫుల్లా హతమవడంతో లష్కరేకి గట్టి దెబ్బ తగిలినట్టయింది.

## మున్నేరు-పాలేరుకు లింక్ కెనాల్‌కు రూ.162.54 కోట్లు విడుదల

ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృథాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృథా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

## శరవేగంగా టీడీపీ మహానాడు ఏర్పాట్లు

ఆహారం, తాగునీరు, వసతులపై ప్రధానంగా సమీక్షించారు. కనివినీ ఎరుగని రీతిలో భారీ విజయాన్ని నమోదు చేసి అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత జరుగుతున్న మహానాడు కావడంతో... ఏ చిన్న సమస్య కూడా తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు మంత్రులు. ఈ సమీక్షా సమావేశానికి రాయలసీమ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీతో పాటు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి సవిత, అనగాని సత్య ప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. సభావేదిక దగ్గర్నుంచి పార్కింగ్ ఏర్పాట్ల వరకూ అన్నింటిపైనా సమీక్షించారు. టీడీపీ మహానాడు ఈనెల 27,28,29 తేదీల్లో జరగనుంది. మహానాడులో రకరకాల వంటకాల తయారీ, వడ్డింపులకు వీలుగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మహానాడు బహిరంగ సభ ప్రాంగణం, ప్రతినిధుల సమావేశాలు, భోజన ఏర్పాట్లకు 125 ఎకరాల స్థలం వినియోగిస్తున్నారు. వేలాదిగా రానున్న వాహనాల కోసం పార్కింగ్‌కు 300 ఎకరాల స్థలాన్ని చదును చేసే పనులు కొనసాగుతున్నాయి. ప్రాంగణం అలంకరణ, బందోబస్తుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈసారి కడపలో జరగబోయే మహానాడు నెవర్ బిఫోర్... ఎవర్ ఆఫ్టర్ అనేలా ఉంటుందన్నారు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు. పక్కా ప్లానింగ్‌తో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని చెబుతున్నారు. మొత్తంగా...మూడ్రోజుల మహానాడులో మొదటి రోజు టీడీపీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చిస్తారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలు చేయనున్నారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మంత్రుల బృందం వెల్లడించింది.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన అందాల భామలు

అమలు చేస్తున్న పలు విధానాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. బంజారా హిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ లకు పోలీస్ అశ్విక దళం, పైపు బ్యాండ్, మోటర్ సైకిల్ రైడర్స్, స్నిఫ్ఫర్ డాగ్ స్క్వాడ్ లతో పోలీస్ శాఖ స్వాగతం పలికింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో ఈ కాంటెస్టర్లకు పోలీస్ శాఖ అమలు చేతున్న పలు విధానాలు, అవి పనిచేసే విధానంపై ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్టమైన విధానాలవల్ల రాష్ట్రంలో 17 శాతం నేరాలు తగ్గాయని, వివిధ అంశాలలో తెలంగాణా పోలీస్ కు అంతర్జాతీయ అవార్డులు కూడా లభించాయని వివరించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్ల సేవలను ట్రాఫిక్ విభాగం లో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. మొత్తం ప్రపంచానికే సవాలుగా మారిన సైబర్ నేరాల నియంత్రణలో అత్యంత ఆధునిక టెక్నాలజీ ని వాడుతున్నామని, లక్షల సంఖ్యలో ఏర్పాటు చేసిన సీసీ టీవీల వల్ల, రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా వెంటనే తగు చర్యలను చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా సెఫ్టి టూరిజంలో తెలంగాణా అత్యంత సురక్షితమైనది , ఇందుకు తెలంగాణా పోలీస్ చేపట్టిన పటిష్టమైన చర్యలే కారణమని వివరించారు. దీని అనంతరం, తెలంగాణా పండగలు, సంస్కృతీ, సంప్రదాయాలను కళ్ళ ముందించేలా శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీసు ఆయుధాల ప్రదర్శన, ఆక్టోపస్, గ్రే హౌండ్స్, పోలీస్ జాగిలాల ప్రదర్శనలు, పైప్ బ్యాండ్, అశ్విక దళంలను కాంటెస్టర్లు ఆసక్తిగా పరిశీలించారు. సెల్ఫీలను దిగారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నిరంతరం పరిశీలించే అత్యాధునిక కమాండ్ కంట్రోల్ గదిలో ఏర్పాటు చేసిన ఆధినిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సర్వేలెన్స్ ఫీడ్ లు, తక్షణమే స్పందించే వ్యవస్థను మిస్ వరల్డ్ కాంటెస్టర్లు స్వయంగా పరిశీలించారు. జీవక్త్న ప్రమాణాలు పెంపొందించడం, సురక్షిత టూరిజంకు, రాష్ట్ర అభివృద్ధికి భద్రతా చర్యలు ఎంతటి కీలక పాత్ర వహిస్తాయో తెలంగాణా పోలీస్ ను ఉదాహరణ చెప్పవచ్చని మిస్ వరల్డ్ కాంటెస్టర్లు అభిప్రాయం వ్యక్తం చేసారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE - CUM - I ADDL. METROPOLITAN MAGISTRATE, AT: KUSHAIGUDA
O.S. No. 359 OF 2025
Between:
1) **Kandhi Nagesh,** S/o. Late Kandhi Kalidas, A/a. 43 years, Occ: Business, R/o. 27-136/7, Old Neredmet, Near Hanuman Temple, Neredmet, Malkajgiri, Hyderabad, Telangana - 500056.
2) **Kandhi Sharadha,** W/o. Late Kandhi Kalidas, A/a. 71 years, Occ: Home Maker, R/o. 27-136/7, Old Neredmet, Near Hanuman Temple, Neredmet, Malkajgiri, Hyderabad, Telangana - 500056.
3) **Latha Devarakonda,** W/o. Devarakonda Raj Kumar, D/o. Late Kandhi Kalidas, A/a. 48 years, Occ: HomeMaker, R/o. 6-8-28, Raju Colony , Near Suresh Hospital, Bala-nagar, Hyderabad, Telangana - 500012.
4) **Uppala Sridevi,** W/o. Uppala Srinivasa Chary, D/o. Late Kandhi Kalidas, A/a. 42 years, Occ: HomeMaker, R/o. 1-9-1113/27/F/342, Nagamaiah kunta, Near hanuman temple, Azamabad, Hyderabad. Telangana - 500020. ...Plaintiffs
AND
1) **The Tahsildar,** Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2) **All Concerned** ..Defendants
To,
**All Concerned (D2)**
Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of **Late Kandhi Kalidas,** who died intestate on **31.10.2006.** Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on **09.06.2025** at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **Y.V. RAMANA MURTHY,** Advocates, Opp: Sub Registrar Office, Vajpayee Nagar, Neredmet X Road, Secunderabad. Mob: 9849727030

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, C.C.C., AT HYDERABAD
O.S. No. 2094 OF 2025
Between:
**Smt. SUNKARA ADILAKSHMI**
W/o. Late. SUNKARA GANESH KUMAR, Aged about 67 years, Occ: Housewife, R/o. H. No. 13-6-438/A/151, Satyanarayana Nagar, Gudimalkapur, Karwan, Hyderabad. Aadhaar no. 8438 1570 0448 ...PLAINTIFF
AND
1. **THE TAHSILDAR,** ASIF NAGAR Mandal
2. **ALL CONCERNED.** ...DEFENDANTS
To,
**The Defendant No-2**
**ALL CONCERNED**
Sir/Madam,
Please take notice that the Plaintiff herein has filed the above Suit for Declaration of Plaintiff as only Legal Heir of her deceased husband **Late Sunkara Ganesh Kumar expired on 15-03-2021 at residence H.No. 13-6-438/A/151, Satyanaryana Nagar, Gudimalkapur, Hyderabad,** for her legal status purpose only. The above said case is posted to **19-06-2025 at 10.30 am** in the above Court. If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents failing which the case will be heard and decided on merits in your absence.
(By order of the Hon'ble Court)
**M/s. GANJI SAI KUMAR ADVOCATES & ASSOCIATES**
Off. #12-1-1640/1,Shanthinagar, North Lalaguda, Secunderabad-500017 Telangana State. Cell No: 9666288080 Email: ganjiassociates@gmail.com

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, C.C.C., AT : HYDERABAD
O.S. No. 1864 OF 2025
Between:
1. **Smt. Mandala Rayabandla Arunavathi,** W/o. Late. Mandala Rayabandla Raghavendra Chary, Aged about 63 years, Occ: Housewife Aadhar Card : 8751 XXXX 5901
2. **Sri. Mandala Rayabandla Chaitanya** S/o. Late. Mandala Rayabandla Raghavendra Chary, Aged about 37 years, Occ: Business, Aadhar Card : 9144 XXXX 3671
3. **Sri. Mandala Rayabandla Prathibha,** D/o. Late. Mandala Rayabandla Raghavendra Chary, Aged about 32 years, Occ: Business Aadhar Card : 2989 0615 6373
Plaintiffs 1 to 3 are R/o. 8-3-944/16, Nagarjuna Nagar Colony, Ameerpet, Khairatabad, Hyderabad-500073, Telangana State.
4. **Smt. Mandala Rayabandla Madhavi,** D/o. Late. Mandala Rayabandla Raghavendra Chary, W/o. Lenin Babu Tenepalli, Aged about 39 years, Occ: Housewife Aadhar Card: 8403 XXXX 3285 R/o. 401, Tirumala Residency, 25/26, Anugraha Layout, Doorvaninagar, Bengaluru, Karnataka-560016. Presently residing at Ameerpet, Hyderabad. ...PLAINTIFFS
AND
1. **THE TAHSILDAR,** ERRAGADDA MANDAL.
2. **ALL CONCERNED.** ...DEFENDANTS
To,
**The Defendant No-2 ALL CONCERNED**
Sir/Madam,
Please take notice that the Plaintiffs herein has filed the above Suit for Declaration of Plaintiff's as Legal Heirs of the deceased **Late. Mandala Rayabandla Raghavendra Chary alias M R Raghavender alias Raghvender M expired on 21-10-1994 at Amar Hospital, Basheerbagh, Hyderabad,** for their legal status purpose only. The above said case is posted to **17-06-2025 at 10.30 am** in the above Court. If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents failing which the case will be heard and decided on merits in your absence.
(By order of the Hon'ble Court )
**M/s. GANJI SAI KUMAR ADVOCATES & ASSOCIATES**
Off. #12-1-1640/1,Shanthinagar, North Lalaguda, Secunderabad-500017 Telangana State. Cell No: 9666288080 Email: ganjiassociates@gmail.com

# రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు కేటాయించినం

- కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునికరణకు 33కోట్ల 30లక్షలు ఖర్చు చేసినం
- తెలంగాణకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదలకు సిద్ధం
- ఇకనైనా విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి
- గుల్జార్ హౌజ్ ఘటన మనసును కలిచివేసింది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, మే 18(నినాదం న్యూస్) :** తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందంటూ పదే,పదే పనికిమాలిన ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రోడ్లు, రైల్వేల అభివృద్దే నిదర్శనమన్నారు. జాతీయ రహదారుల కోసమే రూ.లక్షన్నర కోట్లు, రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఇకనైనా విమర్శలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆదివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. పాతబస్తీ గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటనపట్ల తీవ్ర దిగ్రాంతి వ్యక్తం చేశారు. "హైదరాబాద్ గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటనలో 17 మంది మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. బీజేపీ పక్షాన సంతాపం వ్యక్తం చేస్తున్నా. చిన్నారులు కూడా మరణించారు. ఆ ఘటన తలుచుకుంటేనే మనసు కలిచివేస్తోంది. ప్రధానమంత్రి మోదీ వెంటనే స్పందించి సాయం ప్రకటించారు. ఆ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. బతికుంటే పరిహారం. చనిపోతే సంతాపంతోనే సరిపెట్టడం సరికాదు అన్నారు. కేంద్రం ఏం చేసిందంటూ పదేపదే పసలేని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రైల్వే స్టేషన్ల, జాతీయ రహదారుల అభివృద్ధి పనులే నిదర్శనమ న్నారు. జాతీయ రహదారుల కోసమే ఇప్పటి వరకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసినం. తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించాం ఏ విధమైన అభివృద్ధి చేశామనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధం. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. విమర్శలకే పరిమితమవుతూ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నారు. ఇకనైనా రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి రావాలని కోరుతున్నా సూచించారు.తెలంగాణలో రైల్వే అభివృద్ధికి 32 వేల 940 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేసినం. ఈ ఒక్క ఏడాదే 5 వేల 336 వేల కోట్లు కేటాయించినం. నాచారం రైల్వే టెర్మినల్ ను అద్భుతంగా నిర్మించుకున్నం. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కొనసాగు తున్నాయ్. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తున్నం. ఈ అభివృద్ధి పనులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు కన్పించకపోవడం సిగ్గు చేటు అని వ్యాఖ్యానించారు.

यूनियन बैंक Union Bank of India
UMFB ఎనుగొండ బ్రాంచ్ (SOL ID: 15241) – మహబూబ్‌నగర్ రీజియన్, మొబైల్ నెం. 9052241428, ఇ-మెయిల్ ఐడి: ubin0815241@unionbankofindia.Bank.
Ref:15241/SARFAESIA/Demand Notice/49274853-1/2025-26 Date : 13.05.2025
**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనుగొండ బ్రాంచ్ (SOL ID: 15241)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 03.02.2025** ప్రకారము **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి జి భారతమ్మ తండ్రి బాలకిష్టయ్య గాండ్ల, చిరునామా:** ఎంఐజి: ఐ-512, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎస్‌విఎస్ హాస్పిటల్ దగ్గర, అప్పనపల్లి, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001, మొబైల్: 9490984824. **సహ-దరఖాస్తుదారు: శ్రీ సాలె సుధాకర్ తండ్రి సాలె నాగప్ప, చిరునామా:** ఇం.నెం. 7-22, బీసి కాలనీ, ధరూర్, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001, మొబైల్: 9701421041. **కో-ఆబ్లిగెంట్: శ్రీమతి జి పద్మమ్మ భర్త జి వెంకట్ గౌడ్, చిరునామా:** ఇం.నెం. 1-22, మద్దిగట్ల, మహబూబ్‌నగర్, తెలంగాణ-509382, మొబైల్ నెం. 9491484314 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 5,72,552/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల యాభై రెండు మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **13 మే, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏనుగొండ బ్రాంచ్ (SOL ID-15241)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 5,72,552/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల యాభై రెండు మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును. రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
**ఆస్తి యొక్క షెడ్యూల్**
**శ్రీమతి జి భారతమ్మ తండ్రి బాలకిష్టయ్య గాండ్ల** కు చెందియుండి తెలంగాణ-509001, మహబూబ్‌నగర్, అప్పనపల్లి, ఎస్‌విఎస్ హాస్పిటల్, యుబి గార్డెన్స్ దగ్గర, హైదరాబాద్ రోడ్డు దగ్గర, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎంఐజి: ఐ-512 వద్ద సర్వే నెం. 48 నుండి 52 లలో 133.33 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస గృహం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇం.నెం. 511/ఎంఐజి-1, **పడమర:** ఇం.నెం. 513/ఎంఐజి-1, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఇం.నెం. 517/ఎంఐజి-1.
తేది: 13.05.2025
ప్రదేశం: మహబూబ్‌నగర్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఎనుగొండ (SOL ID: 15241),
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పుష్కర స్నానం సర్వ పాప హరణం

- భక్తజన సంద్రం.. కాళేశ్వర క్షేత్రం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ మే 18,( నినాదం న్యూస్):** పుష్కరాలలో పుణ్య స్నానం ఆచరిస్తే సర్వ పాపాలు పోయి పుణ్యమాచరిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఒక్కో నదికి పుష్కరాలు వస్తుంటాయి ఈ సంవత్సరం అంతర్వాహినిగా పూజలనుకుంటున్న సరస్వతీ నదికి కాళేశ్వర క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా 12 రోజులపాటు సరస్వతీ పుష్కరాలను ఏర్పాటు చేసింది. దీంతో నాలుగవ రోజు కాళేశ్వర క్షేత్రం భక్తజన సంద్రంతో కళకళలాడి శివనామ స్మరణతో మర్రోగింది. రోజురోజుకు భక్తుల తాకిడి అధికమవుతుండటంతో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా సౌకర్యాల కల్పనలో ముందుకు సాగుతున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు పుష్కర ఘాట్లలో పుణ్యస్నాలాచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి నీ దర్శించుకుని పునీతులవుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.

**పుష్కర స్నానమాచరించిన హైకోర్టు న్యాయమూర్తి**

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సరస్వతీ పుష్కరాలలో హైకోర్టు న్యాయమూర్తి సుధా ఆదివారం పుష్కర స్నానమాచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజారులు మహా ఆశీర్వాదాన్ని అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్కను అందించి స్వాగతం పలికారు.

**జాయ్ రైడ్ ప్రారంభించిన కలెక్టర్**

సరస్వతీ పుష్కరణకు వచ్చే భక్తులు జాయ్ రైడ్స్ ద్వారా అందాలను వీక్షించేందుకు కాళేశ్వర క్షేత్రంలో ఆదివారం జాయ్ రైడ్స్ ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**వ్యర్థాలను తొలగించండి**

నదిలో పేరుకుపోతున్న వ్యర్థాలను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు.నది పరిసరాలతో పాటు నదిలోని వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ తో క్లీన్ చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సూచించారు. గోదావరి ఘాట్ పరిసర ప్రాంతాలలో కలియతిరిగి భక్తులతో మాట్లాడుతూ సౌకర్యాలపైఅడిగి తెలుసుకున్నారు.భక్తులు తెలిపిన వివరాలతో వెంటనే వాకితాకి ద్వారా అధికారులకు సౌకర్యాల కల్పన పై ఆదేశాలు జారీ చేశారు.

**పుష్కరాల్లో మెడికల్ సిబ్బంది సేవ**

సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు జిల్లా మెడికల్ సిబ్బంది సేవలందిస్తుంది. పుష్కరాలకు వచ్చే భక్తులు అస్వస్థతకు గురైన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందించి 108 వాహనం ద్వారా ఇతర ఆస్పత్రులకు పంపిస్తున్నారు. వచ్చే భక్తులకు బైక్ మొబైల్ అంబులెన్స్ ల ద్వారా సేవలు అందిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్నారు.

**సేవలందిస్తున్న రెస్క్యూ టీమ్స్**

త్రివేణి సంఘంలో పుష్కర స్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులు ఏవైనా అస్వస్థతకు లోనైనా ఎలాంటి ఇబ్బందులు జరిగిన వెంటనే రెస్క్యూటిమ్స్ స్పందించి భక్తులకు అందిస్తున్న సేవలను పలువురు అభినందిస్తున్నారు.



# పెద్దమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**దమ్మపేట, మే 18(నినాదం న్యూస్):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామం ఎస్టీ కాలనీలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి తిరునాళ్ల మహో త్సవ వేడుకలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని, అందరు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొడ్డ భాస్కరరావు, కుంచం మారేష్, మాటూరి సీతారామయ్య, కందుల వెంకటేశ్వరరావు, బొంతు రాజశేఖర్ మొగిలి వెంకటేశ్వరరావు, నారం లక్ష్మయ్య, గణపా రాము, దొండపాటి రామారావు, బొగ్గు యెహోషువా పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి : వీ.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు వైద్య సేవలు పొందుతున్నారని వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అనారోగ్యం కారణంగా నలుగురు 4 హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. మంజూరు అయిన ఆర్థిక సహాయాన్ని రూ.2,25,000 నియోజకవర్గ నాయకులతో కలిసి భాదితులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల అభివృద్ధికి పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినిగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ముకన్న, వెంకన్న, కిరణ్, ప్రసాద్, విఘ్నేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై చర్యలు తీసుకోండి

- దళిత నాయకుడు కండే సుధాకర్



**హుస్నాబాద్ మే 18 (నినాదం న్యూస్):** అకారణంగా దళితుడిపై దాడి చేసిన ట్రేనీ ఎస్ఐ భార్గవ్ దాడి చేశాడని దళిత నాయకులు ఆరోపించారు, దాడి చేసిన ట్రైని ఎస్సై పై చర్యలు తీసుకోవాలని దళిత నాయకుడు కండె సుధాకర్ డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో దళిత నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,ఎన్ని ప్రభుత్వాలు మారిన దళితులపై ప్రభుత్వ వ్యవస్థలు వ్యవహరించే తీరు నేటికీ మారడం లేదని, నేటికీ దళితులు అడుగడుగునా ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. శనివారం సైదపూర్ లో జరిగిన ఘటనలో బాధితుడు మహేందర్ దళితుడు అయినందువలన ఆయనను విచక్షణ రహితంగా పోలీసులు కొట్టారని, ఆ స్థానంలో మరో కులానికి చెందిన వ్యక్తి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని పోలీసుల తీరును ఖండించారు. బాధితులు ఆస్పత్రి పోలీసుల దుశ్చర్య వల్ల బాధితుల ఆసుపత్రి పాలయ్యాడని చట్టాన్ని దుర్వినియోగం చేసిన పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ముక్కెర సంపత్, కొలుగురు అశోక్, గడప బాలు, కోటి దేవేందర్ పాల్గొన్నారు.

# ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం గుర్తించాలి

- ఆర్ఎంపీల మండల అధ్యక్షుడిగా నల్లగొండ శంకర్

**భీమదేవరపల్లి మే 18 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని 24 గ్రామపంచాయతీలో పరిధిలో పనిచేసే ఆర్ఎంపి లు, పీఎంపీలు ఆదివారం రోజు మండల కేంద్రంలో సమావేశమైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపి, పీఎంపీల సేవలను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని వారు అన్నారు. ఈ సందర్భంగా మండల ఆర్ఎంపి, పీఎంపీల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా నల్లగొండ శంకర్, ఉపాధ్యక్షుడిగా బొల్లంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా పోలు చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా నాగిళ్ల చందు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం సమావేశంలో పాల్గొన్న గ్రామీణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి లకు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు వారికి అభినందనలు తెలిపారు.



# పాముకాటుతో వృద్ధురాలు మృతి



**భీమదేవరపల్లి మే 18 (నినాదం న్యూస్):** పాముకాటుతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన స్థానికంగా చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారం గ్రామంలో శనివారం సాయంత్రం తమ ఇంట్లో బీరువాలో బట్టలు సర్దుతుండగా బీరువా కింద ఉన్న పాము భూపతి కమలమ్మ 72 వృద్ధ మహిళను మూడుసార్లు కాటు వేసింది. కమలమ్మ కేకలు వేయగా పక్క గదిలో ఉన్న తన కొడుకు వెళ్లి చూడగా పాము కాటేసి ఉంది. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కమలమ్మ రాత్రి మరణించినట్టు మృతురాల కుమారుడు భూపతి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- డిప్యూటి మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి
- బాధితుల కుంటుంబాలకు చెక్కులు అందజేసిన డిప్యూటి మేయర్ దంపతులు



హైదరాబాద్: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాలను ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలు తార్నాకలోని వారి నివాసంలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేద ప్రజలకు వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించి, వారికి భరోసా కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక లక్ష్యాలలో ఒకటిగా కొనసాగుతోంది. ఈ సహాయం బాధితుల జీవితాల్లో ఆశ కలిగించేందుకు తోడ్పడుతుంది," అని తెలిపారు.



# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన చిన్నకల్వల సీతారామ చంద్ర స్వామి ఆలయం

- నేటి నుంచి నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా బ్రహోత్సవాలు
- ఆలయ భక్తమండలి సభ్యులు వంగపల్లి అనసూయ దేవి,సుగుణాకర్ రావు



**సుల్తానాబాద్,మే 18, (నినాదం న్యూస్):** నేటి నుంచి నాలుగు రోజులపాటు అత్యంత వైభ వంగా జరిగే చిన్నకల్వల సీతారామచంద్రస్వామి, సంకట విమోచన రామభక్త వీర హనుమాన్ ఆ లయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. సుల్తానా బాద్ మండలం చిన్నకల్వల గ్రామ రాజీవ్ రహ దారి పక్కనే గల సంకట విమోచన రామభక్త హ నుమాన్ ఆలయంలో ప్రతి యేటా బ్రహ్మోత్సవా లు ఘనంగా నిర్వహిస్తారు.ఆలయ ఆవరణ మం తా చలువ పందిళ్లు, మామిడాకు తోరణాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఈ బ్ర హ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజల కోసం, ప్రత్యేకంగా యోగశాలలు ఏర్పాటు చేశారు. భక్తు లకు త్రాగునీటి వసతితో పాటు ప్రతిరోజు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ భక్తమం డలి సభ్యులు వంగపల్లి సుగుణాకర్రావు తెలిపా రు. ఈ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై, 22 వరకు వివిధ కార్యక్రమాలతో పాటు, హను మాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తా మని పేర్కొన్నారు. గ్రామంతో పాటు,వివిధ ప్రాం తాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలె త్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తె లిపారు. ఈ హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా అధ్యయన ఉత్సవ ఆరంభం, దివ్య ప్ర బంధ పారాయ ణం, తీర్థ ప్రసాద గోష్టి, 20న సీ తారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం, అఖండ దీపారాధన, 21న సీతారామ చంద్ర స్వా మి పట్టాభిషేకం, హవనము, బలిహరణం, 22న హనుమాన్ జయంతి సందర్భంగా అభిషేకం, ఆ కుపూజ, పూర్ణాహుతి, చక్రస్నానం, పుష్ప యాగం, వసంతోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు వంగపల్లి సుగుణాకర్ రావు మాట్లాడుతూ, ఈ బ్రహ్మోత్సవాలు మా భక్తులందరికీ ప్రత్యేక పండు గని పేర్కొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

**దమ్మపేట, మే 18(నినాదం న్యూస్):** మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామం తాళ్లగుంపులో నెల రోజుల నుండి తాగునీటి సమస్య ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని గ్రామ ప్రజలు వాపోతున్నారు. నెల రోజులుగా త్రాగునీటి సరఫరా సక్రమంగా లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇట్టి విషయాన్ని పంచాయతీ కార్యదర్శి కి, అధికా రులకు పలుమార్లు చెప్పిన పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారా యణ చొరవ చూపి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# గ్లాస్ కర్టెన్ జీవితాలు

సడక్ అంటే రయ్యిన కదిలే రథాలే కాదు
అది పేదరికపు పేగులకు కేరాఫ్ అడ్డ
ఇప్పుడు సడక్ అంటే మృత్యు ఖేలే కాదు
ఎండిన డొక్కలకు ఎర ను ఎతుక్కునే
జీవితపు దారుల కూడలి గడ్డ

ఉషోదయం పుడమి పై ఊడి పడగక ముందే
వారు పని పొత్తిళ్లలోకి సర్రున జారుకుంటారు
భానుడి నిప్పు కణికల మీద నిలబడుతూ
దినమంతా తమ దేహాలను కాల్చుకుంటారు
పొయ్యిని వెలిగించే సూర్యుల కోసం
పిట్టకు పెట్టి ఎదురు చూసినట్టు చూస్తారు

చినిగిన బతుకు బొంతను కుట్టుకుంటూ
గ్లాస్ కర్టెన్ జీవితాలను గడుపుతుంటారు
తమ పెదవుల కొమ్మలపై మాటల కోయిలను
వదులుకుంటూ గుప్పెడు గింజల కోసం రోజంతా గోస పడ్తారు

వారు ఆలి పుస్తెలమ్ము కొని గిరి గిరి ల చుట్టూ భూమిలా
గిర్రున తిరుగుతారు
వాళ్ల జీవితాలు వెన్నెల మాయమైన
చిక్కటి అమావాస్య
నిత్యం వాళ్ల ఎదలు గాయాల గేయాలై
ఆకలి హార్మోనియం పై పాడ్తూనే ఉంటాయి

వాళ్లకు బతుకు సమరం తప్ప సరిహద్దు సమరాలు తెల్వవు
వాళ్లకు ఆకలి గంటలు తప్ప మతాల మధ్య మంటలు రాజేయడం
అసలే తెలియవు
స్వేచ్ఛా పావురాలు ఎగిరి ఏడు దశాబ్దాలు
దాటినా వారి మొఖాలు ఎండిన ఏటిగడ్డే
ఇప్పుడు దేశంలో ఆకలి పై యుద్ధపు సర్క్యులర్ ను జారీ చేయాలి

**తాటిపాముల రమేశ్ ( తార )**
**7981566031వరంగల్**

# జలాంతర్గామి శక్తికి మూలస్తంభం ఐ.ఎన్.ఎస్. వీరబాహు

**మే 19...ఐ.ఎన్.ఎస్. వీరబాహు అధికారికంగా ప్రారంభం అయిన దినం**



1971 మే 19న భారతీయ నౌకాదళ చరిత్రలో ఒక కీలక ఘట్టం ఆవిర్భవించింది. ఆ రోజున విశాఖపట్నం తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంలో "ఐ.ఎన్.ఎస్. వీరబాహు" అనే ప్రత్యేకమైన జలాంత ర్గాముల స్థావరం అధికారికంగా ప్రారంభ మైంది. ఇది భారతదేశ జలాంతర్గామి దళానికి ఒక శక్తివంతమైన కేంద్రంగా మారింది. సబ్‌మెరిన్ శక్తిని పెంచేందుకు దేశం చేసిన మొదటి ఘట్ట ప్రయత్నాల్లో ఇది ప్రముఖంగా నిలిచింది. ఈ సంఘటన పూర్వా పరాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. 1960ల చివరి నాటికి సముద్ర రక్షణలో వ్యూహాత్మక పరంగా జలాంతర్గాముల ప్రాముఖ్యత పెరుగు తోందని భారత నౌకాదళం గుర్తించింది. సముద్రపు లోతుల్లో శత్రువుల కదలికలను గుర్తించి, వారిపై అకస్మాత్తుగా దాడి చేయగల సామర్థ్యం జలాంతర్గాముల ప్రత్యేకత. దీంతో 1967లో రష్యా నుండి తొలిసారి ఐ.ఎన్.ఎస్. కల్వరి అనే జలాంతర్గామిని భారత నౌకాదళం పొందింది. ఈ సంఘటన దేశానికి సముద్ర లోతుల్లో కూడా రక్షణ కవచాన్ని అందించే దిశగా వేసిన మొదటి అడుగు. తరువాత మరిన్ని జలాంతర్గాములు భారత నౌకాదళంలో చేరినప్పుడు, వాటి నిర్వహణ, మరమ్మతులు, సిబ్బంది శిక్షణకు ప్రత్యేక స్థావరం అవసరమైంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కేంద్రంలో "ఐ.ఎన్.ఎస్. వీరబాహు" స్థాపించ బడింది. వీరబాహు అంటే ధైర్యవంతుని భుజం. భారత పురాణాలలో శివుని కుమారుడు కార్తికేయుడికి వీరబాహు అనుచరుడిగా ప్రముఖమైన పాత్ర ఉంది. అతడి ధైర్యాన్ని, నిస్సహాయులను కాపాడే శక్తిని సూచించేలా ఈ స్థావరానికి ఆ పేరును ఇచ్చారు. ఇది నౌకాదళ ధైర్యం, సామర్థ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తోంది. ప్రారంభ దశలో ఈ స్థావరం 8వ జలాంతర్గామి స్క్వాడ్రన్‌కు మద్దతు కేంద్రంగా పనిచేసింది. జలాంతర్గాములకి అవసరమైన మరమ్మతులు, లాజిస్టిక్ మద్దతు, సిబ్బందికి వసతి, శిక్షణ తదితర సౌకర్యాలన్నింటినీ ఇది సమకూర్చింది. ఆ కాలంలో ఈ స్థావరం కమాండింగ్ ఆఫీసర్‌కి 8వ స్క్వాడ్రన్ కమాండ్ బాధ్యతలు కూడా ఉండేవి. కాలక్రమేణా, జలాంతర్గాముల సంఖ్య పెరిగిన వెంటనే స్థావరం నిర్వహణ అధికారం "కెప్టెన్ సబ్‌మెరైన్స్" నుండి "కమోడోర్ సబ్‌మెరైన్స్"కి, ఆ తర్వాత 1997లో "కమోడోర్ కమాండింగ్ సబ్‌మెరైన్స్ (ఈస్ట్)"గా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం తూర్పు నౌకాదళంలోని అన్ని జలాంతర్గాముల కార్యకలాపాలు ఈ స్థావరంలోనే సంచాలితమవుతున్నాయి. 1971లో స్థాపితమైన ఐ.ఎన్.ఎస్ వీరబాహు అదే ఏడాది జరిగిన భారత్%-%పాకిస్తాన్ యుద్ధంలో కీలకమైన మద్దతు కేంద్రంగా పనిచేసింది. ఐ.ఎన్.ఎస్. కురుసురా వంటి జలాంతర్గాములు వీరబాహు ఆధ్వర్యంలో యుద్ధంలో పాల్గొని దేశ రక్షణలో విశేష కృషి చేశాయి. నేడు భారత నౌకాదళం అణు సబ్‌మెరిన్‌ల వంటి అత్యాధునిక నౌకాశక్తిని కలిగి ఉండడంలో వీరబాహు లాంటి స్థావరాలే బలమైన పునాది అయ్యాయి. ఈ స్థావరం కేవలం జలాంతర్గాములకు మద్దతు ఇవ్వడమే కాదు, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ, లాజిస్టిక్స్ వంటి అనేక విభాగాల్లో నిపుణులిని తయారుచేసే కేంద్రంగా మారింది. ఇది తూర్పు తీరానికి ఒక రహస్య రక్షణ గోడగా నిలుస్తోంది. జలాంతర్గామి విభాగంలో పని చేసే ప్రతి నావికుడికి ఇది ఒక గౌరవప్రదమైన గుర్తింపు స్థావరంగా ఉంది. ఐ.ఎన్.ఎస్ వీరబాహు స్థాపనతో భారతీయ నౌకాదళం సబ్‌మెరిన్ శక్తిలో నూతన శకాన్ని ప్రారంభించింది. ఇది సముద్ర తీరాలపై కాకుండా, సముద్రపు లోతుల్లోనూ భారత స్వతంత్రతను పరిరక్షించే సంకేతంగా నిలిచింది. జలాంతర్గామి శక్తి వికాసానికి, శిక్షణా నైపుణ్యాల అభివృద్ధికి ఇది ఒక ఆధార బలమైన కేంద్రంగా కొనసాగుతోంది. దేశ రక్షణ వ్యూహాలలో కీలకమైన ఈ స్థావరం భవిష్యత్తులో మరింత శక్తిమంతమైన సబ్‌మెరిన్ శకటానికి దారి చూపిస్తోంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**జర్నలిస్ట్ కాలమిస్ట్ 9440595494**

# మహాత్ముని హత్య సంఘటన పూర్వాపరాలు

నాథూరామ్ గాడ్సే (మే 19, 1910 – నవంబరు 15, 1949) గాంధీని హత్య చేసిన వారిలో ప్రధాన పాత్రధారుడు. గాంధీని హత్య చేసిన వ్యక్తిగా గాడ్సే ప్రపంచ వ్యాప్తంగా చిర పరిచితుడు. ఆయన మహారాష్ట్రలోని పూనే జిల్లా బారామతి పట్టణంలో జన్మించాడు. ఆయన తల్లి పేరు లక్ష్మి, తండ్రి పేరు వినాయక్ వామన్ రావు గాడ్సే. మొదట్లో గాంధీని అభిమానించే వాడు. తరువాత గాంధేయవాదం నుండి విడిపోయి ఆర్.ఎస్.ఎస్.లో చేరాడు. 1948లో పూనా నుండి ప్రచురించ బడిన హిందు మహాసభ వారి హిందూ రాష్ట్ర అనే వారపత్రికకు సంపాద కుడుగా పనిచేసాడు. గాడ్సే గాంధీని హతమార్చడం వెనక భారత్ – పాకిస్తాన్ విభజన ప్రధానాంశ నేపథ్యం ఉంది. సంబంధిత పూర్వా పరాలను చూస్తే...స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూ – ముస్లిం విద్వేషాలను నివారించడానికి పరిమిత మయ్యాయి. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధాన మంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ – ముస్లింల మధ్య మరింత చిచ్చు రాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. విభజన జరిగితేనే అల్లర్లు సమసి పోతాయని వారు భావించారు. దేశ విభజనో..అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపు నివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. దేశ విభజన ప్రతిపాదన, దానికి వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లు, అవి దారితీసిన ఉద్రిక్తతలు, మత ఘర్షణల ఫలితంగా అనూహ్యామైన రీతిలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. నాటి పాలక వ్యవస్థ పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమ ప్రాంతానికి పంప బడ్డాయి. తూర్పు ప్రాంతంలో కల్లోలాలను అదుపు చేసే భారం గాంధీ పై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలు లలో పెద్దఎత్తున సంభవించిన వలసల వల్ల మత కలహాలు, మారణ కాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ – పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది.





ముస్లిము లందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయిలోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి మింగుడు పడని అంశంగా మారింది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిని 55 కోట్లు రూపాయలను ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై పాకిస్తాన్ యుద్ధం చేస్తే యుద్ధానికి ఉపయోగ పడుతుందని సర్దార్ పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కాని అలా కాకుంటే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీ గాంధీజీ అభిప్రాయం. జనవరి 12, 1948 రోజు సాయంత్రం తన రోజువారీ ప్రార్థన సమావేశంలో, మరుసటి రోజు ఉదయం నుండి ఆమరణ ఉపవాసం కూర్చుంటానని గాంధీ ప్రకటించారు. 1948 జనవరి 13న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు గాంధీజీ రెండు డిమాండ్లతో నిరాహార దీక్షలో కూర్చున్నారు. మొదటి డిమాండ్ పాకిస్తాన్‌కు భారత్ విభజన ఒప్పందంకు సంబంధించిన మిగిలిన రూ.55 కోట్లు ఇవ్వాలి. రెండోది ఢిల్లీలో ముస్లింలపై జరుగుతున్న దాడులు ఆగాలి. దీనికి ముందు గాంధీ తన రోజువారీ పనులను పూర్తి చేశారు. నెహ్రూ, పటేల్, ఆజాద్‌లతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపారు. అలా ఆయన ఢిల్లీలో తన జీవితం లో చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు భారత ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు 55 కోట్ల డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. 1948 జనవరి 18న ఒక శాంతి కమిటీ ఏర్పాటైంది. ముస్లింలు ఢిల్లీలోని తమ ఇళ్లలోకి వెళ్లవచ్చని, హిందువులు, సిక్కుల ఆక్రమణ నుంచి మసీదులను విడిపిస్తామని, అక్రమ కబ్జాల నుంచి ముస్లింల ప్రాంతాలను విడిపిస్తామని, ఇళ్ల నుంచి భయపడి వెళ్లిపోయిన ముస్లింలు తిరిగి రావడానికి హిందువుల నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆ కమిటీ మహాత్మా గాంధీకి హామీ ఇచ్చింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయనవద్ద ప్రమాణం కూడా చేశారు. జనవరి 18న మధ్యాహ్నం 12.45కు మౌలానా ఆజాద్ ఇచ్చిన నారింజ రసం తాగిన మహాత్మా గాంధీ తన నిరాహార దీక్షను విరమించారు. కాని ఈ వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదుల ద్వేషం బలపడింది. మత ప్రాతిపదికన పాకిస్తాన్ ప్రత్యేక దేశం ఏర్పాటుకు గాంధీ వ్యతిరేకిస్తున్నారని ముస్లింలు భావించగా, ముస్లింల వేధింపులపై ప్రతీకారం తీర్చుకు నేందుకు గాంధీ తమకు అడ్డుపడు తున్నాడని హిందు తీవ్రవాదులు భావించారు. ఈ నేపథ్యంలో గాంధీ హత్యకు దారితీసింది హిందు–ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదన బలంగా ఉంది. ఈ క్రమంలోనే నాథూరామ్ గాడ్సే పథకం ప్రకారం 1948 సంవత్సరం జనవరి 30వ తేదీ నాడు బిర్లా మందిర్ ప్రార్థన మందిరం మైదానం లో హత్య చేయడం జరిగిందని స్పష్టమయింది. నాథూరాం గాడ్సే నారాయణ్ ఆప్తే, గోపాల్ గాడ్సే మరి కొందరు సహాయంతో గాంధీని హత్య చేశాడు. హత్య చేసిన తరువాత పారిపోకుండా ఘటనా స్థలంలోనే పోలీసులకు లొంగి పోయాడు. గాడ్సేని హర్యానాలోని అంబాలా జైలులో ఉరి తీశారు. "గాంధీ సమ్మతితో కాంగ్రెస్ లోని అగ్రనేతలు అంతా కలిసి దేశాన్ని చీలికలు – పేలికలుగా మార్చారని, దేశ విభజనకు సమ్మతి తెలిపి పెద్ద కుమారుడు వంటి గాంధీ భారత దేశానికి ద్రోహం చేయడం ద్వారా ఆయన తన ధర్మాన్ని నెరవేర్చడం లో ఘోరంగా విఫలం అయ్యాడని, అన్ని అంశాలు పరిగణన లోకి తీసుకున్న తర్వాత నే నేను తుది నిర్ణయానికి వచ్చానని, అందుకే తానే గాంధీని కాల్చి చంపానని"... గాడ్సే కోర్టులో వివరించాడు. స్వతంత్ర భారత దేశంలో ఉరితీయ బడిన మొదటి వ్యక్తిగా గాంధీని చంపిన నాథురాం వినాయక్ గాడ్సే చరిత్రలో నిలిచి పోయాడు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

## పాటిగడ్డ తండాలో తాగునీటి కోసం
# గిరిజనుల ఇక్కట్లు



**-మిషన్ భగీరథ నీళ్ళ ఊసే లేదు..?**
**-గుంతలు తీసి వదిలేశారు**

**వనపర్తి ప్రతినిధి, మే18 (నినాదం న్యూస్)** బిందెడు నీటి కోసం గిరిజనులు అష్టకష్టాలు పడుతున్నారు. దాహార్తిని తీర్చండి మేడం అంటూ పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పాటిగడ్డ తాండ గ్రామ పంచాయతీలో మంచినీటి కోసం గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరవై రోజులుగా తండా లోని ఒక వార్డులో త్రాగు నీళ్ళు రాక తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కుంటున్నారని తండా వాసులు వాపోతు న్నారు. వార్డులో ముప్పై ఇళ్లకు పైగా ఉన్నాయని, వంద మంది గిరిజనులం నివసిస్తున్నామని అన్నారు. తాగునీటి కోసం తల్లీ బిడ్డలమంతా పొలాలకు వెళ్ళి నీళ్ళు తెచ్చుకునే పరిస్థితి నెలకొన్నదన్నారు. ఇరవై రోజుల క్రితం ఎంపీడీఓ శంకర్ కు వినతిపత్రం అందజేశామని, అయినా సమస్యకు పరిష్కార మార్గం చూపడం లేదన్నారు. గుక్కెడు నీటి కోసం గిరిజన తండాలు అల్లాడుతున్నాయని, బిందెడు నీటి కోసం గిరి పుత్రులు పరుగులు పెడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. నెల రోజుల నుండి నీళ్ల కోసం నానా తంటాలు పడుతున్నా తండాకు మిషన్ భగీరథ నీళ్ళు రాకపోవడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన బోరు మోటార్ ఉన్నా పైపుల సమస్య ఉందని, ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. పైపుల కోసం గుంతలు తీసి వదిలేశా రని, పరిష్కారం చూపాలన్నారు.

## సంగీత, సాహిత్య, సంఘ సంస్కరణల
# సమన్వయ రూపం... బెంగుళూరు నాగరత్నమ్మ

**మే 19...నాగరత్నమ్మ వర్ధంతి**

బెంగుళూరు నాగరత్నమ్మ (1878 నవంబర్ 3 1952 మే 19) భారతీయ సంగీత చరిత్రలో మాత్రమే కాదు, సాంస్కృతిక, సాహిత్య, సమాజోద్ధరణ రంగాల్లోనూ ఒక గొప్ప పథదిశ చూపిన మహిళ. పురుషాధిక్యత గల సమాజంలో, ఓ దేవదాసీగా పుట్టిన ఆమె, సంగీతంలో పరిపక్వత, సాహిత్యంలో స్పష్టత, సమాజ సేవలో స్పృహతో అద్భుత మార్గాన్ని రూపొందించుకుంది. ఆమె జీవిత గాధ ఒక చైతన్య గాధగా, స్త్రీ శక్తికి ప్రతీకగా నిలిచింది. నాగరత్నమ్మ 1878లో మైసూరు సమీపంలోని నంజన గూడులో జన్మించారు. ఆమె తల్లి పుట్టలక్ష్మి, మైసూరు రాజాస్థానంలో గాయనిగా గుర్తింపు పొందిన దేవదాసీ. చిన్న వయసులోనే నాగరత్నమ్మ సంగీతం, నాట్యం, భాషలపై మక్కువ చూపారు. సంస్కృతం, తెలుగు, తమిళం, కన్నడ, ఆంగ్ల భాషల్లో ఆమెకు ప్రావీణ్యం ఉండటం వలన ఆమె వ్యక్తిత్వంలో ఒక సార్వభౌమత్వ భావన కుదిరింది. సంగీతంలో మునుస్వామప్ప వద్ద శిక్షణ పొందిన ఆమె, త్యాగరాజు సంప్రదాయాన్ని హృదయ పూర్వకంగా అనుసరించారు. చిన్న వయసులోనే వేదికలపై ఆమె గానం ప్రజల్లో భావోద్వేగాన్ని రేకెత్తించింది. ఆమె హరికథ లోనూ అనుపమమైన ప్రతిభ కనబరిచారు. రాజమహేంద్ర వరములో శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి తొడగిన గండ పెండేరము, 1949లో గృహలక్ష్మి స్వర్ణ కంకణము గ్రహించడము ఆమె ప్రతిభకు తార్కాణములు. నాగరత్నమ్మ సాధించిన గొప్ప విజయాల్లో ఒకటి తిరువైయూరులో



త్యాగరాజ మహర్షి సమాధిని పునర్నిర్మించడం. సమాధి శిథిలావస్థలో ఉండడాన్ని చూసి ఆమె చలించారు. 1921లో తన స్వంత ధనంతో అక్కడ ఆలయం నిర్మించి, త్యాగరాజు పట్ల తన భక్తిని క్రియాత్మకంగా చాటారు. అప్పటిదాకా మహిళలకు త్యాగరాజ ఆరాధనలో ప్రవేశం లేని పరిస్థితిని ఆమె ధైర్యంగా ఎదుర్కొని మహిళా కళాకారులకు సమాన అవకాశాల దారి తీశారు. ఆమె ఈ చర్య ద్వారా సంగీతంలో మహిళల అస్తిత్వానికి మార్గం వేసింది. సాహిత్య రంగం లోనూ ఆమె విప్లవాత్మకంగా వ్యవహరించారు. ముద్దుపళని రచించిన "రాధికా సాంత్వనం" అనే శృంగార కావ్యాన్ని 1910లో తిరిగి ప్రచురించడం ఆమె సాహసానికి నిదర్శనం. అప్పటి వరకు శృంగారాన్ని మహిళల అభివ్యక్తిగా గుర్తించకుండా, అసభ్యతగా కొట్టిపారేసిన సమాజానికి ఆమె నిలదీసిన శబ్దమిదే. ఆమె ఈ ప్రచురణపై విమర్శలు వచ్చినప్పటికీ, ఆమె దృఢంగా "ఇది సాహిత్య అభివ్యక్తి స్వేచ్ఛపై పునాదిగా నిలుస్తుంది" అన్నారు. ఆమె దృక్పథం పురుషాధిక్యతను ప్రశ్నించింది, మహిళల ఆలోచనా స్వాతంత్ర్యానికి బలమిచ్చింది. సమాజ సేవలో ఆమె చేపట్టిన కార్యాలు దేవదాసీ వ్యవస్థలో బాధిత మహిళల హక్కుల కోసం నిరంతర పోరాటంగా నిలిచాయి. మద్రాసు ప్రెసిడెన్సీలో దేవదాసీల సంఘానికి తొలి అధ్యక్షురాలిగా ఆమె ఎన్నుకోబడ్డారు. ఈ పాత్ర ద్వారా ఆమె బాధిత దేవదాసీ స్త్రీల జీవితాల్లో వెలుగు నింపేందుకు పాటుపడ్డారు. తాను సంపాదించిన సంపదను ఆర్థికంగా వెనుకబడిన వారికోసం వినియోగించడంలో ఆమె ఎటువంటి వెనుకంజ వేసింది లేదు. 1952 మే 19న నాగరత్నమ్మ త్యాగరాజుని తలుచుకుంటూ తుదిశ్వాస విడిచారు. ఆమె కోరిక మేరకు ఆమె సమాధి త్యాగరాజ ఆలయానికి ఎదురుగా నిర్మించారు. ఆమె సమాధి స్థలం నేడు సంగీత ప్రియులకు త్యాగరాజు సమాధితోపాటు మరొక పుణ్య స్థలంగా మారింది. బెంగుళూరు నాగరత్నమ్మ జీవితం ఒక చరిత్ర ు సంగీతానికి, సాహిత్యానికి, స్త్రీ హక్కులకు మధ్య అద్భుతమైన సంధి. ఆమె గాత్రం అనురాగానికి ప్రతిరూపమైతే, ఆమె కలం స్వేచ్ఛకు అర్థం. ఆమె నడక నిరంకుశ సమాజంపై ప్రశ్న. ఆమె జీవితం, సమాజంలోని ప్రతి మహిళకు తన అభిమతాన్ని నిర్భయంగా ప్రకటించే స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆమె పేరు కేవలం సంగీతంలో కాదు ు అభివ్యక్తి స్వేచ్ఛ, స్త్రీ సాధికారత చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయింది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్...9440595494**

## ఆహారపు అలవాట్లతో
# పేగు సంబంధ వ్యాధులు

**(19 మే "ప్రపంచ ప్రేగు వాపు (తాపజనక) వ్యాధుల దినం" సందర్భంగా)**


ప్రపంచవ్యాప్తంగా "ప్రేగు వాపు సంబంధ వ్యాధులు" లేదా "ఇన్‌ఫ్లమేటరీ బొవెల్ డిసీజెస్" క్రమంగా పెరగడం ఒక ప్రజారోగ్య హెచ్చరికగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యమైన ప్రేగు వాపు వ్యాధుల్లో "అల్సరేటివ్ కోలిటిస్", "క్రోన్స్ వ్యాధి" వస్తాయి. ఈ ప్రేగు సంబంధ వ్యాధుల బారిన పడడంతో కుటుంబాలు ఆర్థిక పతనం కావడమే కాకుండా దీర్ఘకాలిక చికిత్సల అవసరం అవుతాయి. పాశ్చాత్య దేశాల్లో ఆహారపు అలవాట్ల కారణంగా అధికంగా నమోదు అవుతున్న ప్రేగు వాపు వ్యాధులు నేడు ఆసియా దేశాలకు కూడా క్రమంగా విస్తరించడం గమనిస్తున్నాం. వయో పరిమితులు లేని ఈ వ్యాధులను నిర్లక్ష్యం చేసినా, రోగ నిర్ధారణ ఆలస్యం అయినా ప్రమాదకరంగా మారుతుంది.

**ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం-2025 ఇతివృత్తం:**

ప్రేగు వాపు సంబంధ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 19 మే రోజున "ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం" లేదా "వరల్డ్ ఇన్‌ఫ్లమేటరీ బొవెల్ డిసీజ్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం ఇతివృత్తంగా "సరిహద్దులు లేని ప్రేగు వాపు వ్యాధులు : అపోహలను దాటుతూ నిశ్శబ్దాన్ని ఛేదించి అవగాహన పెంచుకుందాం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రారంభంలోన రోగ నిర్ధారణ చేసుకోవడం ఒక ఉత్తమమైన మార్గంగా నిలుస్తుంది. అన్ని అపోహలను అధిగమించి పది మందిలో ప్రేగు వాపు వ్యాధుల పట్ల చర్చించుకోవడం వల్ల అవగాహన పెరుగుతుంది.

**ప్రేగు వాపు వ్యాధులకు కారణాలు,**
**రోగ లక్షణాలు, నివారణ మార్గాలు:**

సాధారణంగా మనం తీసుకునే ఆహారమా మన ఆరోగ్యానికి లేదా అనారోగ్యానికి కారణంగా నిలుస్తుంది. కొవ్వులు, చక్కెరలు, రిఫైన్డ్ పిండి పదార్థాలు, తీపి శీతలపానీయాలు, జంతు సంబంధ ఆహారాలు, ఆల్కహాల్ సేవనం, నిల్వ ఉంచడానికి లేదా రంగులు రావడానికి ఆహార పదార్థాల్లో కలిపే రసాయాలు అతిగా వాడడం, అధిక కారం ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ప్రేగు వాపు వ్యాధులు పెరుగుతాయి. తాజా పండ్లు, మొలకలు, కూరగాయలు, పీచు పదార్థాలు, అధికంగా నీరు తాగడం, కలిగిన ఆహార పదార్థాలు ఆరోగ్య ప్రదాయినిలుగా నిలుస్తాయి. ప్రేగు వాపు



వ్యాధుల లక్షణాల్లో ప్రేగుల్లో అల్సర్లు లేదా పుండ్లు ఏర్పడడం, మలంలో రక్తం పడడం, బరువు తగ్గడం, కడుపు నొప్పి, దీర్ఘకాలం పాటు విరోచనాలు కావడం, అలసట, ప్రేగు గోడల కణజాలం వాపు కనిపించడంతో లాంటివి కనిపిస్తాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. మన జీవనశైలి మన రోగ నిరోధకతను ప్రభావితం చేస్తుంది. రోగ చికిత్స కన్న రోగ నివారణే మిన్న అనే నినాదం మన నిత్య మంత్రం కావాలి. ప్రేగు పడవాపు వ్యాధుల కట్టడికి ఆహార నియమాలను పాటిస్తూ, దురలవాట్లకు దూరంగా ఉంటూ సుఖ జీవనయానం చేయాలి. ఆరోగ్యకర పౌర సమాజ స్థాపనకు మన వంతు బాధ్యతలను నిర్వహించాలి.

**-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## శ్రీశైలం దేవస్థానంలో ఎస్సీ రిజర్వేషన్లు..

# సరిగ్గా అమలు చేయండి

**నంద్యాల, (నినాదం న్యూస్):** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు ఈవో పరిపాలన భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉద్యోగ నియమకాలు, పదోన్నతులు, షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల అమలు తీరు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి నిర్వహణలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలును సమీక్షించారు. దేవస్థాన కార్యాలయంలోని సమీక్షా సమావేశం పరిపాలన భవనంలో జరిగిన ఈ సమీక్షలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాస రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి డి.నాగజ్యోతి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి యం.చింతామణి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేవస్థానంలో 148 మంది షెడ్యూల్డ్ కులాల సిబ్బంది పనిచేస్తున్నట్లు, అందులో శాశ్వత సిబ్బంది 32 మంది, ఒప్పంద సిబ్బంది 50 మంది, పొరుగుసేవల సిబ్బంది 66 మంది ఉన్నట్లు తెలిపారు. మొత్తం 32 మంది



శాశ్వత సిబ్బందిలో సహాయ కార్యనిర్వహణాధికారులు 2, పర్యవేక్షకులు -3, సీనియర్ అసిస్టెంట్లు -1, జూనియర్ అసిస్టెంట్లు -2, రికార్డు అసిస్టెంట్లు -9, నాల్గవ తరగతి సిబ్బంది - 14 మంది ఉన్నారని అన్నారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేవస్థానంలో గల ఉద్యోగ నియామకాలు, పదోన్నతులలో రిజర్వేషన్ విధానాన్ని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలిన అధికారులను ఆదేశించారు. దేవస్థానానికి సంబంధించిన చారిత్రక శాసనాలను, విశేషాలను, తామ్రశాసనాలను ప్రతి ఒక్క భక్తుడు చూసేందుకు వీలుగా ఒక మ్యూజియం ఏర్పాటు చేయడానికి తాను కూడా కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. నంద్యాల జిల్లాలో షెడ్యూల్డ్ సామాజికవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వారు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి పథకాలపై నంద్యాల జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థల వారితో సమీక్షించారు. అనంతరం అటెండరు స్థాయినుంచి రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన జె.వి. నరసింహులు, ఇ. మధుసూదన్, బి. చిన్న, సి.హెచ్. విమల, వై.జ్యోతి, కె. రాధమ్మ వారికి కార్యదర్శి చేతుల మీదుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. శ్రీశైలంలో దళితులకు జీవనోపాధి కోసం దుకాణాలు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎస్సీ కమిషన్ కార్యదర్శి కి దళిత సంఘాల నాయకులు ఆనంద్, వై. ఆశీర్వాదం, దారి వేముల శ్రీనివాస్, ఇషాక్, మయూరి, చంటి వినతిపత్రాలను అందజేశారు.

## బావిలోకి దూసుకెళ్లిన కారు..

**• ముగ్గురు కర్ణాటక వాసులు మృతి**



**అమరావతి, (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. జిల్లాలోని పీలేరు మండలం బాలమువారిపల్లి వద్ద కారు అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కర్ణాటక రాష్ట్రం చింతామణికి చెందిన లోకేష్, శివన్నర, సునీల్,తిప్పారెడ్డి, గంగులయ్య, అనే వ్యక్తులు పీలేరులో జరుగుతున్న క్యాటరింగ్ పనులకు బయలు దేరారు. ఆదివారం తెల్లవారుజామున వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి వ్యవసాయ పొలాల్లో ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో శివన్న, గంగులయ్య, లోకేష్ మృతి చెందగా సునీల్, తిప్పారెడ్డి ప్రాణాలతో బయటపడ్డారు. పీలేరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం ఘటనపై సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ విచారం




**అమరావతి, (నినాదం న్యూస్):** హైదరాబాద్‌లోన గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదంలో మొత్తం 17 మంది మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు సంతాపం, దిగ్భ్రాంతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆదివారం తెల్లవారుజామున మీర్‌చౌక్‌లోని గుల్జార్‌హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో 17 మంది మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపుచేశారు. గాయపడినవారిని మలక్‌పేట యశోద, హైదర్‌గూడ అపోలో, డీఆర్‌డీఎల్ అపోలో, ఉస్మానియా, నాంపల్లి కేర్ హాస్పిటల్లకు తరలించారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు మరణించగా, మిగిలినవారు దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు.

**మృతులు..**

అగ్నిప్రమాదంలో మరణించినవారిని ఆరుషి జైన్ (17), శీతల్ జైన్ (37), సుమిత్ర (65), మున్ని బాయి (72), ప్రథమ్ (13), అభిషేక్ మోడీ (30), రాజేంద్ర కుమార్ (67), ఇరాజ్ (2), ప్రియాన్ష్ (6), హర్షలి గుప్తా (7), ఇదిక్కి (4), అన్య (3), పంకజ్ (36), వర్ష (35), రజని అగర్వాల్ (32), రిషభ్ (4), ప్రీతం అగర్వాల్ (1)గా గుర్తించారు.

## ఏపీకి కర్ణాటక ప్రభుత్వం ఆరు కుంకీ ఏనుగుల బహూకరణ

**అమరావతి, (నినాదం న్యూస్):** ఏపీకి కర్ణాటక ప్రభుత్వం ఆరు కుంకీ ఏనుగులను బహూకరించనుంది. ఈ నెల 21వ తేదీన బెంగళూరులోని వాటిని ఏపీకి అప్పగించనుంది కర్ణాటక. దీనికోసం బెంగళూరులోని విధానసౌధ వద్ద ఓ భారీ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే హాజరుకానున్నారు. ఏపీ తరఫున అటవీ మంత్రిత్వ శాఖను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇందులో పాల్గొననున్నారు. ఆయన సమక్షంలో కర్ణాటక ప్రభుత్వం ఈ ఆరు ఏనుగులను అప్పగించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు మంత్రి ఈశ్వర్ ఖండ్రే వెల్లడించారు. రంజన్, దేవా, మాస్తి, కరుణ, కృష్ణ, అభిమన్యు అనే ఏనుగులు కర్ణాటక నుంచి ఏపీకి రానున్నాయి. రంజన్, దేవా, మాస్తి, కరుణ ఏనుగులను కొడగు జిల్లాలోని దుబారె ఎలిఫెంట్ క్యాంప్ నుంచి తరలించనున్నారు. కృష్ణ, అభిమన్యును శివమొగ్గ జిల్లాలోని సక్రెబైలు నుంచి తీసుకొస్తారు. తొలుత వాటిని చిత్తూరుకు తరలిస్తారు. ఇవన్నీ కూడా కుంకీ ఏనుగులు. అంటే- ఇతర ఏనుగుల గుంపును ఇవి నియంత్రించగలుగుతాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అటవీ ఏనుగులు తరచూ జనావాసాల్లోకి రావడం పంట పొలాలను ధ్వంసం చేస్తోన్న నేపథ్యంలో.. వాటిని నియంత్రించడానికి ఈ కుంకీ ఏనుగులను ఏపీ ప్రభుత్వం తీసుకుని రానుంది. ఈ ఏనుగులతో పాటు వాటి మావటులు ఏపీకి వస్తారు. కొద్దిరోజుల పాటు ఇక్కడే ఉంటారు. ఇక్కడి వాతావరణానికి అలవాటు పడటం, ఆ ఏనుగుల గురించి అటవీ సిబ్బంది, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిన తరువాత వాళు మళ్లీ స్వరాష్ట్రానికి తిరిగి వెళ్తారని తెలుస్తోంది. ఏనుగుల గుంపు జనావాసాలకు తరలిరావడం కర్ణాటకలో కూడా సర్వ సాధారణమే. చామరాజనగర, కొడగు, హసన్, మైసూరు, చిక్ మగళూరు వంటి జిల్లాల్లో అవి తరచూ గ్రామాలు, పంటపొలాలపై దండెత్తుతుంటాయి. అలాంటి సమస్య ఇక్కడా ఉన్నప్పటికీ- కర్ణాటక ప్రభుత్వం కుంకీ ఏనుగులను ఏపీకి తరలించడం పట్ల విమర్శలు తలెత్తుతున్నాయి. గత ఏడాది ఆగస్టు 8వ తేదీన పవన్ కళ్యాణ్.. బెంగళూరులో సిద్ధరామయ్య, మంత్రి ఈశ్వర్ ఖండ్రేలను కలిసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని అటవీ సిబ్బందికి, ఏనుగులను నియంత్రించే కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలని అప్పట్లో కోరారు. సెప్టెంబర్ 27వ తేదీన ఈశ్వర్ ఖండ్రే కూడా విజయవాడలో పవన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏనుగుల అప్పగింతకు సంబంధించి ఈ రెండు రాష్ట్రాల మధ్య అవగాహన ఒప్పందం కుదరింది.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్టు..



**గుంటూరు, (నినాదం న్యూస్):** రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచీ బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు కాలం కలిసి రావడం లేదు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న నందిగం సురేశ్ తాజాగా బెయిల్ రావడంతో కాస్త రిలాక్స్ అవుతున్నారు. ఇలాంటి సమయంలో మరోసారి ఆయనపై ఇంకో కేసు నమోదు చేసిన పోలీసులు ఇవాళ ఏకంగా అరెస్టు కూడా చేశారు. దీంతో వైసీపీ నేతల వరుస అరెస్టుల క్రమంలో ఇది కూడా చేరిపోయింది. గుంటూరు జిల్లా ఉద్దండరాయుని పాలానికి చెందిన టీడీపీ కార్యకర్త ఇసకపల్లి రాజుపై నిన్న రాత్రి వైసీపీ నేత నందిగం సురేశ్ దాడికి పాల్పడ్డారు. సోదరుడు ప్రభుదాస్, బంధువులతో కలిసి టీడీపీ కార్యకర్తపై ఆయన దాడి చేసారని పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో వెంటనే కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు.. ఇవాళ మధ్యాహ్నం ఉద్దండరాయుని పాలెంలో వైసీపీ నేత నందిగం సురేశ్ ను అరెస్టు చేశారు.

## అమెరికాకు కొడాలి నాని

**• మెరుగైన వైద్యం కోసం నిర్ణయం**



**అమరావతి, (నినాదం న్యూస్):** వైసీపీ ముఖ్య నేత కొడాలి నాని అమెరికా వెళ్లనున్నారు. కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో నాని ఇబ్బంది పడుతున్నారు. ఈ మధ్య కాలంలోనే ముంబాయిలో గుండెకు శస్త్ర చికిత్స జరిగింది. ఆ తరువాత నాని పూర్తిగా విశ్రాంతిలో ఉన్నారు. ముఖ్యమైన వారు మినహా ఎవరినీ కలవటం లేదు. మాజీ సీఎం జగన్ ఫోన్ ద్వారా పరామర్శించారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న నాని మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా, నాని ఆరోగ్యం నిలకడగా ఉందని పార్టీ నేతలు వెల్లడించారు. మాజీ మంత్రి కొడాలి నాని అమెరికా వెళ్లనున్నారు. తొలుత హైదరాబాద్ లో నానికి వైద్య పరీక్ష లు చేసిన సమయంలో గుండెలో మూడు రక్త నాళాలు పూడుకుపోయినట్లు గుర్తించారు. బైపాస్ అవస రమని నిర్ధారించటంతో ప్రత్యేక విమానంలో ముంబాయికు తరలించారు. అక్కడ ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలోదాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ నిర్వహించారు. సర్జరీ తరువాత పూర్తిగా వైద్యుల పర్యవేక్షణలో ఉంచా రు. ఆ తరువాత నాని కోలుకోవటంతో హైదరాబాద్ వచ్చేసారు. అక్కడే విశ్రాంతి తీసుకుంటున్నారు. రాజకీయ వ్యవహారాలకు పూర్తి దూరంగా ఉన్నారు. మాజీ సీఎం జగన్ ఫోన్ లో నాని ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో నాని ఆరోగ్యం పైన ఆరా తీసారు. నాని కోలుకున్నట్లుగా పార్టీ నేతలు వెల్లడించారు.

## ఏపీలో ఆయుధాగార నిర్మాణానికి నిర్ణయం..



**అమరావతి, (నినాదం న్యూస్):** నాడు రక్షణ అవసరాలకు వినియోగించిన బాడంగి విమానాశ్రయం పునర్నిర్మాణానికి భారత నావికాదళం చర్యలు చేపట్టింది. ఇక్కడి ప్రాంతంలో భూ సర్వే కూడా ప్రారంభించింది. విజయనగరం జిల్లా బాడంగిలోని మినీ విమానాశ్రయంను తిరిగి నిర్మించాలనే ప్రతిపాదనలు కూడా మొదలయ్యాయి. బ్రిటిష్ హయాంలో రక్షణ అవసరాలకు వినియోగించిన ఈ ఎయిర్‌పోర్టును మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని భారత నావికాదళం ఆలోచిస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శత్రు దేశాల ముప్పు ఎదుర్కొనేందుకు మరో నేవీ ఆయుధ కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ ఉన్న ఈ మినీ విమానాశ్రయంను రెండో ప్రపంచ యుద్ధంలో రక్షణ అవసరాలకు వినియోగించే వారు. అనంతరం 1946లో దీన్ని మూసేశారు. తర్వాత దీనిని ఎఫ్‌సిఐ ధాన్యం నిల్వలకు కేంద్రంగా ఉపయోగించుకుంది. ప్రస్తుతం ఈ ఎయిర్‌పోర్టుకు సంబంధించిన భూములు కొంతమేర రైతుల సాగులో కూడా ఉన్నాయి. అప్పట్లో ఆయుధ కేంద్రంగా ఉన్న బాడంగి ఎయిర్‌పోర్ట్ 227 ఎకరాల పరిధిలో ఉండేది. తర్వాత అది నిరుపయోగమైంది. అప్పట్లో ఇక్కడ ఉండే గోడౌన్లు కాలక్రమేణా ధ్వంసం కాగా విమానాలు ల్యాండ్ అయ్యే రన్‌వే మాత్రమే ఇప్పుడు మిగిలి ఉంది. ఎయిర్ పోర్ట్ భూములు కొంత ఆక్రమణలకు గురయ్యాయి. అయితే ఈ ఎయిర్‌పోర్టును పునరుద్ధరిస్తే దీనికి మరింత ప్రాధాన్యం లభిస్తుంది. ఆయుధాలు భద్రపరిచే గోడౌన్లు, బంకర్లను శత్రుదేశాలు గుర్తించకుండా ఉండడానికి ఈ ప్రాంతం అణువైందిగా నేవీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. విశాఖకి చేరువగా ఉన్న ఈ ప్రదేశంలో భారత రక్షణరంగ ఆయుధాగారాన్ని ఏర్పాటు చేయడమే శ్రేయష్కరమని అధికారులు యోచిస్తున్నారు. అలాగే ఫైటర్ జెట్ల ఫైలట్లకు శిక్షణ ఇచ్చేందుకు కూడా బాడంగి విమానాశ్రయం ఉపయోగపడుతుందని నేవీ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఆయుధాగార నిర్మాణానికి సుమారు 2,500 ఎకరాల మేర భూమి అవసరమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వమే భూసేకరణ జరిపి తమకు ఇవ్వాలని నావికాదళం ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తుంది. అందుకోసం ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఎన్ని ఉన్నాయి? ప్రవేట్ భూములు ఎంతవరకు భూసేకరణ జరపాల్సి వస్తుంది అనే కోణంలో రెవెన్యూ అధికారులు సర్వే జరుపుతున్నారు. నావికాదళం నుండి అధికారికంగా పూర్తిస్థాయి కరస్పాండెన్స్ జరిగితే రైతులతో సమావేశాలు నిర్వహించి సమ్మతి తెలుసుకోవలసి ఉందని అధికారులు చెప్తున్నారు. అందుకోసం అధికారులు ఇప్పటికే కసరత్తు చేస్తున్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం..

**• మంత్రి నాదెండ్ల కీలక వ్యాఖ్యలు**



**గుంటూరు, (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలంలో ఉన్న CHCలో వైద్య శిబిరాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు, డబ్బులు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకో లేనివారు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. శిబిరంలో కార్పొరేట్ స్థాయిలో లభించే వైద్య పరీక్షలు, సాధారణ శస్త్ర చికిత్సలు, స్త్రీల ఆరోగ్యం, పిల్లల వైద్యం, చెవి-ముక్కు-గొంతు, కంటి, దంత, గుండె సంబంధిత విభాగాలలో పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 20 మంది నిపుణులైన వైద్యులు, 50 మంది వైద్య సిబ్బంది సేవలందించారని మంత్రి వివరించారు. అంతేకాదు, ఎక్స్‌రే, స్కానింగ్ మిషన్లు, సాంకేతిక సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారు. రాబోయే రోజుల్లో బ్లడ్ బ్యాంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం మానవతా స్పర్శతో కూడిన ప్రత్యేక దృశ్యానికి వేదికైంది. మంత్రి నాదెండ్ల మనోహర్ ఉదయం 10 గంటల నుంచి ఆసుపత్రిలోనే గడిపారు. రాజకీయ అధికారిక కార్యక్రమంలో ఎంతో బిజీగా ఉండే మంత్రి ఒక సాధారణ పౌరుడిలా వైద్య శిబిరంలో సేవలందించారు. ఆసుపత్రికి వచ్చిన ఓపీ (%ూా%) రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం తగిన విభాగ వైద్యుల వద్దకు వారికి స్వయంగా మార్గనిర్దేశం చేశారు. వైద్య పరీక్షలు, చికిత్సల ప్రగతిని స్వయంగా పర్యవేక్షించిన ఆయన, పరీక్షలు పూర్తయ్యాక అవసరమైన మందులు మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా అందించారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..

**• శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం**



**తిరుమల, (నినాదం న్యూస్):** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. వీకెండ్ కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో తిరుమల గిరులు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. మొత్తం 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి కృష్ణతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 87,347 మంది భక్తులు దర్శించుకోగా 39,490 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.13 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు..

**• ఆ మార్గంలో నిలిచిన రాకపోకలు**



**అమరావతి, (నినాదం న్యూస్):** రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత కొన్ని రోజుల నుంచి వాతావరణంలో భిన్నమైన వాతావరణం నెలకొంటుంది. పగలంతా ఎండలు దంచికొట్టగా.. సాయంత్రం కాగానే భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో ఏపీలో ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షాపు నీరు ఇళ్లలోకి చేరిపోయింది. కొన్ని కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఈ భారీ వర్షాల నేపథ్యంలో కర్నూలు జిల్లా హాలహర్వి మండలం చింతకుంట గ్రామ శివారులో కత్రవంక వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వాగు ఉధృతి పెరగడంతో ఆంధ్రప్రదేశ్ -కర్ణాటక రాష్ట్రాలకు రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఇటీవల ఎగువన భారీ వర్షం కురవడంతో వాగు ఉప్పొంగుతుంది. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా.. చింతకుంటలో తాత్కాలిక వంతెన ఏర్పాటు చేశారు. వంతెనపై నీటి ప్రవాహం పెరగడంతో ఒకటి, రెండు రోజులపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## కంప్లైంట్ తీసుకోవడం సంగతి దేవుడెరుగు..

**• తిరిగి బాధితులపై కేసులు పెట్టడమేంటి?..**

**• సర్కార్‌పై జగన్ ఫైర్**



**అమరావతి, (నినాదం న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో జేమ్స్ అనే దళిత విద్యార్థిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. స్వయంగా అదే కాలేజీకి కొందరు విద్యార్థులు అతికిరాతకంగా దాడి చేశారు. జేమ్స్‌ను తిరుచానూరు సమీపంలోని ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి చేతులు, కాళ్లు కట్టేసి చిత్రహింసలకు గురిచేశారు. ముఖంపై మూత్రం పోశారు. కత్తితో పొడవడానికి ప్రయత్నించారు. ఈ ఘటనపై తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో జేమ్స్ కంప్లైంట్ చేశారు. తాజాగా ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు, దళితులపై తీవ్రమవుతున్న దాడులకు ఈ ఘటన ఒక ఉదాహరణ. దళితులు, తమ గొంతు గట్టిగా వినిపించలేని వర్గాల వారికి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. సీఎం చంద్రబాబు, అధికార పార్టీ నాయకుల డైరెక్షన్‌లో పోలీసులు పనిచేస్తున్నారు. బాధితులకు రక్షణ కల్పించకపోగా.. పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి దాడులు ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్లకు వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోవడమే కాదు, ఫిర్యాదు దారులమీదే ఎదురు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. జేమ్స్‌పై దాడి ఘటనలో పోలీసు యంత్రాంగం వైఫల్యమే కాదు, రాజకీయ జోక్యంతో కనీసం ఫిర్యాదును కూడా స్వీకరించలేని పరిస్థితి. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను' అని ట్వీట్‌లో జగన్ పేర్కొన్నారు.

## టీడీపీ మహానాడుకి జూ.ఎన్టీఆర్..



**అమరావతి, (నినాదం న్యూస్):** ఏపీలో ప్రతియేటా టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఏడాది టీడీపీ మహానాడు నిర్వహణకు టీడీపీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల(మే) 27, 28, 29 తేదీల్లో మహానాడు కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ క్రమంలో ఈ నెల(మే) 29వ తేదీన సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఉంటుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. మూడు రోజుల పాటు కడప జిల్లాల్లో అట్టహాసంగా జరగనున్న మహానాడుకు వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఈ టీడీపీ మహానాడు కార్యక్రమానికి సినీ నటుడు జూ.ఎన్టీఆర్ వస్తారా? అనే అంశం పై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే, గతేడాది(2024) అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు జూ.ఎన్టీఆర్ అభినందనలు తెలిపిన విషయం తెలిసిందే. అలాగే.. ఎన్టీఆర్‌కు RRR మూవీకి గానూ ఆస్కార్ రావడంపై అందరూ అభినందించారు. ఇకపోతే ఇటీవల జూ.ఎన్టీఆర్ నందమూరి కుటుంబ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం రాజకీయంగా కొత్త ఊహాగానాలకు తావిస్తోంది. బాలకృష్ణ పద్మభూషణ్ అందుకున్న సమయంలో ఎన్టీఆర్ స్పందించడం, పలు ఈవెంట్స్‌లలో నందమూరి కుటుంబ సభ్యులతో తీసుకున్న ఫొటోలు పాజిటివ్ వైబ్‌ను క్రియేట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో మహానాడు కార్యక్రమానికి ఎన్టీఆర్‌ను పిలిస్తే వస్తాడా? అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే.. జూ.ఎన్టీఆర్ మహానాడుకు హాజరవుతారనే విషయం పై ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. కానీ.. పార్టీ వర్గాలు మాత్రం అతిథుల జాబితాలో ఆయన పేరు ఉందనే సంకేతాలు ఇస్తున్నాయి. ఇక తారక్ మహానాడు కార్యక్రమానికి హాజరవుతారా? లేదా? అనే అంశం పై క్లారిటీ రావాలంటే మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# పొంగులేటికి నీరా'జనం'

- పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి శ్రీనివాస రెడ్డి పర్యటన
- ఘనస్వాగతం పలికిన అభిమానులు
- పలు శుభకార్యక్రమాలకు హాజరు

**ఖమ్మం,మే 18(నినాదం న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నీరా'జనం' పలికారు. , పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. పాలేరు నియోజవకర్గంలోని కూసుమంచిలో రిపోర్టర్ నర్సింహారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధర్మతండాలో గుగులోత్ ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నేలకొండపల్లి



మండలం అమ్మగూడెంలో పసుపులేటి సత్యనారాయణ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండా, కస్నాతండా, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్ఆర్ హోమ్స్ లో



జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు.
మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కట్టకూరు, ముదిగొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, మే 18 (నినాదం న్యూస్):** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలోని పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. తల్లాడ మండలం పాత పినపాక గ్రామానికి చెందిన గాదే రమేష్ రెడ్డి, రాణి దంపతుల కుమార్తె ప్రియాంక, నరేందర్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన చీపి కృష్ణయ్య మనవరాలు చీపి శ్రీనివాసరావు, జ్యోతి దంపతులకు కుమార్తె లు రిషిత, మధుప్రియ ల నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వేంసూర్ మండలం చౌడవరం గ్రామానికి చెందిన గాయం రాంబాబు, సద్గుణావతి దంపతుల కుమారుడు తరుణ్ కుమార్, ఝాన్సీ ల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, కోటగిరి సుధాకర్ బాబు, పసుమర్తి వెంకటేశ్వరరావు, తావు నాయక్, పొట్లపల్లి నాగప్రసాద్, మల్ల సతీష్ గౌస్, జిల్లెల్ల నరసింహారావు, సంతంగి వెంకటేశ్వరరావు, చింతా అనిల్, బరా వెంకటేశ్వర్లు, బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, మారోజు సురేష్, పుచ్చకాయల శంకర్ రెడ్డి, ఎర్ర రమేష్, మోరంపూడి శ్రీధర్, నున్నా రాంబాబు, మందపాటి కృష్ణారెడ్డి, దొడ్డ చెన్నకేశవరెడ్డి,గాదె శ్రీనివాస రావు,నూనె హరిబాబు,గొర్ల సత్యనారాయణ రెడ్డి, గండ్ర సోమిరెడ్డి, దోబా శ్రీనివాస్ రెడ్డి, బండి వెంకటేశ్వర రెడ్డి, శోభన్ రెడ్డి, నాయుడు, కోటయ్య పాల్గొన్నారు.

## మీర్‌చౌక్‌లో అగ్నిప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి

- మృతులకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, మే 18 (నినాదం న్యూస్):** హైదరాబాద్ ఓల్డ్ సిటీ మీర్ చౌక్ లోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదం పై సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగటం ఎంతో దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతుందని తెలియజేశారు. మరణించిన బాధిత కుటుంబాలకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికై పోలిశెట్టి గూడెంలో పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం,మే 18( నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టి గూడెం గ్రామంలో, మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కై ,అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున జన సమూహమై మహానీయుడు ఆశయ సాధన కోసమై, పేదల ఆశాజ్యోతి బడుగు,బలహీన, వర్గాల పాలిట పెద్ద దిక్సూచిగా, ఉన్నటువంటి మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని ఊరు ప్రజలంతా కలిసి తమ ఊర్లో ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నారు, దాని గాను ఈరోజు దిక్సూచిగా ఉన్నటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, లేకున్నట్లయితే పూర్వం మన ధర్మ శాస్త్రంలో ఏ విధంగా అయితే మూతికి ముంత ముడ్డికి తాటాకు కట్టుకొని ,తమ తమ కుల వృత్తులు లో ఉన్న ఎట్టి షాకిరి బాపన రాజులకు చేయాల్సిందే, కాబట్టి అలాంటి చాకిరి నుండి విముక్తి పొంది, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్, హక్కులు, కల్పించడం ద్వారా స్త్రీ పురుష, సమాజానికి అంటరానితనానికి అణిచివేతకు అనేక మార్గాలకు విముక్తి కల్పించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈరోజు సూటు బూటు వేసుకుంటున్నమంటే కారణం, నలుగురిలో సగర్వంగా, తల ఎత్తుకొని తిరుగుతున్న మంటే కారణం భారత రాజ్యాంగం, అని ఊరు ప్రజలు వాపోహించారు, కాబట్టి అటువంటి మహానీయుడిని విగ్రహం తమ ఊర్లో పెట్టుకోవడం చాలా ఆనందకరమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రైట్ ఛాయిస్ వర్కింగ్ పీపుల్స్ అంబేద్కర్ యూత్ కొట్టే ఎంకన్న ,బచ్చలకూరి బాలరాజు, కొట్టే సుధాకర్ ,శ్రీకాంత్ వెంకన్న, నరసయ్య, సురేష్ ,సీతారాములు, లాలు, ఉపేందర్,జానీ, సైదులు, మస్తాన్ ,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల హక్కుల సాధనకు శాంతియుతంగా ఉద్యమిద్దాం

- రాజ్యాంగ పరిరక్షణ కోసం వేదికయై.. చేయి చేయి కలుపుదాం
- ఆర్. పి. వి. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ



**ఖమ్మం మే 18(నినాదం న్యూస్):** భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు...ఆదివారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ అలి మాట్లాడారు.. (ఆర్ పి వి) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు... ముందుగా తెలంగాణ రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు.. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు ? లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞతర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలిస్తే వారికి కృతజ్ఞత సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.. అదేవిధంగా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించిన యెడల మహాత్మా గాంధీజీ చూపిన గాందేయవాదంతో ముందుకు సాగుతూ.. సమస్యలను పరిష్కరింప చేసుకుంటూ వెళ్ళడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థకు చెందిన కమిటీలు ప్రతి గ్రామంలో నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయన్నారు. అనంతరం కూసుమంచి సీఐ సంజీవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప కార్యమని, ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణను రక్షించుకుంటూ.. మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న సయ్యద్ సాదిక్ ఆలికు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు.. శాంతియుత మార్గంలో నిర్వహించే కార్యక్రమాలు సంతోషదాయాకమని ఇతర ఆర్గనైజేషన్లు కూడా రాజ్యాంగ పరిరక్షణ వేదిక నిర్వహించే కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకునే రోజు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈద్గా మైదానంలో మొక్కను నాటారు..ముస్లిం మైనార్టీల ఐక్యతకు నిదర్శనంగా అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశం విజయవంతమైంది.. ఈసమావేశంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఆసిఫ్, అజహరుద్దీన్, లాడెన్ తదితరులు పాల్గొన్నారు..

### కూసుమంచి మండల, గ్రామ శాఖల కమిటీల నియామకాల వివరాలు...

**కూసుమంచి మండల శాఖ అధ్యక్షులుగా:** మహమ్మద్ సాజిద్ పాష కలీం, ప్రధాన కార్యదర్శిగా మౌలానా తల్హా రాషిద్ మస్నూది, కూసుమంచి మండలం గౌరవ సలహాదారులుగా మహమ్మద్ ఆసిఫ్ పాషా, కూసుమంచి గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా ముస్తఫా, ప్రధాన కార్యదర్శిగా: మహమ్మద్ ఏజాస్, పాలేరు గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా: హుస్సేన్ పాషా, నాయకన్ గూడెం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా జహంగీర్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా: షేక్ యూసుఫ్, ఈశ్వర్ మాధవరం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ అబ్దుల్ జబ్బర్, ప్రధాన కార్యదర్శి: జాఫర్, రాజుపేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ మీరా, ప్రధాన కార్యదర్శిగా షేక్ బుజ్జే మియా, పెరక సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా: నాగుల్ మీరా, ప్రధాన కార్యదర్శి: అన్వర్ పాషా, గట్టు సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా: షేక్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి: షేక్ అలీ, చేగుమ్మ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ బాబు, ప్రధాన కార్యదర్శి: షేక్ ఇబ్రహీం,జిజుల్ రావు పేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు: షేక్ అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి: షేక్ మధార్ లకు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..

## నిబద్ధత గల కమ్యూనిస్టు పోటు ప్రసాద్

- పోటు ప్రసాద్ స్మారకస్థూపం ఆవిష్కరించిన భాగం



**ఖమ్మం,మే 18( నినాదం న్యూస్):** తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నీడలో పోరాటం సాగించిన పోటు ప్రసాద్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఆదివారం బోనకల్ రోడ్డులోని ఆదిత్య థియేటర్ సమీపంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దివంగత కార్మిక నేత పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని హేమంతరావు ఆవిష్కరించారు. అంతకు ముందు స్థానిక జెడ్పి సెంటర్ నుంచి స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ -సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హేమంతరావు మాట్లాడుతూ పోటు ప్రసాద్ విద్యార్థి దశ నుంచి లౌకిక వామపక్ష భావజాలంతో పని చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే సరైన మార్గమని నమ్మి తుదిశ్వాస వరకు అదే -పంథాలో పయనించారని హేమంతరావు తెలిపారు. విద్యార్థి నాయకునిగా, కార్మిక నేతగా, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా -రథసారథిగా విభిన్న రూపాల్లో ఆయన పనిచేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రసాద్ తన చివరి కార్యక్రమాన్ని ఖమ్మం కార్పోరేషన్ 40వ డివిజన్లో నిర్వహించారని ఇక్కడి ప్రజలు ప్రసాద్ను నిరంతరం జ్ఞప్తికి -తెచ్చుకునే క్రమంలో స్మారక స్తూపాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రజా పోరాటాలు నిర్వహించడమే ప్రసాద్కు -మనమిచ్చే ఘన నివాళి అన్నారు. స్మారక స్తూపం వద్ద సిపిఐ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, పోటు రాజాసాత్విక్, పగడాల మల్లేష్, స్థానిక నాయకులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి



**ఖమ్మం, మే 18( నినాదం న్యూస్):** ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు,పని పరిస్థితులు,గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకునే మహాసభలను ఖమ్మం రీజియన్ లోని ఆర్టీసీ కార్మికులందరి సహాయ సహకారాలతో ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు జయప్రదం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం లో అయినాల రాంబాబు ప్రాంగణం (మంచికంటి హాల్)లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో 16వ మహాసభల ప్రారంభ సూచికంగా డిపో అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అరుణారుణ ఎస్డబ్ల్యూఎఫ్ పతకాన్ని ఆవిష్కరించారు. ప్రతినిధు లందరూ పతాకానికి రెడ్ సెల్యూట్ చేశారు.అనంతరం పగిళ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఎస్.రామలక్ష్మి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ నిల్చుని మౌనం పాటించి అమరవీరులకు నివాళులర్పించారు. మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.ఎస్.రావు ప్రారంభోపన్యాసం చేస్తూ ఆర్టీసీ ఖమ్మం రీజియన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉద్యమానికి విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు.ఖమ్మం రీజియన్ లో కార్మిక సమస్యల పరిష్కారం కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ స్వతంత్రంగాను,ఎస్డబ్ల్యూఎఫ్ చొరవతో అనేక ఐక్య పోరాటాలు జయప్రదంగా జరిగాయని ఆ పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభావితం అయ్యాయని పేర్కొన్నారు. ఎస్ డబ్ల్యూ ఆవిర్భావం తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో మొదటి మహాసభ ఖమ్మం లో జరిగిందని ఆ తర్వాత సుదీర్ఘకాలం తర్వాత 45 సంవత్సరాల అనంతరం ఖమ్మంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుగుతున్నాయని అందువలన ఎస్డబ్ల్యూఎఫ్ ఉద్యమానికి బలమైన కేంద్రంగా ఉన్న ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అందుకోసం ప్రతి ఎస్ డబ్ల్యూ కార్యకర్త పనిలో నిమగ్నం కావాలని నూతన ఖమ్మం కమిటీ మహాసభలు జయప్రదం కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచిస్తూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. మహాసభలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ పాలకులు అవలంబిస్తున్న విధానాలను కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించాలన్నారు.

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

ఖమ్మం డిపో 16వ మహాసభలో నూతన కమిటీ అధ్యక్షులుగాగడ్డంవెంకటయ్య,కార్యదర్శిగా గుగ్గిళ్ల రోశయ్య, కోశాధికారి గా గడ్డం అయోధ్య,ప్రచార కార్యదర్శిగా చెరుకూరి రామకృష్ణ(ఆర్కె నాయుడు) మహిళా కన్వీనర్ గా డి.సరిత లతో పాటు ఆరుగురు ఉపాధ్యక్షులు ఆరుగురు సహాయకార్యదర్శులు మిగతా 10 మంది కమిటీ సభ్యులతో మొత్తం 27 మందితో నూతన కమిటీ కరతాళ ధ్వనులు, హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారునూతన సహాయ కార్యదర్శి హెచ్చు బసవయ్య వందన సమర్పణ తో ముగిసిన ఈ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు మాధవరావు, నాయకులు డి.సరిత,వి.రమేష్,బుగ్గవీటి లింగమూర్తి,వి.వెంకటేష్,సురేష్,ఎండి గౌస్ పాషా,జి.బాబు, ఏ.శ్రీనివాస్, వీరాచారి ,సీతారామయ్య,మీరా సాహెబ్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం,మే 18( నినాదం న్యూస్):** ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనగిరి ఆంజనేయులు కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. కూసుమంచి మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఆంజనేయులు సతీమణి వెంకట వీరమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వెంకట వీరమ్మ చిత్రపటానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె భర్తతో పాటు కుమారులు ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు లక్ష్మీ నర్సింహారావును ఓదార్చారు. మంత్రి వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా జన వనరుల శాఖ కార్యాలయం



**సత్తుపల్లి, మే 18 (నినాదం న్యూస్):** తల్లాడ పోలీస్ స్టేషన్ ప్రాధమిక వైద్య కార్యాలయం నందు జలవనరుల శాఖ నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉంటుంది. దశాబ్ద కాలం క్రితం తల్లాడలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నూతన భవనం నిర్మించారు. ఈ భవనం ద్వారా ఐ.బి శాఖ ఆధ్వర్యంలో కొన్నేళ్లు విధులు నిర్వహించారు. ఐ.బి ఎన్.ఎస్.పి మిళితమవడంతో (ఏకమై) జల వనరుల శాఖ ఏర్పడింది. దీంతో అప్పటి నుంచి ఈ భవనాన్ని ఉపయోగించుకోవడం లేదు. ఈ భవనం నిరుపయోగంగా ఉండటంతో చెత్తా,చెదారంతో నిండిపోయి కొన్ని లక్షలు ఖర్చుపెట్టి కట్టిన భవనం

## చార్మినార్ సమీపంలోని అగ్నిప్రమాదం బాధాకరం

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర




**ఖమ్మం,మే 18( నినాదం న్యూస్):** హైదరాబాద్ పాత నగరంలోని చార్మినార్ గుల్జార్ హౌస్ సమీపాన ఉదయం చోటు చేసుకున్న అగ్నిప్రమాదం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈ ప్రమాదం కారణంగా మంటల్లో చిక్కుకుని 17మంది తమ నిండు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు,చికిత్స అందించాలని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని,అండగా నిలవాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా, ముఖ్యంగా ఎండాకాలంలో జరుగకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, మరింత అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఎంపీ వద్దిరాజు రాష్ట్ర ప్రభుత్వానికి సలహానిచ్చారు.

## ఉత్తమ విద్యార్థి అఖిలేష్‌కు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**ఖమ్మం,మే 18( నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఏస్ఏస్సీ (పదవ తరగతి) బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన అఖిలేష్ కు తన ఆశీస్సులు అందజేశారు.ఖమ్మం ఖానాపురం హవేలీ శ్రీఅభయ్ వెంకటేశ్వర నగర్ వాస్తవ్యులు ముత్యాల గోవర్ధన్-స్వప్నప్రియ దంపతుల కుమారుడు అఖిలేష్ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మొత్తం 600 గాను 592 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆదివారం ఉదయం ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో అఖిలేష్ ను శాలువాతో సత్కరించి,ఇదేవిధంగా కష్టపడి చదువుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల గౌరవాన్ని మరింత పెంచాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు, ఆశీర్వదించారు.ఎంపీ వద్దిరాజుతో పాటు సన్నిహితులు ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ,శీలంశెట్టి వీరభద్రం, కనిశెట్టి నర్సయ్య,కేదాసి నర్సయ్య,వేములపల్లి వెంకటేశ్వర రావు, శాఖమూరి రమేష్ తదితర ప్రముఖులు అఖిలేష్, ఆయన తల్లిదండ్రులు గోవర్ధన్ - స్వప్నప్రియలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం కేటాయించిన గౌడ్ సంఘం స్థలాన్ని పరిశీలించిన నాయకులు




**ఖమ్మం,మే 18( నినాదం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వంగౌడ సంఘానికి కేటాయించిన స్థలంలో ఈరోజు అనగా ఆదివారం హైదరాబాద్ నుండి బిల్డర్స్ ఇంజనీర్స్ గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ ప్లాన్ మ్యాప్ తో స్థల పరిశోధన చేశారు. ఈ సందర్భంగా గోపా, గౌడ్ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ జూన్ లో ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వివిధ పార్టీల నాయకులు గౌడ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామా ల్లోని గౌడ కులస్తులు హాజరయ్యే విధంగా నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్, గోపా జిల్లా గౌరవ సలహా దారు ఉడుగు. శ్రీనివాస్ రావు గౌడ్ , పోత గాని కృష్ణారావు గౌడ్ , గోపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా " బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, బొలగాని. శ్రీనివాస్ గౌడ్, గోపా జిల్లా కోశాధికారి గండు యాదగిరి గౌడ్, గోపా జిల్లా ముఖ్య నాయకులు. పోతగాని వెంకన్న గౌడ్ గోపా జిల్లా ఈసీ మెంబర్ పామర్తి నాగేశ్వరరావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రఘు నాథ పాలెం మండల అధ్యక్షులు. బొడపట్ల నాగేశ్వర్ రావు గౌడ్, గౌడ్, తెలంగాణ కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు బొడపట్ల. సుదర్శన్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం గౌరవ సలహా దారులు బొల్లి కొండ దర్గయ్య గౌడ్. జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి. కత్తి నెహ్రూ గౌడ్,మార్కం లింగయ్య గౌడ్, తెలంగాణ గౌడ సంఘం యువజన నాయకుడు. వంశీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, మే 18(నినాదం):**
నల్లబెల్లి మండలం కొండైలోనిపల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రాధారపు రజిత- రాజయ్య కుమారుడు వెంకటేష్ - హిమ వర్ష వివాహం సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ ఉడుగుల ప్రవీణ్, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, పిఏ సిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మే 18(నినాదం న్యూస్):**
నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఆదివారం జరిగిన వివాలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించడం జరిగింది. నర్సంపేట గ్రీన్ రిసార్టులో జరిగిన రాజేష్ తేజస్వినిల వివాహ వేడుకలకు, అదే గ్రీన్ రీసార్ట్ లో బొద్దుల సుజాత?సుధాకర్ దంపతుల కూతురు నివేదిత నూతన వస్త్ర అలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. నర్సంపేట ఎంఏఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకి, నర్సంపేట సత్యం ఫంక్షన్ హాల్ లో జరిగిన మానస-సతీష్ లా వివాహ వేడుకలకు, రాజుపేట గ్రామంలో జరిగిన నూనె ఉపేందర్-జ్యోతి దంపతుల కూతురి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి ఎమ్మెల్యే మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, తోకల శ్రీనివాస్ రెడ్డి, బత్తిని రాజేందర్, చిట్యాల తిరుపతి రెడ్డి, ముత్యం వెంకన్న, గంధం నరేందర్, బైరి మురళి, పంబీ వంశీ, వైనాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిక



**నర్సంపేట, మే 18(నినాదం):**
ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాదారపు అశోక్ అధ్యక్షతన నాజీతండా గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిఆర్స్ పార్టీ కి చెందిన కార్యకర్తలు ఆదివారం బీజేపీ లో చేరడం జరిగింది. మూడు కళ్యాణ్ బానోత్ వెంకటేష్, గుగులోత్ నరేష్, లేవుడ్యా ప్రశాంత్, కునూసోత్ వరుణ్, బానోత్ శ్రీకాంత్, బానోత్ దినేష్, లావుడ్య సతీష్, అజ్మీరా శశికాంత్, కునూసోత్ రెడ్డి, కునూసాత్ మోహన్ తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాననన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని రాణా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు రాదారపు అశోక్, అబోతు రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లి మధు, ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, అనబత్తుల విజయ్, బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల హేమంత్ రాజు, జాటోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

### -కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట, మే 18(నినాదం):**
కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్‌లోని చెన్నారావుపేట మండలం కేంద్రంలోని చెన్నారావుపేట, ముగ్దుంపురం, పాపయ్యపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జల్లి గ్రామ రైస్ మిల్ ను, నెక్కొండ మండల ధాన్యం కొనుగోలు కేంద్ర, సంగెం మండలంలోని తీగరాజుపల్లి, కాపుల కనపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

## పుష్కర స్నానమాచరించిన పుష్పగిరి పీఠాధిపతి



**మహాదేవ్‌పూర్, మే 18(నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన కాళే శ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సభినవోద్దండ విద్యాశంకర భారతీ మహస్వామి గోదావరినదిలోపుష్కర స్నానం ఆచరించారు. ఆదివారం గోదావరినదిలో పుష్కర స్నానం ఆచరించిన పీఠాధిపతి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని భక్తులకు ఆశీర్వచనం అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఆర్జేసి రామ కృష్ణారావు, ఈఓ మహేష్, ఆలయ చైర్మన్ మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు..?

- అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున మట్టి తరలింపు
- పేదోడికి ఒక న్యాయం పెద్దోడికి మరో న్యాయమా...?
- మూడు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న చర్యలు తీసుకోని అధికారులు
- అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మట్టి తొలకాల వద్ద గ్రామస్తుల ధర్నా



**కోదాడ( అనంతగిరి), మే 18 (నినాదం న్యూస్):**
అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్ లను, ప్రొక్లైన్ ను సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామస్తులు ఆదివారం అడ్డుకొని సంఘటన స్థలం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామ శివారులో గల గిద్దె కుంట చెరువు నుండి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది మట్టిని తరలిస్తూ ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఓ మాజీ ప్రతినిధి కుమారుడు కాంట్రాక్టర్ కావడంతోటే అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని వారు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. ఇదే విషయం అధికారులకు చెప్పిన వారు వచ్చి చూసి వెళుతున్నారే కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు. ఒక సామాన్యుడు మట్టి కావాలని అడిగితే అనేక రూల్స్ చెప్పే అధికారులు మరి వీరికి ఎటువంటి అనుమతి లేకుండా ఇంత పెద్ద ఎత్తున ప్రొక్లైన్లు టిప్పర్లు పెట్టి మట్టి తరలిస్తుంటే ఏం చేస్తున్నారంటే వారి ప్రశ్నించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలోని ప్రజలందరూ కలిసి నేరుగా మట్టి తవ్వకాలను నిలిపేసేందుకు నిరసన వ్యక్తం చేసినట్లుగా తెలిపారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే మట్టి మాఫియా ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్న జేసీబీ, టిప్పర్ యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సంపాదన మట్టిని గ్రామంలో అభివృద్ధి పనులకు మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వారు. కోరుతున్నారు. ఇదే విషయమే డిటి శ్రీధర్ బాబును వివరణ అడగగా గ్రామస్తులు అనుమతులు లేకుండా చెరువు మట్టితోలుతు ఆక్రమణకు గురి చేస్తున్నారని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు.
గ్రామస్తుల ఫిర్యాదుతో చెరువు మట్టి తోలకాల వద్దకు ఆర్ఐ నగేష్ తో కలిసి వెళ్ళమని, రహదారి నిర్మాణ పనులలో భాగంగా అనుమతులతో మట్టితోలకాలు జరుపుతున్నారని గ్రామస్తులకు తెలిపామని పేర్కొన్నారు. అనుమతులు ఉన్నప్పటికీ, హద్దులు దాటి మట్టి తవ్వకాలు జరుపుతున్నారని చెరువు ఆక్రమణకు గురవే ప్రమాదం ఉందని, చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని వారు కోరారు. వారు ఆరోపణలు దృష్ట్యా చెరువుకు పూర్తిస్థాయిలో హద్దులు ఈరోజు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## మంత్రి గారూ...మా మండలాన్ని అభివృద్ధి చేయరా

- ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చినా రోడ్డు నిర్మాణంలో జాప్యమెందుకు
- బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్



**మహాముత్తారం, మే 18(నినాదం న్యూస్):**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడస్తున్నా మంథని ఎమ్మెల్యే, మంత్రి మహాముత్తారం మండల అభివృద్ధిపై దృష్టిపెట్టడం లేదని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్ ఆరోపించారు. ఆదివారం నిమ్మగూడెం నుండి కనుకునూర్ వరకు రోడ్డును స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలలైనా మహాముత్తారం మండలానికి మంత్రి రాలేదన్నారు. గత ప్రభుత్వంలో అటవీ శాఖ నుండి అనుమతి వచ్చిన కూడా ఇప్పటి వరకు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం విడ్డురంగా ఉందన్నారు. మంత్రికి తన స్వంత మండలం మీద ఉన్న శ్రద్ధ మహాముత్తారం మండలం మీద లేదనే విషయాన్నిస్థానిక మండల కాంగ్రెస్ నాయకులు గుర్తించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు, అధికార పార్టీ నాయకులు మంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చి నిర్మాణం త్వరగా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కల్వచర్ల రాజు, జాడి రమేష్, సిల్వ రాజ్, వంశీ నాయక్, నితిన్, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- సోషల్ మీడియాలో నిరాధారమైన ఆరోపణలు నమ్మవద్దు
- ఆధారాలతో సహా నిరూపిస్తే సొంత పార్టీ వారి పైన చర్యలు తీసుకుంటాం
- మండల అధ్యక్షులు ముసుకుశ్రీనివాస్ రెడ్డి



**కోదాడ (అనంతగిరి),మే 18 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకాన్ని శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నినాదం పత్రికతో మాట్లాడుతూ... గ్రామాలలో నిరుపేదలను గుర్తించి వారికి విడతల వారీగా ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రజాపాలనలో, గ్రామసభలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క విచారణ కొనసాగుతుందన్నారు. విడతల వారీగా ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఎక్కడ అవినీతి లేకుండా, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. కావాలని కొంతమంది ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవినీతి జరుగుతుందంటూ విష ప్రచారం చేస్తున్నారని అటువంటి విష ప్రచారం ప్రజలందరూ నమ్మవద్దన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడ్డట్టుగా, లబ్ధిదారులు వద్ద నుండి డబ్బులు అడిగినట్లుగా, లబ్ధిదారులు ఇచ్చినట్లుగా తగిన ఆధారాలతో సహా చూపిస్తే తప్పనిసరిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. అంతేకానీ ఇష్టం వచ్చినట్లుగా సోషల్ మీడియాలో పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే అటువంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు సైతం తీసుకుంటామన్నారు.

## వీరవెల్లి శ్రీలతకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ అవార్డుల పంట



**నేరేడుచర్ల మే 18(నినాదం న్యూస్):**
ఇంపార్టెంట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత కు అవార్డుల పంట పండింది. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ అత్యుత్తమ పురస్కారమైన రీజనల్ బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డుతో పాటు స్పీకర్ కాంటెస్ట్ అవార్డులకు ఎంపికై ఆ క్లబ్బు వ్యవస్థాపక అధ్యక్షులు గంపా నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. శ్రీలత వాసవి క్లబ్ ద్వారా విశేష రీతిలో సేవలందిస్తూనే నేరేడుచర్లలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ లో చేరి హరివిల్లు క్లబ్ ద్వారా సమాజ అభివృద్ధి కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులకు అనేక మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తూ ఆడపిల్లల సురక్షితం కోసం బాల సురక్ష వాలంటీర్ గా క్లాసులు నిర్వహిస్తూ వస్తున్నారు. రీజినల్ రీజియన్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్ ప్రోత్సాహంతో ఈపీఎస్ యంగ్ మైండ్స్ టిటిడబ్ల్యూఎస్ బ్యాచ్ కి మెంటరుగా వ్యవహరిస్తున్నారు. శ్రీలత సేవలను గుర్తించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు మరియు జేవీ శ్రీరామ్ చేతులమీదుగా రీజనల్ లెవెల్ 2025 బెస్ట్ ఇంపాక్ట్ క్లబ్ అవార్డు తో పాటు స్పీకర్ కాంటెస్ట్ అవార్డులకు ఎంపిక చేసి అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ఇంపాక్ట్ ట్రైనర్ గా బాల సురక్ష వాలంటీర్ గా విజ్ఞానాన్ని నలుగురికి పంచుతూ పేద వర్గాల ప్రజలకు సేవలందిస్తూ సేవా రంగంలో మరింత రాణిస్తానన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పేరోకొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ డిస్టిక్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ ఆమెని అభినందించారు.

## మూన్నాళ్ళ ముచ్చటే

- ఎత్తేసిన చెక్ పోస్ట్
- ఇసుక ఓవర్ లోడుపై కొరవడిన నిఘా



**మంగపేట, మే 18 ( నినాదం న్యూస్ ) :**
నిర్దేశించిన లోడ్‌కు మించి ఇసుక రవాణా జరగకుండా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ కథ మూన్నాళ్ళ ముచ్చటే అయింది. చెక్ పోస్ట్ ఏర్పాటు విషయంలో అధికారుల తీరు ఆరంభ శూరత్వమే అయినట్లు కనబడుతుంది. దీంతో ఓవర్ లోడ్ ఇసుక రవాణా చేసే ఇసుక మాఫియాకు ఓ అడ్డంకి తొలగినట్లయింది. ఇసుక ఓవర్ లోడ్ పై నిఘా పెంచడానికి తీసుకునే చర్యలలో భాగంగా ఏటూరు నాగారం బూర్గం పహాడ్ ప్రధాన రహదారిపై మంగపేట మండలం కమలాపురంలో రెవెన్యూ అధికారులు గతంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. మండలంలోని పలు ఇసుక క్వారీల నుండి వచ్చే ఇసుక లారీలనే కాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక మండలంలోని ఇసుక క్వారీల నుండి ఇసుక లోడుతో వచ్చే ఇసుక లారీలను ఈ చెక్ పోస్ట్ వద్ద ఆపి అక్కడ విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది తనిఖీ చేసేవారు. ఈ చెక్ పోస్ట్ వద్ద వున్న వే బ్రిడ్జి వద్ద ఇసుక లారీలను కాంటా పెట్టించి నిర్దేశించిన లోడ్‌కు మించి ఇసుక వుంటే అందులోంచి తీసి వేసేవారు. అంతే కాకుండా ఓవర్ లోడుతో ఇసుక తరలిస్తున్న ఇసుక లారీలను పట్టుకున్న పోలీసులు ఆ లారీలను సీజ్ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీంతో ఇసుక ఓవర్ లోడ్ అంశానికి కొంత బ్రేక్ పడేది. చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన మొదట్లో రెవెన్యూ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించి లారీలను చెక్ చేయించి ఓవర్ లోడ్ దందాకు అడ్డుకట్ట వేశారు. అయితే గత కొన్ని రోజుల క్రితం ఆ చెక్ పోస్ట్ ను ఎత్తివేశారు. చెక్ పోస్ట్ ఎత్తివేయడంతో ఓవర్ లోడ్ పై నిఘా కరువయింది. దీంతో చాలా మటుకు లారీలలో నిర్దేశించిన లోడ్‌కు మించి ఇసుక రవాణా అవుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి, నిర్దేశించిన లోడ్‌కు మించి ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్ట్ ఎత్తివేయడం వెనుక ఏం మతలబు ఉందో అర్థం కాని పరిస్థితి నెలకొనడంతో అధికారుల తీరుపై విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా ఎత్తివేసిన చెక్ పోస్ట్ ను తిరిగి ఏర్పాటు చేసి ఓవర్ లోడు దందాను అరికడతారో లేక వదిలేస్తారో అని స్థానికులలో చర్చ జరుగుతుంది.

## విద్యుత్ షాక్‌తో ఎద్దులు మృతి



**నూతనకల్ మే 18 (నినాదం న్యూస్ ):**
మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో ఆదివారం ఏనేకుంటలో మేతకు వెళ్లిన రెండు ఎద్దులు విద్యుత్ ట్రాన్స్ ఫర్మర్ కి తగిలి మృతి చెందాయి. బాధి తులు మున్న గంగమల్లు,బయ్య గంగయ్య చెరొక ఎద్దులు పొట్లాటతో ఈ ఘటన జరిగిందని వీటి విలువ 1,60 వేల ఉంటుందని ప్రభుత్వం నష్టప రిహారం ఇవ్వాలని బాధి తులు కన్నీటి పర్వతమయ్యారు.

## సిపిఐ గ్రామ శాఖ ఎన్నికలు



**చింతపల్లి, మే 18 (నినాదం న్యూస్) :**
మండలంలోని గడియ గౌరారం గ్రామ సిపిఐ గ్రామ శాఖ ఎన్నికలను మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పర్యవేక్షణలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు జక్కుల సత్తయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా బాద మల్లేష్, సహాయ కార్యదర్శులుగా జక్కుల లింగం, నారిమళ్ళ క్రిస్టఫర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, వరికుప్పల రామకృష్ణ, జక్కుల మల్లేష్, గండికోట వెంకట రాములు, వేముల రాములు, చాకలి పాపయ్య , కుమ్మరి ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బీసీల పాలిట శాపం



**కోదాడ (అనంతగిరి),మే 18 (నినాదం న్యూస్):**
ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు బీసీల పాలిట శాపంగా మారాయని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు ఘాటుగా విమర్శించారు. ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ... సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఈడబ్ల్యూఎస్ పరిధి దాటకుండా ఉన్నాయని, అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణలో గత ప్రభుత్వ వల్ల బీసీలకు తీరని నష్టం వాటిల్లిందని ఈ బీసీల జనాభా 10 శాతం లేకుండా రిజర్వేషన్ అమలు చేస్తున్నారని 5 శాతం జనాభా లేని ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలోని రిజర్వేషన్ ఆర్టికల్ 15(4)16(4) ద్వారా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు మిగతా వర్గాలతో పాటు సమానంగా ఎదగడానికి అవకాశాలు పొందడానికి రక్షణలు అని ఆయన అన్నారు .కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జన గణనలో కులగణన ను చేపడతామని ప్రకటించినదని తక్షణమే కుల గణన చర్యకు శ్రీకారం చుట్టి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లను రద్దుచేసి ఓబీసీలకు తగు న్యాయం చేయాలని లేనట్లయితే ఈ స్వతంత్ర భారతంలో ఓబీసీలు మోసపోయిన వారు గానే చరిత్రలో మిగిలిపోతారని అన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్‌కు మాతృ వియోగం



**డోర్నకల్/మరిపెడ మే 18(నినాదం న్యూస్):**
మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే తాజుద్దీన్ తల్లి అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. వారి పార్థివ దేహాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్, మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ నివాళులర్పించారు. వారి తో పాటుగా జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు అప్సర్, అఫ్జల్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్, బోడ రవి, యూత్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# అభివృద్ధి పథంలో మల్కాజ్గిరి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత ఎమ్మెల్యేదే..
- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, సబిత అనిల్ కిషోర్




**అల్వాల్, మే 18 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రజా సమస్యల పరిష్కారంతో పాటుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కె చెందుతుందని అల్వాల్ సర్కిల్ టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు చింతల శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ అన్నారు. అభివృద్ధి ఫలాలను ప్రజల చెంతకు తీసుకెళ్ళేందుకుగాను ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యేలతో కలిసి పనిచేయడం చాలా సంతృప్తికరంగా ఉందన్నారు. కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, మాట్లాడుతూ ప్రస్తుత మల్కాజిగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. త్వరలోనే శాశ్విత ప్రతిపాదనలు మరిన్ని సమస్యలు నోచుకోవడం జరుగుతుం దన్నారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి వెళ్తున్నారన్నారు. ముఖ్యంగా ఎన్నికల తర్వాత నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ వెళ్తున్నారన్నారు. రైల్వే చక్రబంధ నుండి మల్కాజ్గిరి నియోజకవర్గం మొత్తాన్ని విముక్తి కలిగించే విషయంలో అత్యంత ప్రాధాన్యతతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అహర్నిశల కృషి చేయడం జరుగుతుందని వివరించారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో తుర్కపల్లి. మచ్చ బొల్లారం జనప్రియ బిహెచ్ఇఎల్ వేస్ట్ వెంకటాపురం వద్ద రైల్వేకు సంబంధించి ఆర్ యు బి లు నిధులు మంజూరయ్య అని తెలిపారు. తుర్కపల్లి గేటు వద్ద ఈనెల 19న ఆర్ యు బి పనులు కానుండగా మచ్చ బొల్లారం ఆర్ యు బి విస్తరణ పనులను త్వరలోనే ప్రారంభమవుతాయని కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. బిహెచ్ఇఎల్ వద్ద 28 కోట్లతో ఆర్ యు బి పనులకు అనుమతులు లభించాయన్నారు. అల్వాల్ లో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించారన్నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకువచ్చి అగ్రగామిగా నిలపడమే ముందున్న కోరిక అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, లింగారెడ్డి, శోభన్ బాబు, చరణ్ గిరి, మోషన్ ,ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌బి కాలనీలో హోటల్ ప్రారంభం





**కాప్రా, మే 18 (నినాదం న్యూస్):** హెచ్ బి కాలనీ కృష్ణానగర్‌లో కొత్తగా ఏర్పాటుచేసిన కె ఎస్ ఎన్ అయ్యంగార్ భవన్ హోటల్ ను ఆదివారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... హోటల్ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. శుచి, శుభ్రత పాటిస్తూ రుచికరమైన భోజనాన్ని అందజేస్తే హోటల్ వ్యాపారం వృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు కె ఎస్ నారాయణ, ఎన్ కృష్ణ కుమార్, కే గోవింద్ నారాయన్, సుకన్య మాట్లాడుతూ... కార్పొరేట్ స్థాయిలో 20వేల మందికి శాకాహార భోజనాలను క్యాటరింగ్ చేయగల స్థాయిలో హోటల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2011లో ప్రారంభమైన తమ హోటల్లు హైదరాబాద్ నగరంలో కొత్తగా ప్రారంభించినట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా మరిన్ని శాఖలను త్వరలో తెరుస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జయంత్, ఏకే మురుగేష్, సంతోష్, వర్మ, కృష్ణానగర్ కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**జవహర్‌నగర్, మే 18 ( నినాదం న్యూస్):** మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిఆర్పిఎఫ్ అరుంధతి నగర్ లో శివకుమార్ నిషాద్, రేణుకాదేవి(22) దంపతులు సంవత్సర కాలంగా అరుంధతి నగర్ లో కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈనెల 17వ తేదీన ఉదయం ఎనిమిది గంటలకు శివకుమార్ పని కోసం ఇంటి నుండి బయలుదేరి బయటికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భోజనం కోసం ఇంటికి రాగా భార్య రాధికా దేవి ఇంట్లో కనపడలేదు. వెంటనే ఆమెకు ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ అని వచ్చింది. ఈ మేరకు రాధికా దేవి కోసం సొంత ఊరు అయిన గోరకపూర్ లోని బంధువులకు ఫోన్ చేయగా అక్కడికి రాలేదని సమాధానం వచ్చింది. ఈ మేరకు ఆమె ఆచూకీ కోసం భర్త చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భర్త శివకుమార్ నిషాద్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయ ఆలయ రాజగోపుర ప్రతిష్టా



**అల్వాల్, మే18( నినాదం న్యూస్):** శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఆలయ రాజగోపుర ప్రతిష్ట మరియు సతీ సమేత నవగ్రహ విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు మంగళ వాయిద్యాలతో ఆహ్వానం పలికారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర కాశీ విశ్వేశ్వర కాశీ విశ్వేశ్వర కాశీ విశ్వేశ్వర సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాజగోపురం శిఖర ప్రతిష్ట సతీ సమేత నవగ్రహ విగ్రహ యంత్ర ప్రతిష్ట నవగ్రహ ప్రతిష్ట వేద పండితుల మంత్రం ఉచ్చరణలతో ఆలయ పరిసరాలుఆధ్యాత్మికశోభనుసంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు మురుగేష్, అమిరుద్దీన్, శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్, బాలకృష్ణ ,రాజశేఖర్ రెడ్డి, బాల్రాజు, సాయి, ఆలయ కమిటీ చైర్మన్ బీవీ వెంకట్రావు రాజారావు ఆలయ కమిటీ నిర్వాహకులు జీఎం రమేష్, ఏ రాజు , సామల సత్యనారాయణ ,గంగాధరి కృష్ణ, గణేష్ కుమార్, సువర్ణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక దంత వైద్య శస్త్ర చికిత్సలు

- దంతవైద్యులు డాక్టర్ వినోద్ సేవలకు ప్రత్యేక గుర్తింపు



**మేడ్చల్ మల్కాజిగిరి, మే18,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి పిహెచ్ సి లోని అత్యాధునిక దంత వైద్య విభాగం అభివృద్ధి చెందుతోంది. ప్రజలకు అధునాతన శస్త్రచికిత్సలు అందించడంలో దంత వైద్య నిపుణుడు డాక్టర్ పి. వినోద్ సేవలు ప్రత్యేకమైన గుర్తింపును పొందుతున్నాయి. ఆదివారం 27 ఏళ్ల యువకుడు కార్తిక్, రోడ్డుప్రమాదం (ఆర్టీఏ) కారణంగా ఎగువ దవడకు బలమైన గాయం అయ్యింది. డా. వినోద్ ఆధ్వర్యంలో అత్యుత్తమ సాంకేతికతతో పోస్ట్ కోర్ క్రౌన్ పిన్ ఫిక్సేషన్ చేయబడింది. ఎడమ పై భాగంలోని లేటరల్ ఇన్సైజర్ పంటికు రూట్ కెనాల్ చికిత్స (ఆర్ సి టి ) విజయవంతంగా చేయబడింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. సి. ఉమ గౌరి గారు మాట్లాడుతూ మల్కాజిగిరి పిహేసి లో దంత చికిత్సలు అత్యాధునిక విధానాలతో నిర్వహించబడుతున్నాయి. ఇది డా. వినోద్ కుమార్ నైపుణ్యం, సేవాభావానికి నిదర్శనం" అని కొనియాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రభుత్వ రంగంలోనూ నాణ్యమైన దంత చికిత్సలు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ "శ్రీ బాలాజీ వెస్ట్ కౌంటీ" లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పర్యటించి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, నాయకులు సాంబశివ రావు, బొబ్బ శ్రీనివాస్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే





- తాగునీటి కష్టాలను తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన జయదర్శిని ఎంక్లేవ్‌వాసులు

**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ "జయ దర్శిని ఎంక్లేవ్" నందు నూతనంగా ఏర్పాటుచేసిన మంచి నీటి సరఫరాను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, వెలుస్తున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జయదర్శిని ఎంక్లేవ్ నందు నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించామన్నారు. రానున్న రోజుల్లో కాలనీలో మిగిలిపోయి ఉన్న అన్నీ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి అభివృద్ధి పరుస్తామన్నారు. 2023 సంవత్సరం జరిగిన ఎన్నికల ప్రచారాన్ని తాను మొదలుపెట్టింది ఇక్కడినుండేనని, మీ అందరూ నన్ను ఉన్నతమైన మనసుతో ఆశీర్వదించి అతి భారీ మెజార్టీతో గెలిపించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జయదర్శిని ఎంక్లేవ్ నందు మంచి నీటి కటకట సమస్య తీవ్రంగా ఉండేదని ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారమైందని, మంచినీటి సమస్యను పరిష్కరింపచేసిన ఎమ్మెల్యే కు మా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు పూజారి వసంతలక్ష్మణ్ గౌడ్, జంధా కుమార్, నాయకులు చింతల దేవేందర్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చిన్నా రెడ్డి, కోశాధికారి కృష్ణ కిషోర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మారోజు వీరన్న పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదాయకం

- జేఎంసి విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ అధ్యక్షుడు సోమాచారి



**జవహర్‌నగర్, మే 18 (నినాదం న్యూస్):** దీన జన బహుజనుల హక్కుల కోసం ఉద్యమించిన మారోజు వీరన్న పోరాటపటిమ యువతకు స్ఫూర్తిదాయకమని యువత ఆయన అడుగుజాడల్లో పయనించాలని జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ అధ్యక్షుడు మారోజు సోమాచారి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో మారోజు వీరన్న వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఊరురా తిరిగి ప్రజలను చైతన్యం చేయడంలో మారోజు వీరన్న సేవలు అజరామ మని మారోజు వీరన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మారోజు వీరన్న ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో జన్మించిన మారోజు వీరన్న పేద తాడిత బీద జనుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. మారోజు వీరన్న ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని తెలిపారు. అనంతరం మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాషా పల్లి రమేష్ చారి, రమేష్ బాబు, ఏక స్వామి, పరుశు రాం, రామదాసు, సదానంద చారి, దయాకర చారి ,గాలయ్య, పుల్లయ్య, ఆంజనేయులు ,సత్యం చారి, సూర్య చారి, తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**కొడంగల్, మే 18 (నినాదం న్యూస్):** కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన బాయికాడి శ్రీనివాస్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. కుటుంబ యజమాని అకాల మరణం తో కుటుంబం మనోవేదన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ ఎం. కృష్ణంరాజు కుటుంబ యజమానిని కోల్పోయి ఇబ్బంది పడుతున్న కుటుంబ సభ్యులకు భరోసానివ్వాలనీ భావించి తనవంతు గా రూ"10 వేలు ఆర్థిక సాయం అందించారు. అధైర్యపడవద్దనీ, ముమ్ముందు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తనవంతు సహకారం అందిస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో లక్ష్మప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

## పదో తరగతి సిబిఎస్‌సి ఫలితాలలో.. అద్భుతాలకు కేరాఫ్ అడ్రస్ మాంట్రిడ్జ్ హై స్కూల్

- 100% ఫలితాలతో పాఠశాలకు పేరుతెచ్చిన ఆణిముత్యాలు
- అన్నురాజ్ సింగ్ 500 మార్కులకు 456 మార్కులతో "ఏ" గ్రేడ్ పొందాడు
- 400 వరకు మార్కులు సాధించిన మరో 11 మంది పాఠశాల ఆణిముత్యాలు



అన్నురాజ్ సింగ్

**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి సిబిఎస్ఇ పరీక్షా ఫలితాలలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో ఉన్న మాంట్రిడ్జ్ విద్యార్థులు సాధించిన ఫలితాలు పాఠశాల అద్భుత ఫలితాలకు కేరాఫ్ అడ్రస్ గా మాంట్రిడ్జ్ హైస్కూల్ పేరును నిలిపారని పాఠశాల ప్రిన్సిపల్ శారదా యాదవ్ తెలిపారు. 2025 సంవత్సరంలో నిర్వహించిన వార్షిక పరీక్ష ఫలితాలలో 100% ఫలితాలు సాధించడంతోపాటు అన్ను రాజ్ సింగ్ అనే విద్యార్థి 500 మార్కులకు గాను 456 మార్కులు సాధించి "ఏ "వన్ గ్రేడ్ గా నిలిచాడు. మంచని శ్రీ కుమార్ 449 మార్కులతో రెండవ స్థానములో "ఎ"టు విద్యార్థిగా నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ శారద యాదవ్ పేర్కొన్నారు. ఆకుల సహాశ్ర 440 మార్కులతో "ఎ" టు గ్రేడ్ సాధించడం, కె ఎస్ చరణ్ 426 మార్కులతో "ఎ"టు గ్రేడ్ పొందారన్నారు. సింగిర్తి సాయి హర్ష 423 మార్కులు సాధించగా, దేవరపల్లి హర్షిత 418 మార్కులు, దేవబత్తిని విగ్నేష్ చౌదరి 416 మార్కులు సాధించారని, దేవర్ష్ చౌహాన్ 411 మార్కులు పొందగా, వర్దేవ్ సాయి శరణ్య అలంకృత 409 మార్కులు, పెరుమళ్ళ భువన శ్రీ 407 మార్కులు, ఈ. మానష శ్రీ 402 మార్కులు, కలిదిండి నీతు శ్రీ 400 మార్కులు సాధించి "ఏ" టు గ్రేడ్ పొందినట్లు ప్రిన్సిపాల్ వివరించారు. 449 నుండి 400 మార్కుల వరకు సాధించిన 11మంది పాఠశాల ఆణిముత్యాలు "ఏ" టు గ్రేడ్ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ శారద యాదవ్ తెలిపారు. పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆమె అభినందనలతో పాటు ఆశీస్సులు అందజేశారు. మాంట్రిడ్జ్ హై స్కూల్ విద్యార్థులు సి బి ఎస్ సి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యద్భుతాలు సాధించుటకు పాఠశాల యాజమాన్యం అనునిత్యం తరగతుల పర్యవేక్షణతో పాటు, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించడం, పాఠ్యాంశాలను బోధించే ప్రతి ఉపాధ్యాయులు అత్యాధునిక అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ విద్యాబోధన చేయించడమే ఈ ఫలితాలకు నిదర్శనమని ఆమె వాపోయారు. పదో తరగతి సిబిఎస్ఇ వార్షిక పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణతతో పాటు అద్భుతాలు సాధించిన విద్యార్థులందరినీ పాఠశాల చైర్మన్ ఎన్ వెంకటరాజు, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వినయ్ వర్మ లు పాఠశాల ఆణిముత్యాలతో పాటు 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ అభినందిస్తూ, శుభాశీస్సులు అందజేసి భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధించి జీవిత లక్ష్యాలను చేరుకోవాలని అందుకు కావలసిన క్రమశిక్షణతో కూడిన కఠోర శ్రమను పాటించాలని సూచించారు. తమ పాఠశాలకు అత్యద్భుత ఫలితాలు సాధించుటకు సహకరించిన అధ్యాపక బృందానికి, అందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు వారు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.


## పేదల ఆకలి తీర్చడమే నా ధ్యేయం



**అల్వాల్, మే 18 (నినాదం న్యూస్):** పేద ప్రజల ఆకలి తీర్చడమే అఫ్జల్ ఫౌండేషన్ ఉద్దేశమని వ్యవస్థాపక అధ్యక్షుడు మమ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు, శామీర్పేట్ గ్రామంలోని తన నివాసంలో ఇకనుండి ప్రతి ఆదివారం తాను నూతనంగా నెలకొల్పనున్న అఫ్జల్ ఖాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. పేదల ఆకలి తీర్చడమే ప్రదాన ఉద్దేశ్యం తో ముందుకు వస్తున్నా, (గతం లో నే అఫ్జల్ ఫౌండేషన్ గురించి మీతో చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది. అది ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో లో నే ఉంది. దాని కార్యచరణ మాత్రం మీ అందరి ఆశీస్సుల తో ప్రారంభం అయినట్లే)"అఫ్జల్ ఫౌండేషన్ " ను ఆశీర్వదించండి, ఎక్కడా కూడా పేదలు ఆకలి తో అలమటించ కూడదు. మన కడుపు నిండటం ప్రధానం కాదు, హృదయం నిండుగా ఉండాలి". ఇదే కాక నా దృష్టిలో నిస్సహాయులు, పేద ప్రజలకు అండగా ఉండాలన్న ది నా దృడ సంకల్పం. నన్ను చూసి పది మంది లో కదలిక వస్తే చాలు సహాయం చేయదలచిన వారు ఫోన్ పే, గూగుల్ పేనెంబర్ "8008863627"ను గమనించగలరు. స్కానర్ కూడా జత చేస్తున్నాను. నాకు దేవుడి ఆశిస్సులు మిత్రుల , ఆప్తుల ఆశిస్సులు ఉన్నంత వరకు ఈ సేవా కార్యక్రమాలుచేస్తానన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారం

- అభివృద్ధికి కొలను హనుమంత రెడ్డి భరోసా..



**కుత్బుల్లాపూర్, మే 18 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 4వ డివిజన్ ప్రజలు, పలుకాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న కులను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం, కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు. వీలైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం కాలనీ వాసులు కొలను హనుమంత రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, యుగంధర్ రెడ్డి, వెంకట్రావు, సుబ్బు, శివ కుమార్ యాదవ్, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి: మహంకాళి భిక్షు



**జవహర్‌నగర్, మే 18 (నినాదం న్యూస్):** ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని, బీసీ విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని, పేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహనీయుల విగ్రహాల వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం ప్రైవేటు విద్యా వైద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ల అమలుకై పోస్టర్ను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మహంకాళి భిక్ష మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం కనీస వేతనాలను కార్మికులకు వారి సౌకర్యాలైన ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ డబల్ ఓటి, సౌకర్యాలు కల్పించాలని కార్మికుల పనిగంటలు ఎనిమిది గంటలకంటే ఎక్కువ ఉండకూడదని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారి వేతనాలను కార్మిక బోర్డు సూచించిన విధంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పత్రికారంగంలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఇండ్లు వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ ఆశయ సాధన కోసం కుల మత రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కన్వీనర్ గద్దం శ్రీనివాస్, జవహర్ నగర్ మాదిగ సంక్షేమ కమిటీ అధ్యక్షులు బైరపాక జేసుదాస్ చక్రవర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కొయ్యాడ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా కన్వీనర్ విజయ శంకర్ గాదే రమేష్, ప్రభాకర్, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల తప్పిదాల వల్ల
# కోట్ల రూపాయల ప్రజాధనం వృథా



**కరీంనగర్, మే 18(నినాదం న్యూస్):**
గత పాలకుల తప్పిదాల వల్ల,నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందని దానికి పారదర్శ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమేంటని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు .కరీంనగర్ కళలతో కళాకారులతో అభివృద్ధి సంక్షేమంతో కలకలలాడుతుందని పచ్చ కామెర్లోళ్లకు లోకమంతా పచ్చగానే కనిపిస్తోందని బిఆర్ఎస్ శాసనసభ్యులు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డి లను మాజీ బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా అర్హులకు మాత్రమే ఇచ్చే విధంగా ఎవరి ప్రమేయం లేకుండా జరుగుతుందని అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గత బిఆర్ఎస్ పాలనలో ఏపథకమైనా పింక్ చొక్కాలకు మాత్రమే వర్తించేదని నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కేబుల్ బ్రిడ్జిపై డైనమిక్ లైటింగ్ కోసం ఆరు కోట్లు ఖర్చు పెట్టారని టెండర్ ప్రక్రియలో దాని భాధ్యత భద్రత మరచిపోవడం వల్ల వెలిగించిన నెల రోజుల్లోనే విలువైన సామగ్రి దొంగల పాలయ్యాయని దానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమేంటని ప్రశ్నించారు.కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చుపెట్టి ఐల్యాండ్లు సుందరీకరణ చేశారు కానీ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల రెండు మూడు సంవత్సరాలలోపే ఎక్కడికక్కడ ఊడి పోతున్నాయని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.స్మార్ట్ సిటీ నిధులు పదహారు కోట్లు ఖర్చు పెట్టి డంపు యార్డులో బయో మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తే అది ఎందుకు పనికి రాకుండా పోయిందని దానికి భాధ్యత ఆనాటి బిఆర్ఎస్ పాలక వర్గానిది కేంద్ర ప్రభుత్వ నాయకులది కాదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకుల వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో దన్నసింగ్,జిడి రమేష్, కోడూరి రవీందర్ గౌడ్,బత్తిని చంద్రయ్య,మార్క రాజా గౌడ్,నదీమ్,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన

**-మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్**



**కరీంనగర్, మే 18(నినాదం న్యూస్):**
ఆదివారం రోజున నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. మొదటగా గోదాం గడ్డలోని ముస్లిం స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. తదనంతరం సాయినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్య పిల్లల ఆసుపత్రిని ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం.. కొత్తపల్లి మండలంలోని బదిపల్లి గ్రామంలో శ్రీ అలర్మేల్ మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా నేడు కళ్యాణ్ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గంగుల హాజరై కళ్యాణోత్సవం లో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల ను ఆలయ కమిటీ బాద్యులు ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గంగుల తో పాటు మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, దుర్శేడ్ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు మిడిదొడ్డి నవీన్ లు అదేవిధంగా బద్ది పెల్లిగ్రామంలో జరిగిన కళ్యాణ వేడుకల్లో సూడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కరీంనగర్ నగర బిఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు తిరుపతి,మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయకమిటి బాద్యులు పాల్గొన్నారు.

# నగరాన్ని భ్రష్టు పట్టించింది బిఆర్ఎస్ కాదా?

- **నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
- **పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**



**కరీంనగర్, మే 18(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చూసి ఓర్చుకోలేని మాజీ మంత్రి, కరీంనగర్ శాసన సభ్యుడు గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది.10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ కరీంనగర్ ను కాకవీకాలం చేసి నాలుగు జిల్లాలుగా విడదీసిన ఘనత టీఆర్ఎస్ పార్టీది కాదా కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అలాగే కొత్త రేషన్ కార్డులను ప్రతి గ్రామంలో ఇస్తుంది అది కమలాకర్ గారికి కనబడుట లేదా కావాలంటే ఆయన స్వయంగా వెళ్లి గ్రామ గ్రామం తిరుగుతూ ఒకసారి ఇందిరమ్మ ఇల్లు అదే విధంగా రేషన్ కార్డులకు సంబంధించినటువంటి సమాచారాన్ని తెలుసుకుంటే మంచిది స్మార్ట్ సిటీ పేరు మీద 100 కోట్ల రూపాయలు వస్తే అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నగర అభివృద్ధి విషయంలో వెనుకడుగుకు టిఆర్ఎస్ కారణం కాదా?? మీరు వేసిన తీగల వంతెన పైపై మెరుపులే తప్ప పూర్తిస్థాయిలో నాణ్యమైనదిగా ఎందుకు చేయలేకపోయారో మాజీ మంత్రి గంగుల కమలాకర్ చెప్పాలి చివరకు అభివృద్ధి పేరుతో కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పేరును కేసీఆర్ గెస్ట్ హౌస్ గా మార్చి అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మెప్పు కోసం ప్రాకులాడి గెస్ట్ హౌస్ పేర్లు కూడా మార్చిన ఘనత మీది... కేవలం కుటుంబ పాలనలో నడిచిన బి ఆర్ ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేసింది నిజం కాదా జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎవరని గంగుల అడగడం హాస్యస్పదం.ఉమ్మడి కరీంనగర్ జిల్లా గురించి మాట్లాడే మాజీ మంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన కొండగట్టు వేములవాడ యొక్క అభివృద్ధి కోసం అప్పుడు ఎందుకు మాట్లాడలేదు... రాష్ట్రంలో అధికారం కోల్పోతే తప్ప గంగుల కమలాకర్ కు అభివృద్ధి గుర్తుకు రాదా కరీంనగర్ జిల్లా ప్రజలకు ఏం చేశారో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జిల్లా కేంద్రాన్ని ఏం అభివృద్ధి చేశారో గంగుల కమలాకర్ శ్వేతపత్రం విడుదల చేయాలి..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లోపే జిల్లా కేంద్రం అభివృద్ధితో పాటు నియోజకవర్గాల వారీగా నిధులు కేటాయిస్తూ, ఉంటే అది చూసి ఓర్చుకోలేని టిఆర్ఎస్ నాయకులు గగోలు పెడుతు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ పార్టీని, ఆ పార్టీ నాయకులను ప్రజలు పట్టించుకునే రోజులు పోయాయని బి ఆర్ఎస్ ఎస్ నాయకులు గుర్తించాలన్నారు.

# పాకిస్తాన్ దుశ్చర్యలను తెలుసుకోండి

**-ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**



**కరీంనగర్, మే18 (నినాదం న్యూస్):**
పాకిస్తాన్ దుశ్చర్యల ను భారతీయులు తెలుసుకోవాలని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.ఆదివారం ప్రజా మిత్ర కార్యాలయంలో ఏర్పాటు, చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాకిస్తాన్ దేశం, భారతదేశంపై జరుగుతున్న తీవ్రవాద కార్యకలాపాలను అర్థం చేసుకోవాలంటే దాని వెనుక ఉన్న చరిత్రను అధ్యయనం చేయాల్సి ఉందన్నారు.1930 నుండి 1947 మధ్యకాలంలో భారతదేశం స్వాతంత్ర ఉద్యమ పోరాటం జరుపుతున్నప్పుడు మత ఆధారంగా పాకిస్తాన్ దేశాన్ని ఏర్పాటు చేయాలని అన్న శక్తుల పూర్వపరాలను అధ్యయనం చేయాలి అన్నారు. తర్వాత 1947 నుండి 1971 మధ్యకాలంలో పాకిస్తాన్ దేశం ఏర్పడ్డ తర్వాత జరిగిన పరిమాణాలను అధ్యయనం చేయాల్సి ఉందన్నారు.ఈ విషయాలపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ రాజకీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, సామాజిక సంస్థలు, మేధావులు ప్రజలను చైతన్య పరచాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ కోరారు .ఈ మీడియా సమావేశంలో కొంపల్లి రవీందర్, గాజం నరేందర్, బైరం రాజేందర్, శ్రీరాముల కిషన్, నాగరాజులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా హనుమాన్ శోభాయాత్ర

- **భారీ శ్రీరాముని, హనుమాన్ విగ్రహాలతో ఊరేగింపు**
- **హనుమాన్ నామస్మరణతో మారు మ్రోగిన జమ్మికుంట**
- **విశ్వ గురువు స్థానంలో భారతదేశం**

**శ్రీ శ్రీ సిద్ధ యోగి స్వామి చైతన్య ఆనంద మహారాజ్**







**.జమ్మికుంట, మే 18(నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలో శ్రీ రామ హనుమాన్ శోభాయాత్రను శనివారం సాయంత్రం కమనీయంగా వైభవోపేతంగా నిర్వహించారు. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ శ్రీ రాముని, హనుమాన్ విగ్రహాలతో ఊరేగిస్తూ ర్యాలీ నిర్వహించారు. శ్రీరాముని శోభయాత్రను ఒగ్గు కళాకారులు భరతనాట్యం మహిళా కోలాటం బోనాల తో మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి శుభ యాత్రలో పాల్గొన్నారు. జమ్మికుంట లోని అన్ని చౌరస్తాలలో, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన హనుమాన్ జండాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.. ఈ శోభయాత్రని మోతుకులగూడెం చౌరస్తా నుండి బొమ్మల గుడి శివాలయం వరకు నిర్వహించారు.. ప్రత్యేకంగా అలంకరించిన రెండు ట్రాక్టర్ వాహనాలపై శ్రీ రాముని, హనుమాన్ భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. మహిళలు బోనాలతో అలంకరించుకొని స్వామివారి ముందు డ్యాన్సులు చేస్తూ స్వాగతం పలికారు డప్పు కళాకారులు డప్పు విన్యాసాలతో కోలాట మహిళా బృందాలు కోలాటపాటలతో నృత్యాలు చేయగా యువకులు భక్తులు హనుమాన్ భక్తి గీతాలకు జెండాలతో డ్యాన్స్ చేస్తూ అలరించారు.. సుమారు రెండు కిలోమీటర్ల దూరం జరిగిన శోభాయాత్రలో హాజరైన భక్తులు శ్రీరామ జయరామ జయ జయ రామ నామాలతో పట్టణం మార్మోగింది శోభయాత్రకు హాజరైన భక్తులతో రోడ్డు కిక్కిరిసిపోయింది.. మహిళలు పెద్ద ఎత్తున హాజరై స్వామివార్లకు పూలు పండ్లు కొబ్బరికాయలు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్ళించడం ద్వారా శోభయాత్ర ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా కొనసాగింది..

**విశ్వ గురువు స్థానంలో భారతదేశం....**
**సిద్దేయోగి స్వామి చైతన్య ఆనంద్ మహారాజ్..**
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ శ్రీ సిద్దేయోగి స్వామి చైతన్య ఆనంద్ మహారాజు మాట్లాడుతూ విశ్వగురు స్థానంలో ఉండబోతుందని మొన్న జరిగిన బహల్గాం దాడిని భారత దేశం చాలా చాకచక్యంగా దాడిని తిప్పి కొట్టిందని వారికి అండగా నిలబడిన ప్రధానమంత్రి ధైర్యాన్ని ప్రపంచ దేశాలు అభినందించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఇలాంటి యాత్రల వలన భక్తి భావం పెంపొంది దేశంపై ప్రేమ బాధ్యత పెరుగుతుందని పాకిస్తాన్ లాంటి దేశాలకు మన సత్తా ఏమిటో చూపాలంటే ప్రతి ఒక్కరిలో దైవభక్తి దేశభక్తి పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కో కన్వీనర్ పొన్నగంటి రవి వివిధ ఆలయాల ప్రతినిధులు పొన్నగంటి మల్లయ్య కర్ర సుబ్బారావు సిరిమల్లె జయేందర్ పొన్నగంటి సంపత్ సామల ప్రతాపరెడ్డి ముదిగంటి ప్రకాష్ రెడ్డి ఆకుల రాజయ్య కొండల పాపయ్య బత్తు శివ కుమార్ శ్రీల జయప్రకాష్ బూడుగుల మహేందర్ మురికి మహేష్ కొండ్ల నాగేష్ ఎడ్ల రాజేందర్ మామిడి ఐలయ్య 13 రవీందర్ ఏపూసి శ్రీనివాస్ టంగుటూరి రాజకుమార్ బిజెపి నాయకులు కులగాని రాజు పుప్పాల రఘు శీలం శ్రీనివాస్ శ్రీ రామ్ శ్యామ్ టెక్కలి చెందు కైలాసకోటి గణేష్ తోపాటు వర్తక సంఘం సభ్యులు, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యులు తమ సేవలను అందించారు. పట్టణంలోని భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు..

# తనుగులలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్):**
2011-2012 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సుమారు 13 సంవత్సరాలు తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆదివారం కలుసుకొని ఒకరికొకరు ఆలింగలనం చేసుకొని ఆత్మీయత పంచుకొని అందంగా గడిపారు. ఇన్ని రోజులు ఎక్కడో ఉన్నారో తెలియదు ,ఊరుకోకరు ఉద్యోగరీత్యా, కుటుంబ బాంధవ్యాల రిత్యా, బాధ్యతతో సతమతమయ్యే మిత్రులంతా 13 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి బాధలు ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు.లి స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారు జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే.. తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి తలపై మొట్టికాయలు వేసి విద్యాబుద్ధులు నేర్పిన సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి జీవితానికి అర్థం చెప్పిన అప్పటి గురువుల (ఉపాధ్యాయుల) అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు ,పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గరిపారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. లిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,ఆకినపెల్లి వెంకటేశ్వర్లు, మంగళపల్లి సంపత్, చెన్న బోయిన సమ్మయ్య,మారేపల్లి విజయ కుమారి, పూర్వ విద్యార్థులు బిజిగిరి సాయినాథ్, జూపాక శ్యామ్, వంశీ, సందీప్, గోనే ప్రశాంత్, రుద్రవరం అనూష, ఇంగే వనిత, స్వప్న, వరలక్ష్మి, గిరిబాబు, వంశీకృష్ణ, మారేపల్లి ప్రశాంత్, శ్రీకాంత్, సుమంత్, మహేష్, తోట లావణ్య, జ్యోత్స్న, స్వప్న, భార్గవి, రమ్య అనుముల శ్రీకాంత్ తిరుమల రావు, బెజ్జాల వేణు, జంపయ్య, జై ద రాజేష్ బొల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయండి

- **కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**
- **సిఐ రామకృష్ణ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**



**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణానికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సీఐ రామకృష్ణ గౌడ్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ, బదిలీలలో భాగంగా జమ్మికుంట పట్టణ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సిఐ రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేస్తూ వారి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని వారిని కోరినట్లు తెలిపారు. విధి నిర్వహణలో వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా పార్టీ పరంగా మా సేవలను అందిస్తామని ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అందులో భాగంగా ప్రభుత్వ అధికారులకు పార్టీ నుండి ఎలాంటి సహాయం కావాలన్నా స్వచ్ఛందంగా అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపార కేంద్రంగా పేరు పొందిన జమ్మికుంటలో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతిభద్రతలను కాపాడాలని వారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్ గౌడ్ రాజేశ్వరరావు జిల్లా సెక్రెటరీ గూడెం సారంగపాణి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములుగురి సదయ్య హుజరాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పంజాల అజయ్ గౌడ్ కాంగ్రెస్ నాయకుడు పాతకాల అనిల్ ప్రణయ్ ప్రభుదాసు తిరుపతి శ్రీనివాస్ శ్రీకాంత్ కమలాకర్ సుధాకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలి



**కరీంనగర్, మే18(నినాదం న్యూస్):**
హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న “ హిందూ ఏక్తాయాత్ర ఈనెల 22న జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని కొత్తపల్లి బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కొత్తపల్లి బిజెపి నాయకులు , కార్యకర్తలతో హిందూ ఏక్తా యాత్ర సన్నాక సమావేశం జరిగింది . ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రప్రదమంగా కరీంనగర్లో పదేళ్ల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర మరింత వైభవంగా జరిగేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగే యాత్ర కొనసాగు తుందని, రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి సమావేశంలో కొత్తపల్లి పట్టణ హరీష్, నాయకులు కంచె శేఖర్ శివకుమార్, పల్లె శ్రీనివాస్, పరశు రాములు, రవి ప్రసాద్, రాజేంద్రప్రసాద్, యువమోర్చా నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పరశురామారావు



**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలం చిన్న కొమటిపల్లి రోడ్డు నుండి వావిలాల, బెల్లంపల్లి మంచిర్యాల కి నిత్యం రవాణాతో రద్దీగా ఉండే రహదారిలో గుంత ఉండడంవల్ల నిత్యం రవాణాదారులకి ఇబ్బంది కలిగిస్తూ అతి ప్రమాదకరంగా ఉండడంతో గమనించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురామారావు దగ్గర ఉండి ఆ గుంత ను గూర్చి వేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న గుంతకి సంబంధించిన విషయాన్ని ఆర్ అండ్ బి అధికారులకు పలుమార్లు చెప్పిన ఫలితం లేనందున జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ రావు ప్రమాదాలు జరుగకుండా చొరవ తీసుకొని ఆ గుంత ను జెసిబి సాయంతో మొరం తో నింపి మరమ్మత్తులు చేయించారు. ఈ విషయాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

## హిందూ ఏక్తాయాత్రకు
# రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు

**-బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్, మే 18(నినాదం న్యూస్):**
హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందువుల సంఘటితశక్తి చాటి చెప్పేల నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. ఈనెల 22 కరీంనగర్లో జరిగే హిందూ ఏక్తా యాత్ర సంబంధించి ఆదివారం రోజున బిజెపి శంకరపట్నం అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రి, బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత 13సంవత్సరాలుగా ఏక్తా యాత్ర ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున హిందువుల సంఘటితశక్తి , స్వాభిమానాన్ని చాటేందుకు కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్లో సాంప్రదాయంగా , వైభవంగా హిందూ ఏక్తా యాత్రను బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. హిందూ ఏక్తాయాత్ర ను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరుకావాలని కోరారు. శంకరపట్నం మండలం బిజెపి శ్రేణులందరూ హిందూ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి తగిన కృషి చేయాలన్నారు. అనంతరం బిజెపి శ్రేణులు హిందూ ఏక్తా పోస్టర్లను , స్టిక్కర్లను ఆవిష్కరించి , పలు వాహనాలకు అతికించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ దొంగల రాములు, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, రాచమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, నిమ్మిశెట్టి సంపత్, పోతునూరి రాజు, వడ్లకొండ రాజేందర్, బొజ్జ సాయి ప్రకాష్, గుండ్ల రాజు, తోట అనిల్, తిరుపతి, పొద్దుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో
# ప్రధాని దిష్టి బొమ్మ దహనం



**జమ్మికుంట, మే 18 (నినాదం న్యూస్):**
లోక్ సభ ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ బీహార్ రాష్ట్రం దర్భంగా లో అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను రాహుల్ గాంధీ ని కలవనీయకుండా కేంద్ర పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. బిజెపి ప్రభుత్వ నియంత పరిపాలనకు నిరసనగా హుజురాబాద్ మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చల్లూరి విష్ణువర్ధన్ అధ్యక్షతన పంజాల అరవింద్ యువజన అధ్యక్షులు ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా చల్లూరి విష్ణువర్ధన్ పంజాల అరవింద్ మాట్లాడుతూ,రాహుల్ గాంధీ కి ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేని మోడీ సర్కార్ రాహుల్ గాంధీ పర్యటనలను అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు...బిజెపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన రాహుల్ గాంధీకి దేశ ప్రజల్లో ఉన్న ఆదరణను పోగొట్టలేరని స్పష్టం చేశారు... త్వరలోనే మతతత్వ బిజెపి పార్టీకి దేశ ప్రజలు సరైన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అద్యక్షులు పంజాల అరవింద్ ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్, సందీప్, అరుణ్, అసెంబ్లీ కార్యదర్శి చిట్యాల రేవంత్, కార్యదర్శి పంజాల రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు త్రినేష్, సాయి, బన్నీ, సాయి, రవితేజ, బన్నీ, రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నినాదం

అవని

సోమవారం, తెలంగాణ
19 మే 2025
www.ninadam.co.in

# వాకింగ్.. రన్నింగ్.. ఆరోగ్యానికి ఏది మేలు?



మన శరీర ఆరోగ్యం కోసం నిత్యం ఏదో ఒక రకమైన వ్యాయామం చేస్తుండాలి. కానీ ముందుగా ఏది తీసుకోవాలో తెలుసుకోవాలి. రోజువారీ వ్యాయామంలో వాకింగ్ లేదా రన్నింగ్ ఒక ముఖ్యమైన భాగం. కానీ ఇందులో ఏది మంచిదో తెలుసుకోవాలి.. నిజానికి, వాకింగ్, రన్నింగ్ ఈ రెండూ గణనీయమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కానీ ఈ రెండూ తీవ్రత, ప్రయోజనాలను భిన్నంగా కలిగి ఉంటాయి. కానీ ఈ రెండింటిలో రన్నింగ్ ఎక్కువగా ప్రభావితం చేసే వ్యాయామం. వాకింగ్ కంటే ఎక్కువ కేలరీలను వేంగంగా బర్న్ చేస్తుంది. హృదయ సంబంధ ఫిట్‌నెస్‌ను పెంచుతుంది. అయితే ఇది కీళ్లపై ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది పాదాల గాయాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

కానీ నడక మరింత సున్నితంగా ఉంటుంది. ఇది కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి సహాయపడుతుంది. కొత్తగా వ్యాయామం చేసే వారికి మంచి వ్యాయామం ఇది. వాకింగ్, రన్నింగ్.. ఎంపిక వ్యక్తిగత ప్రాధాన్యత, ఫిట్‌నెస్ లక్ష్యాలకు సంబంధించినది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఫిట్‌నెస్ నిపుణులు వారానికోసారి నడక లేదా పరుగు ద్వారా శారీరక శ్రమ చేయాల నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. నడక, పరుగు రెండూ ఆరోగ్య ప్రయోజనాలతో ముడిపడి ఉన్నాయి. రెండూ అధిక బరువు, ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, గుండెపోటు వంటి ఇతర ఆరోగ్య ప్రమాదాలను కూడా తగ్గిస్తాయి. కానీ ఏ అభ్యాసం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో మీరు తెలుసుకోవడం ముఖ్యం.

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పరిగెత్తడం కంటే నడక మంచిదా? కాదా? అని చెప్పడం అంటున్నారు. ఎందుకంటే పరిగెత్తడం సమయంతో కూడుకున్నది. ఎందుకంటే 1 కి.మీ పరిగెత్తడానికి 6-8 నిమిషాలు పడుతుంది. 2 కి.మీ నడకకు 20-25 నిమిషాలు పట్టవచ్చు. నడక కంటే పరుగు వల్ల ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. నడకకు బదులు అధిక దూరం పరిగెత్తడం వల్ల హృదయ సంబంధ దృఢత్వం చాలా వరకు మెరుగుపడుతుంది. పరుగు వల్ల కీళ్ళు, స్నాయువులపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అందువల్ల, నడక కంటే గాయాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్, ఊబకాయం, తీవ్రమైన గుండె జబ్బులు వంటి సమస్యలు ఉన్నవారు పరిగెత్తడం కష్టంగా ఉంటుంది. అందువల్ల ఇలాంటి వారికి వాకింగ్ (నడక) మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

# మామిడి తొక్క పడేస్తున్నారా..?

## ఎన్ని ఉపయోగాలో తెలిస్తే..



ప్రస్తుతం మామిడి పండ్ల సీజన్ నడుస్తోంది. వేసవి కాలంలో వీటికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. మామిడిలో అద్భుతమైన రుచితో పాటు, పోషకాలు కూడా సమృద్ధిగా నిండి ఉన్నాయి.అందుకే మనలో చాలా మంది మామిడి ప్రియులు ఉంటారు. అయితే, దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండు లోపల గుజ్జు తినేసి, తొక్కలు పడేస్తుంటారు. కానీ ఈ మామిడి తొక్కలతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని తెలిస్తే షాక్ అవుతారు..అవును మామిడి తొక్కలో పుష్కలమైన పోషకాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మామిడి తొక్కలో విటమిన్ ఎ , సి, కె, ఫోలేట్, మెగ్నీషియం, కోలిన్, పొటాషియం మాత్రమే కాకుండా ఫైబర్, మొక్కల సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్లు, కెరోటినాయిడ్లు, పాలీఫెనాల్స్ ఉంటాయి. మామిడి తొక్క ప్రయోజనాలు, వాటితో ఎలాంటి వంటకాలు తయారు చేస్తారో ఇక్కడ తెలుసుకుందాం..

మామిడి తొక్కలతో టీ..
మామిడి తొక్కతో టీ తయారుచేసుకోవచ్చు. మామిడి తొక్కలను నీటిలో ఉడికించాలి. దీంట్లో కొద్దిగా తేనె. నిమ్మరసం కలిపి తీసుకుంటే చాలా రుచిగా ఉంటుంది. మామిడి తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉంటాయి. ఇవి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి.

పచ్చడి.. కాయలతో పచ్చడి చేయడం చూశాం.. కానీ తొక్కలతో పచ్చడి చేయడం విన్నారా. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి ఆవాలు పొడి, ఉప్పు, మిరప పొడి, నూనెతో కలిపి కొన్ని రోజులు మాగేలా ఉంచాలి. ఈ పచ్చడి భోజనంలో వేసుకుంటే రెండు ముద్దలు ఎక్కువ తింటారు.

టీ.. రిఫ్రెషింగ్ టీ కోసం టీ తాగాలనుకునే వారు మామిడి పండు తొక్కతో కూడా టీ తాగవచ్చు. తొక్కలను ఎండబెట్టి మెత్తగా పొడి చేసి వేడి నీటిలో వేసి కాసేపు ఉడకనివ్వాలి. అనంతరం టీని తాగాలి. కొద్దిగా తేనె లేదా చక్కెర జోడించి తాగితే బాగుంటుంది.

జామ్.. మామిడి తొక్కలను ఉపయోగించి తియ్యనైన జామ్ తయారు చేసుకోవచ్చు. మామిడి తొక్కలను బాగా కడిగి మెత్తగా గ్రైండ్ చేయాలి. అనంతరం చక్కెర, నిమ్మరసంతో కలిపి మందమైన పాత్రలో ఉడికించాలి. ఈ జామ్‌ను బ్రెడ్, చపాతీతో తినవచ్చు.

స్మూతీ.. మామిడి తొక్కలతో స్మూతీని సులభంగా తయారు చేయవచ్చు. తొక్కలను బాగా కడిగి, పెరుగు, తేనె, ఇతర పండ్లతో కలిపి బ్లెండ్ చేయాలి. ఈ స్మూతీ విటమిన్లు, ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఆదర్శంగా ఉంటుంది.క్యాండీ.. తియ్యనైన క్యాండీని మామిడి పండ్లతో తయారు చేయవచ్చు. తొక్కలను సన్నగా కట్ చేసి చక్కెర సిరప్‌లో ఉడికించాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని ఎండబెట్టాలి. ఈ క్యాండీ సహజమైన తీపిని అందిస్తుంది.

# బెల్లం.. చక్కెర.. ఏది ఆరోగ్యానికి మంచిది?



స్వీటెనర్లు.. అంటే చక్కెర, బెల్లం ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే రెండు ఎంపికలు. ఈ రెండూ చెరకు నుంచే ఉత్పత్తి చేస్తారు. కానీ వాటి ఉత్పత్తి ప్రక్రియలు, పోషక పదార్థాలు, ఆరోగ్య ప్రభావాలలో భిన్నంగా ఉంటాయి.అదే చక్కెర తినేవారికి, బెల్లం తినేవారికి మధ్య తేడాను సూచిస్తుంది. అస్సలు చక్కెర తినకుండా.. బెల్లం మాత్రమే వాడావాళ్లు మనంలో చాలా మందే ఉన్నారు. ఏ చింతాలేకుండా రెండింటినీ ఉపయోగించే వారు కూడా ఉన్నారు.



**చక్కెర- బెల్లం మధ్య తేడా ఏమిటి?**

చక్కెరను సాధారణంగా టేబుల్ షుగర్ అని పిలుస్తారు. ఇది ప్రధానంగా చెరకు దుంపల నుంచి తయారు చేసిన స్ఫటికాకార స్వీటెనర్. తయారీ ప్రక్రియలో శుద్ధి, బ్లీచింగ్, స్ఫటికీకరణ ఉంటాయి. ఫలితంగా సుక్రోజ్ శుద్ధి చేయబడిన రూపంలో లభిస్తుంది.

**చక్కెర రకాలు**

తెల్ల చక్కెర.. అత్యంత సాధారణ రకం ఇది. అధిక శుద్ధి చేయబడినది. పోషకాలు లేనిది.బ్రౌన్ షుగర్.. ఇది తెల్ల చక్కెర కంటే కొంచెం ఎక్కువ ఖనిజ పదార్థాన్ని అందిస్తుంది.

ముడి చక్కెర.. తక్కువ శుద్ధి చేయబడినది. ఎక్కువ మొత్తంలో సుక్రోజ్ కలిగి ఉంటుంది.బెల్లం ఎలా తయారు చేస్తారు?

బెల్లం అనేది శుద్ధి చేయని సహజ స్వీటెనర్. దీనిని చెరకు రసం లేదా తాటి రసాన్ని గట్టిపడే వరకు మరిగించి తయారు చేస్తారు. చక్కెరలా కాకుండా ఇది కారామెల్ లాంటి రుచిని, ముదురు రంగును ఇస్తుంది.

**బెల్లం ఆరోగ్య ప్రయోజనాలు**

బెల్లంలో ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యం, కండరాల పనితీరు, రక్తంలో మెరుగైన ఆక్సిజన్ రవాణాకు సహాయపడతాయి.

శుద్ధి చేసిన చక్కెర వల్ల కలిగే త్వరిత చక్కెర పెరుగుదలకు భిన్నంగా, బెల్లంలోని సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు శక్తిని నెమ్మదిగా, స్థిరంగా విడుదల చేస్తాయి.

భోజనం తర్వాత బెల్లం తినడం ఒక సాధారణ పద్ధతి. ఎందుకంటే ఇది జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుందని, మంచి ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుందని భావిస్తారు.

దీని సహజ యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటం ద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

చక్కెర కంటే ఎక్కువ పోషకాలు కలిగినప్పటికీ, బెల్లం కేలరీలు ఎక్కువగా ఉంటాయి, దీనిని మితంగా తీసుకోవాలి.

బెల్లం మధుమేహ వ్యాధిగ్రస్తులకు అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ (GI) కలిగిస్తుంది. ఇది మధుమేహం లేదా రక్తంలో చక్కెర అసమతుల్యత ఉన్నవారికి మంచిది కాదు.

చక్కెర శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఇది శారీరక శ్రమ సమయంలో శక్తికి అనుకూలమైన వనరుగా మారుతుంది. దాని శుద్ధి చేసిన స్వభావం కారణంగా చక్కెర పానీయాలు, వంటకాలలో సులభంగా కరిగి, స్థిరమైన తీపిని అందిస్తుంది.

## బెల్లం రకాలు



చెరకు బెల్లం.. చెరకు రసం నుంచి తయారు చేస్తారు.తాటి బెల్లం.. ఖర్జూరం లేదా తాటి చెట్ల రసం నుంచి తయారు చేస్తారు.కొబ్బరి బెల్లం.. కొబ్బరి రసంతో తయారు చేస్తారు. చక్కెర , బెల్లం చక్కెర ఉత్పత్తి ప్రక్రియలో విస్తృతమైన ప్రాసెసింగ్ ఉంటుంది. ఇది అన్ని పోషకాలను తొలగించి, స్వచ్ఛమైన సుక్రోజ్‌ను అందిస్తుంది. ఇది అధిక కేలరీలు కలిగిన ఉత్పత్తి. కానీ ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఇందులో అస్సలు ఉండవు. ఇక చెరకు రసంలో లభించే సహజ పోషకాలను ఎక్కువగా నిలుపుకునే సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి బెల్లం తయారు చేస్తారు. చెరకు రసాన్ని మరిగించి, చిక్కబడే వరకు ఉడికించడం ద్వారా సహజ బెల్లం తయారవుతుంది. బెల్లం కంటే చక్కెర ఎక్కువ ప్రాసెసింగ్, రసాయన ప్రాసెసింగ్‌కు లోనవుతుంది. దీని వలన బెల్లం మరింత సహజమైన తీపి పదార్థంగా మారుతుంది.

**చక్కెర ఆరోగ్య ప్రమాదాలు..**

శుద్ధి చేసిన చక్కెరలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ ఉండవు. ఇది కేవలం కేలరీలు మాత్రమే ఉండే ఆహారం. చక్కెరను వేగంగా గ్రహించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది కాలక్రమేణా శక్తి కొరతకు, ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. అధిక చక్కెర వినియోగం ఊబకాయం, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, కొవ్వు కాలేయ వ్యాధికి కారణం అవుతుంది. చక్కెర నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెంచుతుంది. ఇది దంత క్షయం, చిగుళ్ల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రతి దాని వెనుక లాభాలు, నష్టాలు ఉంటాయి. అందుకే మితంగా తినడం ముఖ్యం. మీరు చక్కెర ఎంచుకున్నా లేదా బెల్లం ఎంచుకున్నా మితంగానే తీసుకోవాలి.

# వచ్చే వారం రానున్న ఐపీఓలు ఇవే..

నినాదం మార్కెట్

ఇన్వెస్టర్లకు కీలక అలర్ట్. ఎందుకంటే మళ్లీ (మే 19 నుంచి) ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. అయితే ఈసారి వచ్చే వారంలో ఎన్ని ఐపీఓలు వస్తున్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లో ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా ఐదు IPOలు రాబోతున్నాయి. ఇది పెట్టుబడిదారులకు మంచి అవకాశాలను అందిస్తుంది. మరోవైపు మూడు కంపెనీలు కూడా స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.

మే 19 నుంచి మొదలయ్యే వారంలో రానున్న ఐపీఓలు

**బోరానా వీవ్స్:**

బోరానా వీవ్స్IPO మే 20, 2025న ప్రారంభమై, మే 22, 2025న ముగుస్తుంది. దీంతో పాటు, ఇది రూ. 144.89 కోట్లను సేకరించబోతోంది. దీని ముఖ విలువ రూ. 10 కలిగిన తాజా ఇష్యూ రాబోతుంది. బోరానా వీవ్స్ లిమిటెడ్ వస్త్ర తయారీలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్.

**విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్:**

విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ IPOమే 20, 2025న మొదలై, మే 23, 2025న పూర్తవుతుంది. ఈ IPO ద్వారా దాదాపు రూ. 40.66 కోట్లను సేకరించాలని యోచిస్తోంది. విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన, ఉత్పత్తి, పంపిణీలో పాల్గొంటుంది.

డార్ క్రెడిట్: డార్ క్రెడిట్ IPO మే 21, 2025న ప్రారంభమై, మే 23, 2025న ముగుస్తుంది. ఈ IPOపరిమాణం రూ. 25.66 కోట్లు, దీని ముఖ విలువ రూ. 10గా ప్రకటించారు. డార్ క్రెడిట్ ,క్యాపిటల్ అనేది వ్యక్తిగత, అసురక్షిత, సెక్యూర్డ్ MSME రుణాల వంటి ఆర్థిక సేవలను అందిస్తుంది.




**ఈ కంపెనీల జాబితా**

వర్ధువల్ గెలాక్సీ ఇన్ఫోటెక్ లిస్టింగ్ మే 19న ఉంటుంది. ఇంటిగ్రిటీ ఇన్‌ఫ్రాబిల్డ్ డెవలపర్స్ IPOకేటాయింపు మే 20న జరుగుతుంది. అక్విజిషన్ ఫార్మాస్యూటికల్స్ IPOలిస్టింగ్ మే 21న జరగనుంది.

**బెలైజ్ ఇండస్ట్రీస్:**

ఈ ఐపీఓ మే 21, 2025న ప్రారంభమవుతుంది. మే 23, 2025న ముగుస్తుంది. ఇది దాదాపు రూ. 2,150 కోట్లు సేకరించాలని యోచిస్తోంది. ఈ ఇష్యూ పూర్తిగా కొత్తగా ఉంటుంది. దీని ముఖ విలువ రూ. 5. 1996లో స్థాపించబడిన బెలైజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బాగా స్థిరపడిన ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీదారు. ఇది ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలకు భద్రతా, ఇంజనీరింగ్ పరిష్కారాలను అందించడంలో ప్రసిద్ధి చెందింది.

**యూనిఫైడ్ డేటా-టెక్:**

యూనిఫైడ్ డేటా-టెక్ IPO ప్రారంభ తేదీ మే 22, 2025, ముగింపు తేదీ మే 26, 2025. దీని ధర పరిధి ఒక్కో షేరుకు రూ.260 నుంచి రూ.273 వరకు ఉంటుంది. ఈ IPOపరిమాణం రూ.144.47 కోట్లు. ఈ IPOలో రూ. 10 ముఖ విలువ కలిగిన 52,92,000 షేర్లు OFS కింద ఉంటాయి.

# ఆండ్రాయిడ్ 16 వచ్చేస్తోంది..

## ముందుగా ఏ ఏ ఫోన్లలో అందుబాటులో ఉంటుందంటే?




ఆండ్రాయిడ్వి నియోగదారులకు ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ గుడ్ న్యూస్ చెప్పింది. గతేడాది అక్టోబర్‌లో ఆండ్రాయిడ్ 15ను పరిచయం చేసిన సంస్థ.. తాజాగా అప్‌డేటెట్ వెర్షన్ ఆండ్రాయిడ్ 16ను విడుదల చేయబో తోంది. దీనిని గూగుల్ మెటీరియల్ 3 ఎక్స్‌ప్రెసివ్ అని పిలి చింది. ఇప్పటికే ఆండ్రాయిడ్ షోలో అధికారికంగా ప్రవేశపెట్టబడిన దీనిని.. జూన్ నెలలో గూగుల్ స్మార్ట్‌ఫోన్‌లల్లో విడుదల చేయనుంది. ఇక ఆండ్రాయిడ్ 16 స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కొత్త అనుభవాన్ని అందించనున్నట్లు సంస్థ పేర్కొంది. అయితే, గూగుల్ ఇంత త్వరగా ఆండ్రాయిడ్ స్థిరమైన వెర్షన్‌ను విడుదల చేయడం ఇదే మొదటిసారి. సాధారణంగా సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో స్థిరమైన Android OSని పరిచయం చేస్తుంది.

**ఆండ్రాయిడ్ 16 అప్‌డేట్ ఏ ఏ ఫోన్లకు ముందుగా వస్తుందంటే?**

ఆండ్రాయిడ్ 16 ప్రారంభ దశలో కంపెనీ మొదట దీన్ని గూగుల్ పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లకు విడుదల చేయనుంది. ఇక ఇందులో పిక్సెల్ 6, పిక్సెల్ 6 ప్రో, పిక్సెల్ 6a, పిక్సెల్ 7, పిక్సెల్ 7 ప్రో, పిక్సెల్ 7a, పిక్సెల్ 8, పిక్సెల్ 8 ప్రో, పిక్సెల్ 8ఎ, పిక్సెల్ ఫోల్డ్, పిక్సెల్ 9, పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో XL, పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్, పిక్సెల్ 9ఎ ఫోన్లలో అందుబాటులోకి రానుంది. అనంతరం శామ్‌సంగ్ ప్రీమియం సిరీస్ ఫోన్‌లు కూడా ఆండ్రాయిడ్ 16కి సపోర్టు చేయనుంది. శామ్‌సంగ్ ఫోన్‌లలో గెలాక్సీ ఎస్ 25 సిరీస్ (గెలాక్సీ ఎస్ 25, ఎస్ 25 ప్లస్, ఎస్ 25 అల్ట్రా, ఎస్ 25 ఎడ్జ్), గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 ఉన్నాయి. ఇంకా, గెలాక్సీ ఎస్ 24 సిరీస్ (గెలాక్సీ ఎస్ 24, గెలాక్సీ ఎస్ 24 ప్లస్, గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా) ఈ ఏడాది 4వ త్రైమాసికం నాటికి అప్‌డేట్‌ను అందుకుంటాయి.


# రాయల్ ఎన్‌ఫీల్డ్‌తో పోటీ పడనున్న టీవీఎస్.. మార్కెట్లోకి కొత్త బైక్స్!

**మీకు రాయల్ ఎన్ఫీల్డ్ అంటే ఇష్టమా? రాయల్ ఎన్‌ఫీల్డ్ చాలా ఖరీదైనది కాబట్టి మీరు దాన్ని కొనలేరా? అలా అయితే, చింతించకండి. ఎందుకంటే టీవీఎస్ కూడా మార్కెట్లోకి శక్తివంతమైన బైక్‌ను విడుదల చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి బ్రిటిష్ బ్రాండ్ నార్టన్ బైక్‌లను భారతదేశానికి తీసుకువస్తామని టీవీఎస్ మోటార్ కంపెనీ ధృవీకరించింది. మే 6న ఇండియా-యుకె స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) ఆమోదం పొందిన తర్వాత టీవీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు ఈ ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో బ్రిటన్‌లో తయారయ్యే కార్లు, ద్విచక్ర వాహనాలపై దిగుమతి సుంకాలు 100 శాతం నుండి కేవలం 10 శాతానికి తగ్గుతాయి. దీని వలన నార్టన్ బైక్‌లు గతంలో కంటే మరింత సరసమైనవిగా మారతాయి.**

మా బ్రిటిష్ బ్రాండ్ నార్టన్ ఈ సంవత్సరం చివర్లో ప్రారంభించనున్నట్లు కంపెనీ వెల్లడించంది. ఆర్థిక సంక్షోభ సమయంలో 2020 లో టీవీఎస్ నార్టన్ బైక్స్‌ను రూ. 153 కోట్లకు కొనుగోలు చేసింది. భారతీయ బ్రాండ్ నార్టన్‌తో కలిసి పనిచేసింది. ఈ ప్రక్రియలో రూ. 1,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. గత కొన్ని సంవత్సరాలుగా కంపెనీ తన ప్రస్తుత బైక్‌ల శ్రేణిని మెరుగుపరచడంతో పాటు కొత్త మోడళ్లను విడుదల చేసిందని కంపెనీ తెలిపింది.

**కంపెనీ ప్రీమియం బైక్‌లు**

కమాండో 961, V4 SV, V4 CR లతో నార్టన్ మోటార్ సైకిళ్ల ప్రీమియం శ్రేణిని ప్రవేశపెట్టిన మొదటి కంపెనీ %ఒూ% అవుతుందని భావిస్తున్నారు. ఈ బైక్‌లు పూర్తిగా నిర్మించిన యూనిట్ల (CBU) రూపంలో వచ్చే అవకాశం ఉంది. UKలోని నార్టన్ సోలిహల్ ఫ్యాక్టరీలో తయారు అవుతాయి. మేడ్ ఇన్ ఇండియాను ప్రారంభించడానికి ముందు కంపెనీ ఈ బైక్‌లను బ్రాండ్ బిల్డర్‌గా ఉపయోగిస్తుంది. 2027 నాటికి 6 కొత్త బైక్‌లను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు కంపెనీ ఇప్పటికే ధృవీకరించింది. వాటిలో కొన్ని భారతదేశంలో తయారు అవుతాయి.




రాయల్ ఎన్‌ఫీల్డ్, ట్రయంఫ్, హార్లే-డేవిడ్సన్, హోండా వంటి కంపెనీలతో పోటీ పడే 300-400 సిసి బైక్‌లపై నార్టన్ పనిచేస్తోంది. నార్టన్ రాకకు ఇంకా ఎటువంటి కాలపరిమితి లేదు. కానీ బ్రాండ్ సెప్టెంబర్-అక్టోబర్ నాటికి అధికారికంగా బైక్‌ను లాంచ్ చేస్తుందని భావిస్తున్నారు. అది పండుగల సీజన్‌లో ఉంటుంది. ఇండో-యుకె ఒప్పందం నార్టన్ బైక్స్ భారత మార్కెట్లోకి ప్రవేశించడాన్ని సులభతరం చేసింది. ఈ నిర్ణయం వల్ల ట్రయంఫ్, రోల్స్ రాయిస్, బెంట్లీ, మెక్‌లారెన్, లోటస్, ఆస్టన్ మార్టిన్, JLR వంటి బ్రాండ్లు ఎంతో ప్రయోజనం పొందుతాయి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వీ హబ్ అంగీకార పత్రం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నర్సయ్య



**పెద్దపల్లి, మే 18(నినాదం) :** పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వీహబ్ మధ్య ము(అవగాహన ఒప్పందం) కుదిరింది. ఈ అవగాహన ఒప్పంద పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి నర్సయ్య అందుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా కళాశాల ప్రతిష్ట పెరిగినట్లుగా చెప్పారు. డిగ్రీ కళాశాలలో చదువుతున్న మహిళా విద్యార్థులకు ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళా విద్యార్థులు చదువుతోపాటు నూతన ఆవిష్కరణలు చేసే అవకాశం వీహబ్ సహకారంతో పొందవచ్చని చెప్పారు. మహిళలు విజయవంతంగా పారిశ్రామిక రంగంలో అడుగుపెట్టవచ్చు అని అన్నారు. మహిళలు నూతన ఆవిష్కరణ ద్వారా సమాజంలో కొత్త మార్పు తీసుకురావడం, పురుషులతో పాటు సమాన అవకాశాలను పొంద వచ్చన్నారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లక్ష్య సాధనలో ముందడుగు వేస్తూ తమ కాళ్ళ మీద నిలబడుతూ ఇతరులకు చేయూతను అందించవచ్చు అన్నారు. కళాశాలలో చదువుతున్న ప్రతి మహిళా విద్యార్థి వీ%-%హబ్ సహకారంతో నూతన ఆలోచనలతో ముందుకు వచ్చి, నైపుణ్యాన్ని పెంపొందించుకొని కొత్త అంకుర సంస్థలు ఏర్పాటు చేయాలని అందుకు ప్రిన్సిపల్ గా నా యొక్క సహకారం మీకు ఉంటుందని అభయం ఇచ్చారన్నారు. ఈ ఒప్పందం కుదరడంలో కళాశాల అధ్యాపకుల సహకారం మరువలేనిదిగా చెప్పారన్నారు. ఒప్పందం కుదిరినందుకు ప్రిన్సిపల్ మరియు గౌరవ అధ్యాపకులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నైపుణ్య లేమితో మహిళలు వ్యాపారాభివృద్ధిలో సవాళ్లు ఎదుర్కొంటున్నారు. కెరీర్ గైడెన్స్ లేక యువత నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోతు న్నారు. ఈ నేపథ్యంలో మహిళా సాధికారతే లక్ష్యంగా అంకుర(స్టార్టప్) పరిశ్రమలు ఏర్పాటు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 'వీ-హబ్ ' అండగా నిలుస్తోందన్నారు. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం వ్యాపార రంగంలో అతివలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా నైపుణ్యం పెంచడం, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా గత ప్రభుత్వం 2018లో 'వీ-హబ్ (వుమెన్ ఎంటర్ప్రెన్యూర్స్ -హబ్)'ను ఏర్పాటు చేసిందన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థి నులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడం, అంకుర పరిశ్రమలు ఏర్పాటు చేయించడం, సంఘాలు మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సంస్థ ఎ జగిత్యాల పని చేస్తోందన్నారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని, వినూత్న ఆలోచనలకు ప్రోత్సాహంతో స్వశక్తి సంఘాల సభ్యులు, సభ్యత్వం లేని మహిళలు, 17 నుంచి 23 ఏళ్లలోపు యువ తులకు ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందన్నారు. మహిళల వ్యాపారాభివృద్ధికి అవసరమైన నైపుణ్యం పెంచడం, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం, ఇప్పటికే ఏర్పాటు చేసుకుంటే బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు భవిష్యత్తుపై మార్గ నిర్దేశనం, వినూత్న రంగాల్లో పరిశ్రమల స్థాపనలకు ఆలోచనలను ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## ఘనంగా(అ) పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



**ధర్మారం మే 18 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని నంది మేడారం ఉన్నత పాఠశాల లకు చెందిన 1992-1993 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిపారు. 33 సంవత్సరాల క్రితం పదవ తరగతి పూర్తిచేసుకుని వెళ్లిపోయిన తర్వాత మళ్లీ ఈరోజు స్నేహితులందరూ కలిసి పూర్వా విద్యార్థుల సమ్మేళనం జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. మిత్రులందరికీ కుటుంబ సమేతంగా ఒకరికొకరు కలుసుకొని భార్య, పిల్లలను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నిర్వాహకులు మామిడిశెట్టి శ్రీనివాస్, వేల్పుల మల్లేశం, బద్దం మల్లారెడ్డి, సురకంటి లడ్డు తిరుపతిరెడ్డి, పాల కుర్తి వెంకటేశం గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, తదితరులు మిత్రులు పాల్గొన్నారు.

## ప్రజల దాహమూర్తి తీర్చిన మాజీ సర్పంచ్

- కాలనీలో చెడిపోయిన బోర్లకు మరమ్మతులు చేయించిన లావణ్య



కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య
**గోదావరిఖని మే 19 (నినాదం న్యూస్) :** రామగిరి మండలం ముస్త్యాల గ్రామం ఎస్సీ కాలనీలో రెండు బోర్లు చెడిపోవడంతో కాలనీ వాసులు మంచినీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్యని బోర్లు మరమ్మత్తులు చేయించమని అడగగా మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవే నా లక్ష్యం అని మరమ్మతులు చేయించి కాలనీవాసుల మన్ననలు పొందారు. లావణ్య మాట్లాడుతూ నేను పదవిలేని కాలంలోనే ప్రజాసేవ చేశానని ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకొన్నానని అలాగే నాకు పదవి ఉన్నా లేకున్నా, నేను గ్రామ సేవ చేయడంలో ముందు ఉంటానని అన్నారు. ముందు ముందు గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని అన్నారు. బోర్లు మరమ్మతులు చేయించడం పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**మంచిర్యాల ప్రతినిధి, మే18 (నినాదం న్యూస్) :** మంచిర్యాల గోదావరి నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయింది. ఆదివారం మధ్యాహ్నం గోదావరి నదిలో గుర్తుతెలియని మహిళా నీట మునిగి చనిపోయారు. ఆమె వయస్సు సుమారు 35 వరకు ఉంటుంది. చనిపోయిన మహిళా ఆచూకీ తెలిస్తే మంచిర్యాల పోలీస్ వారికీ తెలియజేయాలని పేర్కొన్నారు. మంచిర్యాల ఇన్స్ పెక్టర్ప్రమోద్ రావు 87126 56534, మరియు ఎస్సై ప్రవీణ్ కుమార్ గారు 9390560335 ఫోన్ నంబర్స్ కి తెలియజేయాలని సూచించారు.

## వాకర్స్అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులుగా అయిలరమేష్, మంద శ్రీనివాస్ గౌడ్



**సుల్తానాబాద్, మే 18 (నినాదం న్యూస్):** వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఐలరమేష్, రెండవసారి ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళా శాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికా రిగా ఏ రాజేంద్రప్రసాద్ వ్యవహరించారు. వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఐల రమేష్, ప్రధాన కార్యదర్శి గా మంద శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్య క్షులు రాజలింగు,బైరగోని రవీందర్ గౌడ్,ఉపాధ్య క్షులుగా చొప్పరి సుమన్,కందునూరికుమార్, ఎ లగందుల మల్లేశం,పల్ల సురేష్,ఎనగందుల ఎల్ల య్య,కోశాధికారి సుంకవేణు,సహాయ కార్యదర్శి గా పల్ల శ్రీనివాస్ ఎలిగేటి రమేష్ కొలిపాక రవీంద ర్,ఉల్లంగుల శ్రీనివాస్,ప్రచార కా ర్యదర్శిగా కామ ని శ్రీకాంత్ ముఖ్య సలహాదారు లు ఎం రాజేంద్రప్ర సాద్, కొమరవెల్లి భాస్కర్, సుగుణాకర్,లీగల్ అ డ్వైజర్ గా కోడెంఅజయ్,సర్వోత్తమ్ రెడ్డి, సత్య నారాయణ,కోచ్ గా అంత ర్జాతీ య క్రీడాకారుడు గెల్లు మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అ నంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు.

## మానవత్వానికి మరో పేరు మహమ్మద్ రఫీక్

- చిన్న వయసు నుండి సామాజిక సేవలు...



**సుల్తానాబాద్, మే 18 (నినాదం న్యూస్):** సామాజిక సేవలో ఓ అడుగు ముందుండే యు వకుడు, చిన్న వయసులోనే సామాజిక సేవ చే స్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన మ హమ్మద్ రఫిక్ మరోసారి తన ఉదారతను చా టుకున్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆదివారం హనుమాన్ శోభయాత్ర సందర్భంగా హనుమాన్ స్వాములకు వాటర్ బాటిల్, మజ్జిక పాకెట్లు అందజేశారు. తన సేవా మానవత్వాన్ని మరోసారి రుజువు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, హనుమాన్ భక్తులు, ఈ ఉదార చర్యను అభినందించారు.

## ఐఎంవైఫ్ వార్షిక సభలకు ఇండియా మిషన్ యువత తరలి రావాలి



**మంథని, మే 18 (నినాదం న్యూస్):** ఐయంవైఫ్ వార్షిక సభలకు ఇండియా మిషన్ యువత తరలిరావాలని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు . ఆదివారం మంథని సీయోను ప్రార్ధన మందిరములో 58వ ఐ.యం.వై.ఎఫ్ వార్షిక సభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి 28 వరకు మూడు రోజులపాటు మంచిర్యాలలోని హెవెన్ ఆఫ్ హోప్ హైస్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా పరిధిలోని 11 ఫీల్డ్ ల నుండి యవనస్తులు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 1930 వ సంవత్సరములో ప్రారంభమైన ఇండియా మిషన్ సంస్థ యొక్క యూత్ విభాగం ఐ.యం.వై.ఎఫ్ వార్షిక సభలకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మిషన్ పెద్దలు ఆర్ రవీందర్ నాథ్, ఐ.యం.వై.ఫ్ జనరల్ సెక్రటరీ జాస్పర్ హెరాల్డ్, స్థానిక పాస్టర్ దూడ మహేష్, ఐ.యం.వై.ఫ్ కమిటీ సభ్యులు కే.ప్రసాద్, అంకరి వినయ్ కుమార్, చింతకుంట్ల అభినందన్, ఉదయ్, అంబటి నరేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

- బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్



**పెద్దపల్లి, మే18(నినాదం) :** నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి గళమెత్తారు. రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను,అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన ఆయనపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు, రైతులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించడంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే, వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు ప్రజలకు, రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు. తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే, వాటికి ప్రతివిమర్శ చేయాలి లేదా సమస్యలను పరిష్కరించాలి తప్ప అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సురేష్ రెడ్డి ఒక రైతుగా, ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని, ఆయన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. అసత్య ఆరోపణలు, వ్యక్తిగత దూషణలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో జాప్యం, గ్రేడింగ్ లో జరుగుతున్న అవకతవకల గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని రైతులు ఆసరి ఎర్రయ్య, గజే భాస్కర్ రెడ్డి తెలిపారు. తమ గోడును ఆలకించిన సురేష్ రెడ్డి ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చారని వారు గుర్తు చేశారు. అయితే, రైతుల పక్షాన నిలబడిన సురేష్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషనలు చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ధోరణి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు రైతులు సూచించారు. ఈ సమావేశంలో తీగల అశోక్ గౌడ్, కాల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరెడ్డిపల్లిలో 96 మూగజీవాల మృతి

- లబోదిబోమంటున్న గొర్ల కాపరులు
- కన్నీళ్లతో విప్ కాళ్ళ మీద పడ్డబాధితులు
- అండగా ఉంటానన్న ఎమ్మెల్యే





**ధర్మారం మే 18 ( నినాదం న్యూస్) :** మండలంలోని బొమ్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొమ్మ రాజేశం,కొమ్మ కనుకయ్య,సమ్మెట కొమురయ్య, రేచవేణి మల్లేశం,దాడి నాగయ్యలకు చెందిన సుమారు 6వందల గొర్రెలను గ్రామ శివారులో మేతకు తీసుకెళ్లగా ప్రమాదవశాత్తూ విషపు ఆహారం తిని సుమారు 96 గొర్రెలు మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొమ్మ రాజేశం,కొమ్మ కనుకయ్య,సమ్మెట కొమురయ్య, రేచవేణి మల్లేశం,దాడి నాగయ్యలను కలిసి సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

**బాధితులు మొరపెట్టుకున్న తీరు వర్ణనాతీతం..**

సంఘటన స్థలానికి చేరుకున్న లక్ష్మణ్ కుమార్ కు బాధితులు మొరపెట్టుకున్న తీరు అక్కడ ఉన్న వారందరి మనసును కలిసివేశాయి ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే కాళ్ల పైన పడి కంటనీరు పెడుతుంటే ప్రతి ఒక్కరి గుండెలు అవిసిపోయాయి ఈ జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఎంత ఇచ్చినా తక్కువేనని ప్రతి ఒక్కరు అంటున్న మాట, మూగజీవాలను నమ్ముకుని బ్రతుకుని వెళ్లదీస్తున్న కుటుంబాలు వీధిన పడటంతో ఒక్కసారిగా ఆ కుటుంబాలకు చేతిలో పని పోయేసరికి ఏం చేయాలో తోచడం లేదు. బాధితులు మెడికల్ షాపులు యజమానులు ఇచ్చిన మందులతో సొంత వైద్యం చేసుకుంటూ కొంత జాప్యం జరగడంతో ఇంత నష్టం జరిగిందని, అలాగే పశుసంవర్ధశాఖకు సమాచారం ఇవ్వడం కూడా లేట్ జరిగిందని , అలాగే డాక్టర్ తొందరగా స్పందించి వైద్యం అందించినట్లయితే ఇంత నష్టం జరిగేది కాదని ప్రతి ఒక్కరు అంటున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు వెటర్నరీ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయాన్నీ అందించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ మారం తిరుపతి యాదవ్ ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యేకు బాధితుల తరపున కోరారు అలాగే చూస్తామని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చాడు. వారి వెంట అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ వైస్ చైర్మన్ లింగయ్య డైరెక్టర్లు కోల శ్రీనివాస్ , తిరుపతి, యాదవ సంఘం నాయకులు సిలారపు పర్వతాలు సతీష్, వేల్పుల నాగరాజు యాదవ్, మండల అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్ మాజీ అధ్యక్షులు సంధినేని కొమురయ్య యాదవ్ , రాజారావు లింగయ్య యాదవ్ నర్సింగు యాదవ్, మాజీ ఎంపీపీ కొడారి హనుమాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తనర్సింహులు, బంజేరుపల్లి తాజా మాజీ సర్పంచ్ కళ్లెం గంగారెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షులు తిరుపతి ఓరం చిరంజీవి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా

- కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ నేతల సవాల్
- పుట్ట మధు హయాంలోనే లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు



**మంథని మే 18 (నినాదం న్యూస్):** కమాన్ పూర్ మండలంలో రొంపి కుంట గ్రామంలో ఎవరి పాలనలో ఎన్ని ఏండ్లలో ఎంత అభివృద్ధి చేశారో తెల్చుకోవడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులకు సవాల్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ మంథని నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఎక్కువ కాలం ఎమ్మెల్యేలుగా పరిపాలించింది కాంగ్రెస్ నాయకులేనన్నారు. రాష్ట్రంలో ఉన్నత పదవుల్లో కొనసాగినప్పటికి వారి స్థాయిలో రొంపికుంట గ్రామ అభివృద్ధికి పెద్దగా చేసింది ఏమి లేదన్నారు. 40 ఏళ్ల పాటు దుద్దిల్ల శ్రీపాదరావు, ఆయన తనయుడు శ్రీధర్ బాబు లే ఎమ్మెల్యేలుగా కొనసాగారని, నాలుగేండ్లు మాత్రమే పుట్ట మధు ఎమ్మెల్యేగా కొనసాగారని ఈ కాలంలోనే రొంపికుంట గ్రామ అభివృద్ధికి లక్షలాది రూపాయలు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి దోహదపడ్డాన్నారు. గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు, పాఠశాల గదుల నిర్మాణాలకు, సామాజిక భవన నిర్మాణాలకు ఇలా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉన్న మాట అంటే ఉలుకెక్కువ అన్న సామేత చందంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిన రొంపికుంట గ్రామానికి నయాపైసా అభివృద్ధి చేయలేదని అంటే.. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ఉలికిపడి ఇష్టానుసారంగా, అర్ధరహితంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా కొనసాగిన నాలుగేండ్ల కాలంలో, జడ్పి చైర్మన్ గా కొనసాగిన కాలంలో ఎంతో మందికి ఆరోగ్య చికిత్స కోసం ఎల్. వో. సీ లు, సీ. ఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించారు. కాంగ్రెస్ పరిపాలన కాలంలో ఎల్. వో. సీ లు, సీ. ఎం. రిలీఫ్ ఫండ్ అంటే ప్రజలకు తెలియని పరిస్థితి ఉండేదన్నారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా గెలిచాకా ఎందరికో ప్రభుత్వం నుండి వైద్య సహాయానికి ఆర్థిక భరోసా అందించారన్నారు. స్థాయిని మరిచి కాంగ్రెస్ నాయకులు మరోమారు పుట్ట మధు పై అర్ధరహిత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ రొంపికుంట గ్రామ శాఖ అధ్యక్షులు కొయ్యడ రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, పీ. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, నాయకులు పులిపాక రాయలింగు, కొయ్యడ కుమార్ యాదవ్, చొప్పరి తిరుపతి, కొండి అనిల్, ఊరడి శ్రీనివాస్, పులిపాక మల్లయ్య, జంగిలి శ్రీనివాస్, కొండి సంపత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ.. దొందే

- బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్



**మంచిర్యాల ప్రతినిధి, మే 18(నినాదం న్యూస్):** రాష్ట్రంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని అవినీతిలో నంబర్ 1 గా మార్చిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి గారు ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు మంచిర్యాల అసెంబ్లీకి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరిచి ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకోవడం పై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మంచిర్యాల నియోజవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ఇద్దరి నాయకులకు ఒకరి పై ఒకరు విమర్శించుకోవడంలో ఉన్న శ్రద్ధ నియోజవర్గ అభివృద్ధి మరియు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో లేదని విమర్శించారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మంచిర్యాల గోదావరి పై వంతెన లక్ష్మి టాకీస్-రాజీవ్ నగర్ ఫ్లై ఓవర్ నిర్మయిస్తామని నిధులు మంజూరు అయ్యాయని పాలాభిషేకాలు, ర్యాలీలు తీసి గొప్పలు చెప్పుకున్నారే తప్ప పనులు మాత్రం ప్రారంభించ లేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు తన స్వలాభం కోసం కమిషన్ల కోసం మంజూరు అయిన బ్రిడ్జి ను రద్దు చేయించి మరొక ప్రాంతానికి తరలించారని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన చోటే గోదావరి పై వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామని పారిశ్రామిక కారిడార్ కి గోదావరి పై బ్రిడ్జి కావాలి అనుకుంటే మరొక వంతెన నిర్మాణం కోసం కృషి చేయాలే తప్ప మంజూరు అయినా వంతెనను అడ్డుకోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లో లక్ష్మి టాకీస్ ఫ్లై ఓవర్ నిర్మాణం ఆండాలమ్మ డంపింగ్ యార్డు తరలిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. అదే విధంగా ఎల్లంపల్లి ముంపు బాధితులకు గెలిచిన 100 రోజుల్లో పెండింగ్ లో ఉన్న పరిహారం ఇప్పిస్తానని తీర గెలిచి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు దాని పై కనీసం స్పందించడం లేదని అన్నారు. మరొక పక్క ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వద్ద నుండి ప్రతి బస్తాకు 2 నుండి 3 కిలోల ధాన్యం అధికంగా కాంట వేసి రైతులను దోచుకొని రైస్ మిల్లర్ల వద్ద కమీషన్లు దండుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, తుల ఆంజనేయులు,బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, మధువరపు వెంకట రమణ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, గడ్డం స్వామి రెడ్డి, వీరమల్ల హరి గోపాల్, మోతే సుజాత, ముదాం మల్లేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, గాజుల ప్రభాకర్, పచ్చ వెంకటేశ్వర్లు, బింగి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జై బోలో రామభక్త వీర హనుమాన్ కీ.. జై..!

- సుల్తానాబాద్‌లో ఘనంగా హనుమాన్ శోభయాత్ర



**సుల్తానాబాద్,మే 18,(నినాదం న్యూస్):** జై బోలో రామభక్త వీర హనుమాన్ కీ... జై అనే రా మనామస్మరాలతో సుల్తానాబాద్ మున్సిపల్ మం డల కేంద్రంలోని శివాలయం హనుమాన్ మాల దీ క్ష పరులు ఆదివారం సాయంత్రం పట్టణంలో ఘ నంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ జయంతి సంద ర్భంగా, ఈ శోభయా త్రను శివాలయం వద్ద వడ్లకొండ మహేష్ అయ్య వారి వేదమంత్రాలతో చైర్మన్ అల్లంకి సత్యనారా యణ ప్రారంభించారు. శోభయాత్రలో హనుమాన్ ఉత్సవమూర్తి విగ్రహంతో పాటు, మంగళ హార తులు, హనుమాన్ కాషాయ జెండాలు, డీజే డ ప్పు చప్పులతో సుల్తానాబాద్ పట్టణమంతా హ నుమాన్ శోభయాత్రను పుర వీధుల్లో తిరుగుతూ వైభవంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో భక్తులు, హనుమాన్ మాల దీక్షపరులు,హిందూ బాంధవులు, మహిళలు మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీ సిరిపురంలో మెగా జాబ్ మేళా నిర్వహించిన ఎమ్మెల్యే



వైరా మే 18 (నినాదం న్యూస్) : వైరా మండలం కేజే సిరిపురం గ్రామం మచ్చ బుజ్జి పామ్ ఆయిల్ తోట నందు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పత్రికా సమావేశం నిర్వహించినారు. ఈ పత్రిక సమావేశ ముఖ్య ఉద్దేశం రేపు తేదీ:24-05-2025 న శనివారం రోజున వైరా నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని సదుద్దేశంతో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ. వైరా నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. సారధ్యంలో సింగరేణి సంస్థ సహకారంతో వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించదలచినాము. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. ఇది వైరా నియోజకవర్గంలో ఎన్నడు ఇంత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాను నిర్వహించలేదు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి యొక్క సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో ఎన్నికల్లో హామీల ప్రకారం వివిధ కంపెనీలలో మంచి జీతంతో కూడిన ఉద్యోగాన్ని కల్పించడానికి. వైరా నియోజకవర్గ కేంద్రానికి కొన్ని కంపెనీలను తీసుకొచ్చి ఇక్కడున్న యువత యువకులకు అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళాలను నిర్వహించదలచినాము. ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఐదు మండలల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, మంగీలాల్ నాయక్, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, దొడ్డ పుల్లయ్య, మచ్చ బుజ్జి, బోళ్ళ గంగారావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి కిషోర్, నిప్పు సత్యం, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా(గన్ను), నిమ్మల నాగేశ్వరరావు, ముత్తరావు, హర్ష నాయక్, నియోజకవర్గంలో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తిరంగా యాత్రకు బీజేపీ సంపూర్ణ మద్ధతు

- బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

నిజామాబాద్ ప్రతినిధి, మే 18 (నినాదం న్యూస్) : ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని,తిరంగా యాత్రకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పేర్కొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రత కు అంకితమైన మన భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల గర్వంగా గౌవరంగా భావిస్తున్నానన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శక్తి వంతమైన నాయకత్వం లో భారత్ తమ ప్రజల రక్షణ కోసం ఎటువంటి అపాయాన్ని కూడ భరించదని అవసరమైతే సమర్తవంతగా ప్రతి స్పందించగలదని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు. ఈ విజయనికి కారకులైన ప్రతి జవాన్ కు వారి కుటుంబాలకు ఇందూరు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ గా తాము దేశ భద్రతను అత్యునత ప్రాధాన్యత గా తీసుకుంటామన్నారు. దేశ శత్రువులకు గట్టి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తికావడం భారతదేశానికి గర్వకారణమని,ఈ నేపథ్యంలో జాతీయ గౌరవాన్ని స్మరించుకునేలా సోమవారం ఇందూరు పట్టణంలో "సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ" ఆధ్వర్యంలో నిర్వహించనున్న తిరంగా యాత్రకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి వెల్లడించారు. భారత సైన్యం చరిత్రలో మరో గర్వకారణమైన ఘట్టంగా నిలిచిన ఆపరేషన్ సిందూర్ దేశానికి గౌరవాన్ని తెచ్చిందని తెలిపారు. ఈ విజయం వెనుక ఉన్న సైనికుల ధైర్యం,దేశభక్తి పట్ల ప్రతి పౌరుడిలో గౌరవం కలగాల్సిన అవసరం ఉందన్నారు. మన యువతలో జాతీయత ను ప్రేరేపించాలనే సంకల్పంతో ఈ తిరంగా యాత్రను బీజేపీ సంపూర్ణంగా సమర్థిస్తుం దని తెలిపారు. పైల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయుల పై చేసిన దారుణ హత్యలు దేశం మర్చి పొదన్నారు. ఈ యాత్రలో జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలు, బీజేవైఎం కార్యకర్తలు, మహిళా మోర్చా సభ్యులు,విద్యార్థి సంఘాలు, వివిధ సామాజిక సంఘాలు, జవాన్ల కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రతి భారతీయుడు ఈ యాత్ర లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ ,రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి,కార్పొరేటర్ ప్రమోద్,మాస్టర్ శంకర్,ఇప్పకాయల సుమిత్ర కిషోర్,ఓం సింగ్,అంబదాస్ రావు,మల్లేష్ గుప్తా,అమంద్ విజయ్ కృష్ణ,భూపతి,కస్తూరి కృష్ణ,కిషన్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

- రాజగోపురం నిర్మాణానికి 27 లక్షల విరాళం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్



జిన్నారం/పటాన్ చెరు మే 18 (నినాదం న్యూస్) : పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200కు పైగా దేవాలయాలను సొంత నిధులతో నిర్మించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోధారణ చేస్తున్నారు. తాజాగా.. జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ న్సిపల్ పరిధిలోని జీవి గుట్ట కాలనీలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ దేవాలయం రాజగోపురం నిర్మాణానికి 27 లక్షల భారీ విరాళం అందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి రాజగోపురాన్ని ఆయన ప్రారంభించారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. రిఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా గ్రామంలో జరిగిన శ్రీ నాభిశీల (బొడ్రాయి) ప్రాతిష్టాపన మహెూత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సవానికి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్ లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రతి గ్రామంలో బొడ్రాయిని పూజించే సంప్రదాయం మన పూర్వీకుల నుంచి వస్తుందన్నారు. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఎలాంటి అభశుభాలు జరుగకుండా ఉండలని పూర్వకాలంలో మన పెద్దలు బొడ్రాయిని ప్రతిష్టించేవాళ్లని తెలియచేసారు. అమ్మ వారి ఆశీర్వదాం ఎల్లప్పుడు ప్రజలపై ఉండలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, యాదగిరి, జనార్దన్, మల్లేష్, మల్లేష్ యాదవ్, కృష్ణ, నరేందర్ బల్లా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# నెట్టింట వైరలవుతోన్న జూనియర్ సమంత పోస్ట్..



దిశ, వెబ్‌డెస్క్: హీరోయిన్ సంయుక్త మీనన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ కేవలం తెలుగులోనే కాకుండా.. కన్నడ, మలయాళ చిత్రాల్లో కూడా అవకాశం దక్కించుకుని మంచి పేరు సంపాదించుకుంది. కల్యాణ్ రామ్ సరసన బింబిసార సినిమాలో నటించి ప్రేక్షకుల మెప్పు పొందిన సంయుక్త మీనన్ ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో మంచి చాన్సులు అందుకుంటోంది. పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ సరసన భీమ్లా నాయక్ సినిమాలో చాన్స్ కొట్టేసింది. 2022 లో కన్నడ మూవీ అయిన గాలిపట 2 సినిమాలో నటించి జనాల్ని మంత్రముగ్ధుల్ని చేసిందనడంలో అతిశయోక్తిలేదు. అలాగే సంయుక్త మీనన్ తీవండి, లిల్లీ, జులై, ఓరు యమంన్ ప్రేమకథ, ఉయారే కల్కి, ఎదక్కడ్ బెటాలియన్ 06, అండర్ వరల్డ్, విరూపాక్ష, డెవిల్, రామ్ శర్మా, స్వయంభూ వంటి చిత్రాల్లో నటించి.. అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇకపోతే ఈ ముద్దుగుమ్మ తరచూ సోషల్ మీడియాలో ఏదో ఒక పోస్ట్‌తో అభిమానుల్ని అలరిస్తుంటుంది. తాజాగా సంయుక్త మీనన్ లేటెస్ట్ ఫొటో షూట్ చేసింది. రెడ్ కలర్ చీర కట్టుకుని ఆకట్టుకునే ఫొటోలకు ఫోజులిచ్చింది. కనిపించి కనిపించని ఎద అందాలతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ అందమైన ఫోజులకు సంయుక్త మీనన్ 'లాల్' అని ఓ క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా.. నెటిజన్లు లవ్‌లీ కామెంట్లు పెడుతున్నారు. గమనిక: పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. దిశ దీనిని ధృవీకరించలేదు. మీ అవగాహన కోసం నిపుణులు అందించిన సమాచారం మాత్రమే అందిస్తున్నాం. పై వార్తలో మీకు అనుమానాలు ఉంటే కనుక నిపుణులకు సంప్రదించగలరు.

# నా శరీరం గురించి దారుణంగా విమర్శలు చేశారు

- అనన్య పాండే ఎమోషనల్ కామెంట్స్



దిశ, సినిమా: బాలీవుడ్ యంగ్ బ్యూటీ అనన్య పాండే 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్-2' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చింది. ఇక ఆ తర్వాత వరుస చిత్రాల్లో నటించిన ఆమె తన అందం, అభినయం నటనతో అందరినీ మెస్మరైజ్ చేసింది. వరుస హిట్స్ సాధించి అనతి కాలంలోనే ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ఇక ఇటీవల 'కేసరి చాప్టర్-2' బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు 'చాంద్ మేరా దిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనన్య పాండే ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్త చాలా సన్నగా ఉండేదాన్ని. 18-19 ఏళ్ల వయసు ఉండేది. ఇండస్ట్రీలో నా పర్సనాలిటీపై చాలా కామెంట్స్ చేశారు. అగ్గిపుల్ల లా ఉన్నావు.. నీ కాళ్ళు కోడి కాళ్ళలా ఉన్నాయి.. నీ శరీరం సరైన ఆకారంలో లేదు అని విమర్శలు చేశారు. ఏజ్‌కి తగ్గట్లుగా శరీరంలో మార్పులు జరుగుతాయి. ఇప్పుడిప్పుడే నా శరీరం సహజంగానే మారుతుంటే.. ఇప్పుడు మళ్లీ ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంది అంటున్నారు. ఆగవాళ్లు ఎలా ఉన్నా ఇండస్ట్రీలో ఇలాంటి విమర్శలు తప్పవు. కాబట్టి అవన్నీ పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ పోవాలని నిర్ణయించుకున్నాను. యాక్టింగ్ ఒక్కటే ఉంటే సరిపోదు.. ఈ రోజుల్లో కచ్చితంగా సరైన బాడీ కూడా ఉండాలి" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఆమెకు అండగా నిలుస్తున్నారు.

# నన్ను నమ్మి నాకు కొత్తదనాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు



కృతి సనన్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ తన అందం, అభినయం, నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు మూవీ నేనొక్కడినే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. తొలి మూవీతోనే ఈ ముద్దుగుమ్మ తెలుగు ప్రేక్షకుల వద్ద ప్రశంసలు అందుకుంది. అటు హిందీలో కూడా జాకీ ష్రాప్ కుమారుడు టైగర్ ష్రాప్ కుమారుడు ష్రాప్ జంటగా హీరోపంతి చిత్రంలో నటించి మెప్పించింది. బాలీవుడ్‌లో ఈ హీరోయిన్ మొదటి సినిమా. తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన ఆదిపురుష్ చిత్రంలో అవకాశం దక్కించుకుంది. కానీ ఈ ముద్దుగుమ్మ నటనకు మంచి మార్కులే పడ్డాయని చెప్పుకోవచ్చు. వీటితో పాటుగా ఈమె దిల్ వాటే, దోచేయ్, బరేలీ బర్ఫీ, కలంక్ లుకా చుప్పి, హౌస్ ఫుల్ 4, అర్జున్ పాటియాలా, పతి పత్నీ ఔర్ వో, పానిపట్, హమ్ దో హమారే దో, బచ్చన్ పాండే వంటి సినిమాల్లో నటించి నెటిజన్లను ఆకట్టుకుంది. ఇకపోతే ఈ నటి సోషల్ మీడియా వేదికన ఓ పోస్ట్ పంచుకుంది. "ది డ్రీమ్ అండ్ ది డ్రీమర్ అని మొదలుపెట్టి.. తేరీ బాటన్ మే ఐసా ఉల్జా జియా చిత్రానికి ఉత్తమ నటిగా ఎప్పటికప్పుడు ఉత్తమ నిర్వాహకుడిగా ఉన్నందుకు మీతో కలిసి పనిచేయడంలో ఉత్తమ సమయం గడిపాను. మీరు ప్రతిదీ తీక్ హై అనిపించేలా చేశారు. అండ్ ఈ చిత్రాన్ని విజయవంతం చేసిన రెండు స్తంభాలు.. నా రాక్‌స్టార్స్. ఇంత అందమైన అనుభవాన్ని అందించిన డింపుల్ మేడమ్, ధర్మేంద్ర సర్, తారాగణం, సిబ్బంది అందరికీ చాలా ధన్యవాదాలు". అంటూ రాసుకొచ్చింది.

# కరాలి' సినిమాతో రాబోతున్న నవీన్ చంద్ర..



టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కరాలి' రాకేష్ పొట్టా దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాను విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్‌పై శ్రీమతి మందలపు ప్రవల్లిక సమర్పణలో మందలపు శివకృష్ణ నిర్మిస్తున్నారు. ఇక విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్‌పై మొదటి సినిమాగా తెరకెక్కుతోంది. అయితే ఇందులో నవీన్ చంద్ర సరసన రాశీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. నేడు 'కరాలి' చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఇక ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత సాహు గారపాటి, నటుడు రాజా రవీంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సాహు స్క్రిప్ట్ అందించడంతో పాటు ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టాడు. ఇక శ్రీహర్షిణి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత గోరంట్ల రవికుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అయితే 'కరాలి' చిత్రబృందం పూజా కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను షేర్ చేయడంతో పాటు ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేసింది. ఇందులో కళ్లకు గంతలు కట్టుకొని ఉన్న నవీన్ చంద్ర ముందున్న గన్ పట్టుకుని ఉండగా.. ఆయన ముందు మంటలు ఓ పవర్ ఫుల్ అమ్మవారి విగ్రహం కూడా ఉంది.

# ఈ రాత్రి ప్రేక్షకులకు అంకితం చేయడానికి సిద్ధంగా ఉంది..

- తమన్నా ఇంట్రెస్టింగ్ పోస్



మిల్క్ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రీసెంట్‌గా 'ఓదెల-2' సినిమాతో మనముందుకు వచ్చింది. థియేటర్లలో రిలీజ్ అయిన ఈ మూవీ అనుకున్నంతగా ఆకట్టుకోలేక పోయింది. ఇక మరోపక్క ఐటెమ్ సాంగ్స్‌లో డ్యాన్స్ చేస్తూ తన అందాలతో వావ్ అనిపిస్తుంది. ఇక ఈ భామ వ్యక్తిగత విషయానికి వస్తే.. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో మొన్నటి వరకు పీకల్లోతు ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ జంట బ్రేకప్ చెప్పుకున్నారని, ఒకరి ఫొటోలు మరొకరు డిలీట్ చేసుకున్నారని చాలా రూమర్స్ సోషల్ మీడియాలో వస్తున్నాయి. అయితే వీటిపై వీరిద్దరూ స్పందించలేదు. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది తమన్నా. తన లేటెస్ట్ ఫొటోస్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా తమన్నా తన సామాజిక మాధ్యమాల్లో కొన్ని అదిరిపోయే ఫొటోస్ షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్‌లో స్టన్నింగ్ లుక్స్‌కి స్టిల్స్ ఇచ్చింది. ఇక వాటికి 'ఈ రాత్రి ప్రేక్షకులకు అంకితం చేయడానికి సిద్ధంగా ఉంది' అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారగా.. నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741